తెలుగు మాసపత్రిక


# కమలవాణి

# KAMALAVANI

రూ.25/-

పేజీలు : 52

సంపుటి : 27   సంచిక : 5 మే 2026



- నవ భారత నిర్మాణానికి స్వర్ణయుగం
- మోదీ దార్శనిక పాలనకు 12 ఏళ్లు
- రాష్ట్రంలో ప్రశిక్షణ మహా అభియాన్ పూర్తి
- దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం



# ఏపీకి అండగా
# మోదీ ప్రభుత్వం

24 నెలల్లో రాష్ట్రానికి
**రూ.14 లక్షల కోట్లు+**
పెట్టుబడులు



## ప్రధాన పెట్టుబడులు

| | | | |
|---|---|---|---|
| 1 | Google | AI / Data Centres | రూ. 1.25 లక్షల కోట్లు |
| 2 | ArcelorMittal NIPPON STEEL | స్టీల్ | రూ. 1.61 లక్షల కోట్లు |
| 3 | NTPC | గ్రీన్ ఎనర్జీ | రూ. 1.85 లక్షల కోట్లు |
| 4 | Reliance Industries Limited | AI + Renewable | రూ. 1.59 లక్షల కోట్లు + ₹50,000 కోట్లు |
| 5 | Bharat Petroleum | రిఫైనరీ / పెట్రో కెమికల్స్ | రూ. 96,862 కోట్లు |
| 6 | adani | ఇన్ఫ్రా /ఎనర్జీ | రూ. 1 లక్ష కోట్లు వరకు |
| 7 | ReNew POWER | గ్రీన్ ఎనర్జీ | రూ. 82,000 కోట్లు |
| 8 | AM GREEN | గ్రీన్ హైడ్రోజన్ | రూ. 83,000 కోట్లు |
| 9 | AMCA FIGHTER JET PROJECT | రక్షణ / ఏరోస్పేస్ | రూ. 1 లక్ష కోట్లు (ప్రతిపాదిత) |
| 10 | | సెమీ కండక్టర్ & రేర్ ఎర్త్ మెటల్ కారిడార్ | రూ. 50,000 కోట్లు |
| 11 | | డ్రోన్ సిటీ & స్పేస్ సిటీస్ | రూ. 25,000 కోట్లు |
| 12 | LG | ఎలక్ట్రానిక్స్ | రూ. 5,000 కోట్లు |
| 13 | greenko | ఎనర్జీ స్టోరేజ్ | రూ. 16,500 కోట్లు |
| 14 | ASTRA (ASTRA GREEN ENERGY) | గ్రీన్ ఎనర్జీ | రూ. 8,240 కోట్లు |
| 15 | EcoRAN | ఎనర్జీ | రూ. 7,500 కోట్లు |
| 16 | TATA POWER RENEWABLE ENERGY | రెన్యూవబుల్ ఎనర్జీ | రూ. 6,675 కోట్లు |

## తయారీ & ఇతరాలు

| | | | |
|---|---|---|---|
| 17 | ROYAL ENFIELD | రాయల్ ఎన్‌ఫీల్డ్ | రూ. 2,500+ కోట్లు |
| 18 | SRI CITY | శ్రీ సిటీలో పెట్టుబడులు | రూ. 2,300 కోట్లు |
| 19 | CRISIL | క్రిస్ సిటీ | రూ. 2,319 కోట్లు |
| 21 | | నావల్ బేస్ నిర్మాణం | రూ. 5,000 కోట్లు |
| 22 | | మరిన్ని చిన్న, మధ్య, ఎంఎస్ఎంఈలు | రూ. లక్ష కోట్లు+ పెట్టుబడులు |

- లక్షలాది ఉద్యోగాల సృష్టి
- ఆర్థిక వృద్ధికి బలమైన పునాది
- మౌలిక వసతుల అభివృద్ధి
- గ్రీన్ ఎనర్జీ & స్థిరమైన భవిష్యత్తు
- ప్రపంచ పెట్టుబడులకు నమ్మకమైన గమ్యం



తెలుగు మాసపత్రిక
# కమలవాణి
KAMALAVANI
సంపుటి : 27 సంచిక : 5 మే 2026

లోపలి పేజీల్లో


| | |
|---|---|
| మోదీకి క్యాబినెట్, ఎన్డీయే నీరాజనాలు | 4 |
| వికసిత్ భారత్.. ఇప్పుడు అందరి సంకల్పం | 6 |
| 12 ఏళ్ల విజయాలు | 8 |
| ప్రజాసేవకు పునరంకితం | 10 |
| రెండేళ్లలో నమ్మశక్యం కాని అభివృద్ధి | 12 |
| పుట్టపర్తిలో ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన | 14 |
| స్టెల్త్ అయిదో తరం యుద్ధ విమానం | 18 |
| దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం | 20 |
| విజయవాడలో డప్పుల భారత్' జైత్రయాత్ర | 22 |
| స్ఫూర్తి కేంద్రాలుగా అల్లూరి పవిత్ర స్థలాలు | 26 |
| గీత కార్మికుల సంక్షేమమే భాజపా లక్ష్యం | 30 |
| దీన్ దయాళ్ సిద్ధాంతాలే పార్టీకి మార్గదర్శకాలు | 34 |
| మహా ప్రశిక్షణ అభియాన్ | 36 |
| పరివర్తనాత్మక పాలనలో పన్నెండేళ్లు | 44 |
| నరేంద్ర మోదీ అజేయ ప్రస్థానం | 46 |
| క్రీడలలో యువత సృష్టిస్తున్న కొత్త చరిత్ర | 48 |
| మోదీ నెదర్లాండ్స్ పర్యటన | 50 |
| అరబ్ ఎమిరేట్స్‌లో నరేంద్ర మోదీ పర్యటన | 52 |
| ఇటలీలో నరేంద్ర మోదీ పర్యటన | 54 |
| విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదం | 56 |


మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్
Kamalavani 2017@ gmail.com

Published and Printed by NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor,
Ch.Srinivas, Sub Editor

## సంపాదకీయం

# మోదీ దార్శనిక పాలనకు 12 ఏళ్లు

భారతీయ రాజకీయ ముఖచిత్రంపై శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం ఒక చెరగని సంతకం. 2014లో "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్" నినాదంతో మొదలైన ఈ చారిత్రక ప్రయాణం, నేడు విజయవంతంగా 12 వసంతాలు పూర్తి చేసుకుని 'వికసిత్ భారత్' సాధన దిశగా సగర్వంగా అడుగులేస్తోంది. ప్రజాస్వామ్యంలో వరుసగా మూడుసార్లు అఖండ మెజారిటీతో అధికారంలోకి రావడం ప్రధాని మోదీపై దేశ ప్రజలకున్న అచంచల విశ్వాసానికి సజీవ నిదర్శనం.

గత పన్నెండేళ్ల పాలన దేశంలో మౌలిక వసతుల కల్పనకు, పేదల సంక్షేమానికి పెద్దపీట వేసింది. దేశంలో జాతీయ రహదారులు 1.46 లక్షల కిలోమీటర్లకు విస్తరించాయి. 2014లో 64 వేల కి.మీ. ఉన్న రైల్వే నెట్‌వర్క్ 2026కు 1,15,000 కి.మీ.లకు పెరిగింది. వందే భారత్ రైళ్లు, 164 విమానాశ్రయాలతో రవాణా రంగం కొత్త పుంతలు తొక్కింది. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 81 కోట్ల మందికి ఉచిత రేషన్, కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన ద్వారా మహిళలు, రైతుల సాధికారతకు బాటలు పడ్డాయి. జన్-ధన్ ఖాతాలు, యూపీఐ చెల్లింపుల ద్వారా అవినీతికి తావులేకుండా రూ.51 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే చేరాయి.

అభివృద్ధితో పాటు మన వారసత్వాన్ని కాపాడుకోవడంలో మోదీ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంది. అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్‌తో పాటు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 'పంచతీర్థాల' అభివృద్ధి, బిర్సా ముండా జయంతిని 'జనజాతీయ గౌరవ్ దివస్'గా జరపడం ద్వారా భారతీయ సాంస్కృతిక, సామాజిక సమగ్రతను విశ్వవ్యాప్తం చేశారు.

నేడు భారతదేశం ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. కేవలం 500గా ఉన్న స్టార్టప్‌ల సంఖ్య నేడు 2.06 లక్షలకు పైగా చేరి యువతకు ఉపాధి కల్పిస్తోంది. ప్రొడక్షన్ లింకేజీ పథకం కొత్తగా 12 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించింది. ఒకప్పుడు ఆయుధాలను దిగుమతి చేసుకున్న దేశం.. నేడు రూ.38,400 కోట్ల రక్షణ ఎగుమతులు చేసే స్థాయికి ఎదగడం, మొబైల్, సెమీకండక్టర్ తయారీలో గ్లోబల్ హబ్‌గా మారడం ఆత్మనిర్భర్ భారత్ సాధించిన మహా విజయం.

కోవిడ్ విపత్తును ధైర్యంగా ఎదుర్కోవడం నుండి, జీ20కి విజయవంతంగా అధ్యక్షత వహించడం వరకు ప్రతి అడుగులోనూ మోదీ నాయకత్వం దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసింది. 2047 నాటికి "వికసిత్ భారత్" కలను సాకారం చేసేందుకు ఈ 12 ఏళ్ల సుపరిపాలన ఒక సుదృఢమైన పునాది. ఈ నవ భారత నిర్మాణంలో ఒక భాగస్వామి కావడం ప్రతి కార్యకర్తకూ ఎంతో గర్వకారణం!

# మోదీకి క్యాబినెట్, ఎన్డీయే నీరాజనాలు





భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించి, దేశంలో అత్యధిక కాలం పనిచేసిన ప్రధాన మంత్రిగా సరికొత్త చరిత్ర సృష్టించిన నరేంద్ర మోదీకి కేంద్ర క్యాబినెట్ దేశ ప్రజలందరి పక్షాన ఘనంగా నీరాజనాలు అర్పించింది. మోదీ వరుసగా పన్నెండేళ్లుగా ప్రధానిగా సేవలందించడం భారత ప్రజాస్వామ్య చైత న్యానికి, ప్రజా విశ్వాసానికి సజీవ సాక్ష్యమని మంత్రివర్గం తీర్మానించింది. క్యాబినెట్ సమావేశానికి ఆయన హాజరైనప్పుడు మంత్రులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో అపూర్వ స్వాగతం పలికారు. ఒక ప్రభుత్వాధినేతగా పాతి కేళ్ల పాటు నిరంతర ప్రజాసేవలో కొనసాగడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. తనను తాను ప్రధాన సేవకుడిగా అభివర్ణించుకున్న మోదీ, సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ మంత్రానికి కట్టుబడి దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారు. అనేక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, దృఢ సంకల్పంతో బలమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని మంత్రులు ఏకగ్రీవంగా ప్రశంసించారు.

## సంక్షేమానికే పెద్దపీట

నిరుపేదల సంక్షేమానికే పెద్దపీట వేసిన ప్రభుత్వం, ఎన్నడూ లేని విధంగా కోట్లాది మందికి పక్కా గృహాలు, విద్యుత్, రక్షిత మంచినీరు కల్పించింది. 80 కోట్లకు పైగా పౌరులకు ఉచిత రేషన్, 60 కోట్ల మందికి ఉచిత వైద్యం అందించడం ద్వారా 25 కోట్ల మంది పేదరికాన్ని జయించారు. మహిళా సాధికారత కోసం చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు, లాఖ్‌పతీ దీదీ వంటి విప్లవాత్మక పథకాలు తెచ్చారు. యువశక్తికి ఊతమివ్వడంతో భారత్ మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా ఆవిర్భవించింది. చంద్రయాన్ విజయంతో అద్భుతమైన వైజ్ఞానిక శక్తిగా ఎదిగింది. వికసిత్ భారత్‌కు రైతే ఆధారమని నమ్ముతూ పీఎం కిసాన్ ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారు. దీనివల్ల వ్యవసాయ ఎగుమతులు రికార్డు స్థాయిలో 5 లక్షల కోట్లు దాటాయి. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాలు ఉత్పాదకతను పెంచి మన దేశ ఆర్థిక వ్యవస్థను వేగంగా అభివృద్ధి చెందేలా చేశాయి. దేశమంతటా ఇది సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది.

## సంస్కరణల అమలు

దేశ ప్రయోజనాలే ప్రథమమన్న స్ఫూర్తితో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కీలక సంస్కరణలను మోదీ ప్రభుత్వం ధైర్యంగా అమలు చేసింది. ఆర్టికల్ 370 రద్దు, జీఎస్టీ, వన్ ర్యాంక్ వన్ పెన్షన్, సీఏఏ, భారతీయ న్యాయ సంహిత వంటి ఎన్నో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్ వంటి ఉగ్రవాద వ్యతిరేక చర్యలతో పాటు నక్స లిజం నిర్మూలన, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి ఒప్పందాలద్వారా భద్రతను అత్యున్నత స్థాయికి చేర్చింది. కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవ డమే కాకుండా, జీ–20 అధ్యక్ష బాధ్యతలు, అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా ప్రపంచ వేదికపై భారత ఖ్యాతిని అమాంతం పెంచారు. వికాస్, విరాసత్ సమన్వయంతో నిర్మించిన నూతన పార్లమెంట్ భవనం ద్వారా సాం స్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికారు. వికసిత్ భారత్ దిశగా దూసుకు పోతున్న మోదీ అద్భుతమైన నాయకత్వానికి, పట్టుదలకు కేంద్ర మంత్రివర్గం సంపూర్ణమైన మద్దతును ఏకగ్రీవంగా ప్రకటించింది. దేశ ప్రజలందరూ కూడా ఈ చారిత్రక విజయాన్ని ఎంతో గర్వంగా స్వాగతించి, మద్దతు తెలిపారు.

# ప్రధాని మోదీకి శుభాకాంక్షల వెల్లువ



ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఎన్డీయే నేతలు అభినందనలతో ముంచెత్తారు. నరేంద్రమోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకుంది. సుదీర్ఘకాలం ప్రధానిగా కొన సాగిన రికార్డును నరేంద్ర మోదీ సొంతం చేసు కున్నారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీలో భారత మండపం వేదికగా ఎన్డీయే నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్డీయే పాలిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రు లు, ఉపముఖ్యమంత్రులు, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలతోపాటు బీజేపీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. సాధారణంగా రాజకీయ కూటము లు ఎన్నికల కోసం ఏర్పడతాయని, కానీ ఎన్డీయే కూటమి దేశంకోసం ఏర్పడిందని నేతలు పేర్కొ న్నారు. అధికారంకోసం కాకుండా దేశ ప్రయోజ నాల కోసం ఎన్డీయే ప్రయాణం సాగిస్తోందని, దీనికి రాష్ట్రాల్లో వరుసగా సాధిస్తోన్న విజయాలే సాక్ష్యమన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 స్థానాలకు గాను 202 సీట్లలో గెలుపు ఎన్డీయేపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని చెప్పారు. అస్సాం, పుదుచ్చేరిల్లో వరుస గెలుపుల ద్వారా ఎన్డీయే ప్రజల ఆదరణను చాటుకుందన్నారు. ఇవి కేవలం ఎన్నికల ఫలితాలు కావని, సుపరి పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పుగా అభివర్ణించా రు. "ఒకప్పుడు 'ఈరోజు బెంగాల్ ఆలోచిస్తే... రేపు భారత్ ఆలోచిస్తుంది' అనే పేరు ఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బెంగాల్ దశాబ్దాల పాటు అభివృద్ధి ప్రధాన స్రవంతికి దూరమైంది. దేశం సంస్కరణలు, అభివృద్ధి వైపు సాగితే... బెంగాల్ పాతరాజకీయాల్లోనే చిక్కుకుపోయింది. తాజాగా అక్కడ జరిగిన మార్పుతో ఆ రాష్ట్రం మళ్లీ అభివృద్ధి దిశగా సాగనుంది. మారుతున్న దేశ ఆకాంక్షలకు అనుగుణంగా బెంగాల్ అడుగులు వేస్తోంది." అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అలసిపోవడం తానెప్పుడూ చూడలేదని, నిత్యం ఉత్సాహంగా ఉంటూ, మిగిలినవారిని కూడా ఉత్సాహపరుస్తారని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీకి కృతజ్ఞతా తీర్మానాన్ని ప్రవేశపెట్టడం గౌరవంగా భావిస్తున్నానని ప్రకటిం చారు. ప్రధాని మోదీ 12ఏళ్ల పాలన, దేశ చరి త్రలో అత్యంత సుదీర్ఘ కాలం పాటు ప్రధానిగా సేవలు అందించడంపై ఆయనకు చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

గణతంత్ర భారతదేశంలో అత్యధిక కాలం ప్రధాన మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించిన ప్రధాని మోదీకి దేశవ్యాప్తంగానే కాక, ప్రపంచ దేశాధినేతల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మోదీ భారత ప్రధానిగా జూన్ 10 తో 4,339 రోజులు పూర్తి చేసుకున్నారు. ఇప్పటివరకు ఉన్న నెహ్రూ రికార్డు (4,338)ను అధిగమించారు. మరేవ్యక్తి కూడా ఇన్ని రోజులు ప్రధానిగాలేరు. 20 14 మే 26న మోదీ ప్రధానిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేశారు. 2019 మే 30న రెండోసారి ప్రమాణం చేశారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచాక 1952 మే 13న ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1964 మే 27న మరణించేదాకా 4,3 98 రోజులపాటు నిరంత రాయంగా ఆ పదవిలో కొనసాగారు. మోదీకి శుభాకాంక్షలు తెలిపిన వారి లో ఇటలీ ప్రధాని మెలోనీ, ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మోరిసన్, శ్రీలంక అధ్యక్షుడు అనూరకు మార, మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు తదితర దేశాల అధినేతలు ఉన్నారు. రాష్ట్రపతి ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉ పరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, అమిత్ షా, నితీశ్ కుమార్ తదితర నేతలు, ప్రధానమంత్రి కార్యాల య అధికారులు కూడా మోదీకి శుభాకాంక్షలు తెలిపారు.

స్వతంత్ర భారతావని రాజకీయ ప్రస్థానంలో ప్రధాని మోదీ పదవీకాలం ఒక అద్వితీయమైన గాథను ఆవిష్కరిస్తోందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. దేశానికి ప్రధాన మంత్రిగా అత్యధిక కాలం పదవిలో కొనసాగడం ద్వారా మోదీ రికార్డు సృష్టించడంపై ఆయన జాతీయ మీడి యాకు రాసిన ప్రత్యేక వ్యాసంలో స్పందించారు. మోదీని భారత భవిష్యత్తు విధాత గా అభివర్ణించడానికి ఏమాత్రం సంకోచించ బోనని స్పష్టం చేశారు.

# వికసిత్ భారత్.. ఇప్పుడు అందరి సంకల్పం

## ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



- 12 ఏళ్లుగా రాజకీయ సుస్థిరత
- అధికారం అంటే సేవ -- ఎన్డీఏ సుపరిపాలన
- గత కాంగ్రెస్ వైఫల్యాల నుంచి దేశానికి విముక్తి
- 'వికసిత్ భారత్' సంకల్పం -- ఆర్థిక ప్రగతి
- దేశ భద్రత, ప్రజా సంక్షేమం కోసం కఠిన నిర్ణయాలు
- స్వయంసమృద్ధి దిశగా.. డిజిటల్, సాంకేతిక విప్లవం

దేశాభివృద్ధికి రాజకీయ సుస్థిరత, స్థిర ప్రభుత్వం ఉండటం అవసరమని ప్రజలు గుర్తించారని ప్రధాన మంత్రి శ్రీనరేంద్రమోదీ అన్నారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్లుగా సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి ...12 ఏళ్లు ప్రధానిగా కొనసాగిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పాలనారికార్డును బ్రేక్ చేసిన మోదీకి అభినందనగా ఢిల్లీలో ఎన్డీయే కూటమి నేతలు జూన్ 10న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. ప్రధాని మోదీ మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యం ఒకపార్టీకి, ఒక ప్రభుత్వానికి సంబంధించింది ఎంతమాత్రం కాదని, అదిప్పుడు ప్రతి ఒక్కరి సంకల్పంగా మారిందని తెలిపారు. 'ప్రజలను దేవుని ప్రతిరూపాలుగా తలుస్తాను' అని ఆయన వ్యాఖ్యానించారు. తొలిసారి ప్రధాని బాధ్యతలు తీసుకున్న 2014కు ముందు పరిస్థితులను మోదీ గుర్తుచేసుకున్నారు. "2014కు ముందు కొన్ని దశాబ్దాలపాటు రాజకీయాల్లో, పాలనలో తీవ్రమైన సంక్షోభాలు, అస్థిరత రాజ్యమేలాయి. స్థిరమైన ప్రభుత్వం ఏం చేయగలుగుతుందనేది ఇన్నాళ్లకు ప్రజలు గ్రహించగలిగారు. వారి పరిణతికి నిదర్శనంగానే 12 ఏళ్లుగా పాలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

### కాంగ్రెస్ వల్ల వ్యవస్థలు కుప్పకూలాయి

గత 12 ఏళ్ల నుంచి దేశానికి పట్టిన కాంగ్రెస్ పీడ విరగడైందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పాలనలో వైఫల్యాలను తాము సరిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తన వైఫల్యాలను హిందువులపై నెట్టిందని ధ్వజమెత్తారు. రూ.వేల కోట్ల కుంభకోణాలకు కాంగ్రెస్ పాల్పడిందని ఆగ్రహించారు. కాంగ్రెస్ పాలనలో వృద్ధిరేటు దారుణంగా ఉందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు కుప్ప కూలాయని మండిపడ్డారు.

### ఇనుప సంకెళ్ల నుంచి దేశాన్ని రక్షించాం..

కాంగ్రెస్ ఇనుప సంకెళ్ల నుంచి దేశాన్ని రక్షించామని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అవినీతి రహితంగా ఎన్డీఏ పాలన సాగుతోందని స్పష్టం చేశారు. ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసే అవకాశం దక్కడం తన అదృష్టమని తెలిపారు. ఇది తనకు అద్భుతమైన క్షణమని వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని ప్రస్తావించారు. దేశ ప్రజలే తనకు దేవుళ్లు అని చెప్పారు. ఎన్డీఏలో ప్రతి పార్టీకి సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. తనను అభినందిస్తూ ఎన్డీఏ నేతలు తీర్మానం చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

### అధికారాన్ని సేవగానే భావించా..

అధికారాన్ని సేవగానే భావించానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. తమ హయాంలో స్థిరమైన పాలనతో అభివృద్ధి వేగవంతం అయిందని వెల్లడించారు. 2014కి ముందు దేశంలో ఎంతో అస్థిరత ఉందని తెలిపారు. 2014 తర్వాత దేశ రూపురేఖల్లో అనేక మార్పులు తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఎన్డీఏపై దేశ ప్రజల్లో నమ్మకం




పెరిగిందని అన్నారు. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని చెప్పారు. అన్నివర్గాల ప్రజల ఆశలకు అనుగుణంగా నడుస్తున్నామని పేర్కొన్నారు. గతంలో దశాబ్దాల పాటు జరిగే అభివృద్ధి.. ఇప్పుడు కేవలం నెలల వ్యవధిలోనే జరుగుతోందని వివరించారు.

**వికసిత్ భారత్‌లో అందరూ భాగస్వాములే.**

తమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు ఆదరించారని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్‌లో అందరూ భాగస్వాములయ్యారని వెల్లడించారు. దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. ఇంటర్నెట్ యూజర్ల సంఖ్యను 25 కోట్ల నుంచి 100 కోట్లకు పెంచామని అన్నారు. కరోనా లాంటి సంక్షోభాన్ని అధిగమించామని ఉద్ఘాటించారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. తాము లెక్కలు మాత్రమే చెప్పడం లేదని.. ఆచరణలో చేసి చూపించామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పాలసీలు ఉంటాయని వివరించారు. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. భారత్‌లో 7.7శాతం వృద్ధి రేటు ఉందని పేర్కొన్నారు.

**భారం తగ్గించేందుకు కృషి చేస్తున్నాం..**

సామాన్యులపై భారం తగ్గించేందుకు కృషి చేస్తున్నామని ప్రధాని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వృద్ధిరేటు కంటే ఎన్డీఏ హయాంలోని 12 ఏళ్లలో వృద్ధిరేటు తెలిపోయిందని అన్నారు. దేశంలో మావోయిస్టులను అంతం చేశామని తెలిపారు. నేషన్ ఫస్ట్ నినాదంతో పనిచేస్తున్నామని వివరించారు. దేశ భవిష్యత్తు కోసం కఠిన నిర్ణయాలకూ కూడా వెనుకాడమని చెప్పారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. ట్రిపుల్ తలాక్‌చట్టం తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఆర్టికల్ నంబర్– 370ని రద్దు చేశామని అన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపామని చెప్పుకొచ్చారు. తనకు పార్టీ కంటే.. దేశ ప్రజలే ముఖ్యమని స్పష్టం చేశారు. తమది లెక్కల ప్రభుత్వం కాదని.. ఆచరణాత్మక ప్రభుత్వమని ఉద్ఘాటించారు.

**డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించాం..**

దేశంలో డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రపంచమంతా ఇప్పుడు భారత్‌వైపు చూస్తోందని తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా.. భారత్ మారడానికి మరింత వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉందని వివరించారు. విదేశాలపై ఆధారపడటం తగ్గించుకోవాలని సూచించారు.

**మేడ్ ఇన్ ఇండియా నినాదం**

సాకారమవుతోందని అన్నారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నౌకలు తయారు చేస్తున్నామని తెలిపారు. అణుఇంధన ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని సూచించారు. డేటా సెంటర్ల హబ్‌గా భారత్ మారుతోందని వ్యాఖ్యానించారు. 500 గిగావాట్ల ఇంధన లక్ష్యాన్ని సాధించాలని చెప్పుకొచ్చారు. సెమీకండక్టర్లు, క్రిటికల్ మినరల్స్‌పై దృష్టిపెట్టామని తెలిపారు. ప్రపంచం కంటే ఒకడుగు మనమే ముందుండాలని ప్రధాని పేర్కొన్నారు.



# వికసిత్ భారత్ సాధనకు పునాది - 12 ఏళ్ల విజయాలు

## ప్రజా-కేంద్రిత అభివృద్ధి, భాగస్వామ్య ప్రజాస్వామ్యం, పనితీరు-ఆధారిత పాలన ఎన్‌డిఏ తీర్మానం:




జాతీయ ప్రజాస్వామ్య కూటమి పక్షాలైన మేము, భారతదేశ ప్రజలకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. వరుసగా అత్యధిక కాలం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన భారత ప్రధాన మంత్రిగా చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న శ్రీ నరేంద్ర మోదీ గారికి ఘనమైన అభినందనలు తెలుపుతున్నాము. 10 జూన్ 2026 నాటికి, ప్రధానమంత్రి పదవిలో 4,399 రోజులు పూర్తి చేసుకున్న మోదీ గారు, గత 62 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఒక అరుదైన రికార్డును అధిగమించారు. ఈ మధ్య కాలంలో భారతదేశం 13 మంది ప్రధానులను చూడటం, మోదీ గారి అసాధారణ విజయానికి సజీవ సాక్ష్యం. ప్రతి భారతీయుడి ఆకాంక్షలను) నెరవేర్చాలనే గాఢమైన నిబద్ధత వల్లే ఆయన ప్రజల విశ్వాసాన్ని పదే పదే గెలుచుకున్నారు. ఆయన నాయకత్వం జవాబుదారీతనం, పారదర్శకత, చిత్తశుద్ధికి ప్రతీకగా నిలుస్తోంది.

### దశాబ్దపు సుపరిపాలన - సవాళ్ల నుంచి విజయాల వైపు

కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రజలకు సేవలందిస్తూ 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న తరుణంలో మనం కలుస్తున్నాము. ప్రధాని మోదీ నాయకత్వంలో, గత 12 సంవత్సరాల పాలన ప్రజా-కేంద్రిత అభివృద్ధికి, భాగస్వామ్య ప్రజాస్వామ్యానికి చిరునామాగా మారింది. ఆయన పాలనా విధానం వినూత్నమైనది. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' అనే స్ఫూర్తితో దేశ ముఖచిత్రాన్ని మార్చివేసింది. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి, వరుసగా మూడు పూర్తికాల వ్యవధులు అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రధానిగా ఆయన సరికొత్త చరిత్ర లిఖించారు.

మే 2014లో ప్రధాని మోదీ బాధ్యతలు చేపట్టే నాటికి, దేశ ఆర్థిక వ్యవస్థ, పాలనా యంత్రాంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి. ప్రపంచ దేశాలు మన ఆర్థిక వ్యవస్థను 'ఫ్రాజైల్ ఫైవ్' జాబితాలో చేర్చాయి. విధానపరమైన స్తబ్ధత, బ్యాంకింగ్ రంగంలో పేరుకుపోయిన నిరర్థక ఆస్తులు వ్యవస్థను కుంగదీశాయి. అయితే, మోదీగారి దృఢమైన నాయకత్వంలో భారతదేశం నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. వస్తుసేవల పన్ను వంటి సాహసోపేతమైన పన్ను సంస్కరణలు, వేలాది పాత చట్టాల రద్దు, కార్మిక సంస్కరణలు దేశంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (వ్యాపార సౌలభ్యం) ను గణనీయంగా మెరుగుపరిచాయి. బ్యాంకింగ్ రంగంలో తీసుకువచ్చిన కఠినమైన సంస్కరణలవల్ల ఎన్‌పిఏలు దశాబ్దాల కనిష్ఠస్థాయికి పడిపోయాయి. స్టార్టప్ ఇండియా ద్వారా ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థ పుంజుకుంది. నేడు టైర్-2, టైర్-3 నగరాల యువత సెమీకండక్టర్లు, అంతరిక్షం, డ్రోన్లు, పునరుత్పాదక ఇంధనం వంటి ఆధునిక రంగాల్లో సంపద సృష్టికర్తలుగా ఎదుగుతున్నారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో, ముఖ్యంగా యూపీఐ చెల్లింపుల విధానంలో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది.

### మౌలిక సదుపాయాల విప్లవం - కనెక్టివిటీకి పెద్దపీట

గత 12 ఏళ్లలో, మునుపెన్నడూ చూడని స్థాయిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి జరిగింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, వందే భారత్, అమృత్ భారత్ వంటి ఆధునిక రైళ్ల ప్రవేశం రవాణా రంగాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. 'ఉడాన్' పథకం ద్వారా సామాన్యులకు కూడా విమాన ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. దేశవ్యాప్తంగా నూతన విమానాశ్రయాలు, మల్టీమోడల్ రవాణా కేంద్రాలు నిర్మించబడుతున్నాయి.

గతంలో ప్రాజెక్టుల్లో జరిగే విపరీతమైన జాప్యాన్ని నివారించేందుకు పీఎం గతి శక్తి, ప్రగతి వంటి సమీకృత ప్రణాళికలను ప్రవేశపెట్టారు. ప్రగతి వ్యవస్థ ద్వారా సుమారు రూ. 90 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల జాప్యం



తొలగించబడి, వేగవంతం చేయబడ్డాయి.

## సమ్మిళిత వృద్ధి: సంక్షేమం - సాధికారత

అభివృద్ధి ఫలాలు అట్టడుగు స్థాయి ప్రజలకు చేరాలన్నదే (అంత్యోదయ) ఎన్‌డిఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. మోదీ గారి పాలనలో 25 కోట్ల మందికి పైగా భారతీయులు బహుమితీయ పేదరికం నుండి బయటపడటం దేశ చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టం.

**నారీ శక్తి సాధికారత:**

'బేటీ బచావో–బేటీ పఢావో', స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత, 'డ్రోన్ దీదీ', చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం' మహిళల జీవితాల్లో వెలుగులు నింపాయి.

**రైతు పక్షపాత ప్రభుత్వం:**

పీఎం–కిసాన్ ద్వారా రైతులకు ప్రత్యక్ష నగదు బదిలీ, మత్స్య, సహకా ర రంగాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖల ఏర్పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశాయి.

**అట్టడుగు వర్గాల అభ్యున్నతి:**

పీఎం–జన్‌మన్ ద్వారా అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. గతంలో "చివరి గ్రామాలు"గా పిలువబడిన సరిహద్దు గ్రామాలను "మొదటి గ్రామాలు" గా గుర్తించి జాతీయ భద్రతకు, అభివృద్ధికి వాటిని కేంద్ర బిందువులుగా మార్చారు.

## దృఢమైన జాతీయ భద్రత - విశ్వగురుగా భారత్

దేశ భద్రత విషయంలో మోదీ ప్రభుత్వం రాజీలేని వైఖరిని ప్రదర్శించింది. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వంటి చర్యల ద్వారా ఉగ్రవాదానికి గట్టి బుద్ధి చెప్పాము. వామపక్ష తీవ్రవాదాన్ని దాదాపుగా అంతం చేశాము. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్'ను రికార్డు సమయం లో అమలు చేసి సాయుధ దళాల గౌరవాన్ని నిలబెట్టాము. రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ ద్వారా స్వదేశీ ఉత్పత్తిని గణనీయంగా పెంచాము.

ప్రపంచ వేదికపై నేడు భారతదేశ ప్రతిష్ట శిఖరాగ్రానికి చేరింది. 32 దేశాలు ప్రధాని మోదీకి తమ అత్యున్నత పురస్కారాలు అందించడం ఆయన అంతర్జాతీయ నాయకత్వానికి నిదర్శనం. కోవిడ్–19 సమయంలో ప్రపంచ దేశాలకు ఔషధాలు, వ్యాక్సిన్లు అందించి భారత్ గ్లోబల్ లీడర్‌షిప్ ప్రదర్శించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం, విదేశాల నుండి దొంగిలించబడిన మన కళాఖండాలను వెనక్కి రప్పించడం మన నాగరికత పునరుజ్జీవనానికి అద్దం పడుతున్నాయి.

## సహకార సమాఖ్య స్ఫూర్తి - ఎన్‌డిఏ విజయ ప్రస్థానం

మూడు దశాబ్దాల క్రితం అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కె అద్వానీ వంటి దిగ్గజాల మార్గదర్శకత్వంలో 'ఇండియా ఫస్ట్' (దేశమే ప్రథమం) అనే ఉమ్మడి లక్ష్యంతో ఏర్పాటైన ఎన్‌డిఏ నేడు దేశవ్యాప్తంగా విస్తరించింది.

నేడు ఎన్‌డిఏ కూటమి దేశ జనాభాలో 75 శాతానికి పైగా ప్రజలున్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలను నడుపుతోంది. ఎస్సీ, ఎస్టీ జనాభా అధికంగా ఉన్న మెజారిటీ రాష్ట్రాల్లో కూడా ఎన్‌డిఏ అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, హర్యానా, అస్సాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో అపూర్వ విజయాలు సాధించాము. యాంటీ–ఇన్‌కంబెన్సీ అనేది సహజమైన భారతీయ రాజకీయాల్లో, తమ పనితీరు ఆధారంగా 'ప్రో–ఇన్‌కంబెన్సీ' (అధికార అనుకూలత) శకానికి ఎన్‌డిఏ నాంది పలికింది. యువత, మహిళల సంపూర్ణ మద్దతుతో 60 ఏళ్ల తర్వాత ఒక కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం చారిత్రాత్మకం.

## భవిష్యత్ దార్శనికత: 2047 నాటికి విక్షిత్ భారత్

నేడు భారతదేశం ఒక కీలకమైన మలుపులో ఉంది. ప్రపంచం మనలో పెట్టుబడులు పెట్టేందుకు, మన యువశక్తితో కలిసి నడిచేందుకు ఆసక్తి చూపుతోంది. 2047 నాటికి 'వికసిత్ భారత్' అభివృద్ధి చెందిన భరతదేశం) సాధించాలనే మన సమిష్టి దార్శనికతకు గత 12 సంవత్సరాల సుపరిపాలన ఒక పటిష్టమైన పునాదిని వేసింది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి దార్శనిక నాయకత్వానికి, అంకితభావానికి జాతీయ ప్రజాస్వామ్య కూటమి కృతజ్ఞతలు తెలుపుతోంది. ఈ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములైన ప్రతి ఎన్‌డిఏ పక్షానికి, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు మా ధన్యవాదాలు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా ఎన్‌డిఏ తన ప్రయాణాన్ని మరింత నూతనోత్సాహం, ఆత్మవిశ్వాసంతో కొనసాగిస్తుందని ఈ తీర్మానం ద్వారా స్పష్టం చేస్తున్నాము.



# ప్రజాసేవకు పునరంకితం

## రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనపై తిరుపతి బహిరంగ సభలో సీఎం చంద్రబాబు



రాష్ట్రానికి తాము పెత్తందారులం కాదని, ప్రజా సేవకులమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కూటమి పాలన రెండేళ్ల విజయోత్సవంతో ప్రజాసేవకు పునరంకితమవుతున్నామని భావోద్వేగంతో ప్రకటించారు. తిరుపతి నగర శివారులో దామినేడు సమీపంలో 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరిట నిర్వహించిన బహిరంగ సభను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం భారీ సంఖ్యలో హాజరైన కూటమి పార్టీల శ్రేణులను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో నిర్ణయాలు తీసుకుంటుంటే.. గొడ్డలి పార్టీ లేనిపోని దుష్ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. వైసీపీ నేతలకు అభివృద్ధిపరంగా ఒక లక్ష్యం, విజన్ అంటూ ఏదీ లేదని.. వారికున్నదల్లా విషపూరిత మనస్తత్వమేనని ధ్వజమెత్తారు.

మద్యనిషేధం అమలు చేశాకే ఓట్లు అడుగుతానన్న వ్యక్తి జే బ్రాండ్లతో ప్రజారోగ్యాన్ని దెబ్బతీశారని, మహిళల మంగళసూత్రాలను తెంచారని ఆరోపించారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చి.. రద్దు చేయకపోగా వారిని వేధించుకు తిన్నారని గుర్తుచేశారు. జాబ్ క్యాలెండర్ అని ఘనంగా ప్రకటించి ఒక్కసారి కూడా నోటిఫికేషన్ జారీ చేయలేదని, అమరావతిపై ఊసరవెల్లి రాజకీయాలు చేశారని.. ఇపుడు మావిగన్ అంటూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అది మావిగనో లేక వాటికనో అని ఎద్దేవాచేశారు. అమరావతిని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు గత ఎన్నికల్లో ప్రజలు విజ్ఞత ప్రదర్శించారని కొనియాడారు. 57 శాతం ఓటు షేర్‌తో, 90 శాతం సీట్లు ఇచ్చి కూటమిని గెలిపించిన ఘనత వారిదేనన్నారు. పాలనను గాడిలో పెట్టి వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని, రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా కీలక అంశాల్లో అండగా నిలిచిందన్నారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీని ఈ సందర్భంగా అభినందించారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

**ప్రజల ఆశీర్వాదంతో..**

రెండేళ్ల కిందట ఇదే రోజు ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి 'ప్రజాస్వామ్యాన్ని గెలిపి






ద్దాం.. రాష్ట్రాన్ని కాపాడదాం' అని పిలుపిచ్చాం. దానికి స్పందించిన ప్రజలు కూటమికి ఘన విజయాన్ని కట్టబెట్టారు. 2014లో రాష్ట్రాన్ని విభజన కష్టాలు చుట్టుముట్టాయి. 2019–24 మధ్య వైసీపీ పాలనతో రాష్ట్రంలో విధ్వంసం నెలకొంది. అన్ని రంగాల్లో సంక్షోభం.. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. వైసీపీ విధ్వంసక పాలన 2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలై.. రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల అప్పుతో ముగిసింది. నాడు వైసీపీ ప్రభుత్వంపై మూడు పార్టీలూ విడివిడిగా పోరాడాయి. ఎంతో మందిపై కేసులు పెట్టి జైళ్లకు పంపించారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా నన్నూ అరెస్టు చేశారు. 53 రోజులు జైల్లో ఉంచారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను అడుగడుగునా వేధించారు. మేమొచ్చేనాటికి ప్రభుత్వం వద్ద నిధుల్లేవు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ ఇచ్చి బతికించింది. రెండేళ్లలో ప్రజలకు ఏం చేశామో, ఏమి చేయలేకపోయామో చెప్పడానికి మాతో పాటు మా కార్యకర్తలు కూడా సిద్ధంగా ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం. సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా కింద అర్హులకు రూ. 4 వేల నుంచి రూ. 15 వేల దాకా అందిస్తున్నాం. రాష్ట్రంలో 63 లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15 వేల చొప్పున మంజూరు చేస్తున్నాం.

స్త్రీశక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాం. ఇరాన్ యుద్ధంతో ధరలు పెరిగినా దీపం కింద ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో, నేతన్నలకు ఉచిత విద్యుత్, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతులకు నగదు చెల్లింపులు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లు, బీసీలకు రాయితీపై సౌర విద్యుత్, ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పీ4 వంటి నూతన ప్రయోగాలు చేపట్టాం. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు 5757 పోలీసు కానిస్టేబుళ్ల పోస్టులను కూడా భర్తీ చేశాం. ప్రభుత్వ ఉద్యోగులకు 23 నెలల వ్యవధిలో రూ. 21 వేల కోట్ల బకాయిలు చెల్లించాం.

### సీమ నెక్స్ట్ లెవల్‌కు..

మా ప్రభుత్వం విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా అన్ని జిల్లాలనూ, 175 నియోజకవర్గాలనూ అభివృద్ధి చేస్తోంది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రెండేళ్లలో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా వాటిని మూడు ప్రాంతాలకూ సమానంగా కేటాయిస్తున్నాం. రాయలసీమ అభివృద్ధికి శ్రీకారం చుట్టాం. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ ఏర్పాటుకు ప్రయత్నాలు వేగంగా సాగుతున్నాయి. కేవలం 36 రోజుల్లో ఐదో తరం ఫైటర్ జెట్ తయారీ ప్లాంట్ పుట్టపర్తిలో ఏర్పాటైంది. రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను 2028 నాటికి పూర్తిచేస్తాం. సీమను రూ. లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధిచేస్తున్నాం. కర్నూలు జిల్లా జొన్నవాడలో బంగారు గనులు గుర్తించాం. ఇక్కడ త్వరలో తవ్వకాలు కూడా ప్రారంభమవుతాయి. పరిపాలనకు అడ్డంకులు కల్పించేలా, ప్రజలను ఇబ్బంది పెట్టేలా ఉన్న చట్టాలను సమీక్షిస్తున్నాం. వాటిని రద్దు చేస్తాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ చార్జీలను పెంచలేదు. తొలిసారి ట్రూడౌన్ చేసి చార్జీలు తగ్గించాం. ఎమ్మెల్యేలు ప్రజాసేవకులే తప్ప పెత్తందార్లు కాదు. సేవాభావంతో కూటమి పార్టీల నేతలు కలిసికట్టుగా పనిచేయాలి. జనం మెచ్చేపాలన అందించాలి. కేంద్రంతో అనుసంధానం కలిగి ఉండాలి.. ఇవే ప్రాధాన్యాలుగా పెట్టుకుని పనిచేయాలి. రెండేళ్ల విజయోత్సవ సభలను నిర్వహించాలి. ప్రజాప్రతినిధులుగా శాశ్వతంగా కొనసాగేందుకు తగిన నడవడిక అలవరచుకోవాలి.

### 21వ శతాబ్ది ప్రధాని మోదీదే!

దేశంలో 21వ శతాబ్ది ప్రధాని మోదీదే. 2014లో ఆయన ప్రధాని అయ్యే నాటికి దేశంలో 91వేల కిలోమీటర్లు ఉన్న జాతీయ రహదారులు.. ఇపుడు 1.46 లక్షల కి.మీ.కి చేరుకున్నాయి. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 160కి పెరిగింది. మోదీ సారథ్యంలో దేశం 2047 నాటికి తిరుగులేని శక్తిగా ఆవిర్భవిస్తుంది.

# ఏపీలో రెండేళ్లలో నమ్మశక్యం కాని అభివృద్ధి - మాధవ్



రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అభివృద్ధి నమ్మశక్యం కాని స్థాయిలో ఉందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రానికి భారీస్థాయిలో పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. కేవలం రెండు సంవత్సరాల్లోనే రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం విశేషమన్నారు. ప్రపంచంలో అతిపెద్ద సంస్థల్లో ఒకటైన గూగుల్ తన దేశం వెలుపల అత్యధిక పెట్టుబడులు పెట్టేందుకు విశాఖపట్నాన్ని ఎంపిక చేసుకోవడం రాష్ట్ర ప్రతిష్ఠను పెంచిందన్నారు. అలాగే ప్రపంచ ప్రఖ్యాత ఆర్సెలర్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ సంస్థలు సంయుక్తంగా సుమారు రూ. లక్ష కోట్ల పెట్టుబడితో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవబోతోందని, సుమారు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులతో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు రాష్ట్రానికి రానున్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఇంధన రంగంలో రాష్ట్రం కీలక పాత్ర పోషించబోతుందన్నారు.

రక్షణ రంగానికి సంబంధించిన అనేక పరిశ్రమలు, క్షిపణుల తయారీ యూనిట్లు, ఏరోనాటిక్స్, ఫైటర్ జెట్ తయారీ ప్రాజెక్టులు కూడా రాష్ట్రానికి వస్తున్నాయని పేర్కొన్నారు. దేశ భద్రతకు అవసరమైన పలు రకాల ఉత్పత్తులు ఆంధ్రప్రదేశ్ నుంచే తయారయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఇటువంటి అనేక నమ్మశక్యం కాని అభివృద్ధి కార్యక్రమాలు గత రెండేళ్లలో రాష్ట్రంలో జరిగాయని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ ప్రజలకు తెలియజేసి, ప్రభుత్వంపై మరింత నమ్మకం పెంచాలనే ఉద్దేశంతో ఈ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. నీతి ఆయోగ్ సమావేశంలో కూడా ఆయనకు ప్రశంసలు లభించాయని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్ని శాఖల అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ప్రభుత్వానికి బలంగా నిలుస్తున్నారని చెప్పారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని కూడా ఆయన ప్రస్తావించారు.

విశాఖ ఉక్కు కర్మాగారం విషయమై మాట్లాడిన పీవీఎన్ మాధవ్, గతంలో కర్మాగారం సంక్షోభంలో ఉన్నప్పుడు అటల్ బిహారీ వాజ్‌పేయి, చంద్రబాబు నాయుడు కలిసి దానినిరక్షించారని చెప్పారు. ప్రస్తుతం మరోసారి సమస్యలు ఎదురైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మూలధన సహాయం అందించి కర్మాగారాన్ని నిలబెట్టేందుకు చర్యలు చేపట్టిందన్నారు. దేశంలో మరే ప్రభుత్వ రంగ సంస్థకు ఇవ్వని విధంగా రూ.11,414 కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీని విశాఖ ఉక్కు కర్మాగారానికి అందించారని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే నిర్ణయం తీసుకోవడం ద్వారా వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

ప్రతిపక్షాల తీరును విమర్శించిన ఆయన, అభివృద్ధిని చూడకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాలని ప్రతిపక్షాలకు సూచించారు. గత ఐదేళ్లపాలనలో జరిగిన అభివృద్ధిఏమిటో చూపించాలని ప్రశ్నించారు. ప్రజలు కూటమిపై ఉంచిన విశ్వాసంతో భారీ మెజారిటీ ఇచ్చారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత అందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టి లక్ష్యంగా పనిచేస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ప్రకటించిన పెట్టుబడులు కేవలం కాగితాలపైనే కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టి జరిగి మరింత సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే అవకాశం ఏర్పడుతుందన్నారు.

ప్రతి కార్యకర్త ఇంటింటికీవెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు కేంద్ర ప్రభుత్వ గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్లు, ఎల్ఈడీ బల్బులు, జల్ జీవన్ మిషన్ తాగునీటి కనెక్షన్లు, ఉచిత బియ్యం వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని చెప్పారు. ఈ ప్రయోజనాలను ప్రజలకు మరింతగా వివరించాలని సూచించారు. డబుల్ఇంజిన్ ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా కొనసాగుతోందని పీవీఎన్ మాధవ్ అన్నారు.

# విలువలు కాపాడితే కూటమికి తిరుగుండదు - పవన్ కల్యాణ్

'రెండేళ్ల క్రితం ప్రజలు మాకు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చారు. అది అధికార బదిలీ కాదు.. నమ్మకం బదిలీ. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా పనిచేస్తున్నాం' అని జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదన్నారు. ప్రజలు పార్టీలను కాకుండా వ్యవస్థలను నమ్మాలని, ఆ వ్యవస్థలను బలోపేతం చేసేందుకు పార్టీలు ఉండాలని చెప్పారు. అప్పుడే ప్రజాస్వామ్యం శాశ్వతమవుతుందన్నారు. గ్రామం బలపడితే ప్రజాస్వామ్యం బలపడుతుందని, ప్రజాస్వామ్యం బలపడితే దేశం బలపడుతుందని అన్నారు. మన తరం బాధ్యత రాబోయే తరాలకు మంచి వ్యవస్థలను అందించడమన్నారు. రాబోయే తరాలు గర్వించే దేశాన్ని నిర్మించడం, అందించడం కూటమి బాధ్యత అన్నారు. ఇంకా ఆయన ఇలా మాట్లాడారు. .

**పరిమితులు దాటాలి**

రెండేళ్లలో మేం నిర్మించింది కేవలం రోడ్లు, భవనాలు కాదు.. నమ్మకం. వ్యవస్థ న్యాయం చేయకుంటే కులం ముందుకు వస్తుంది. వ్యవస్థ బలహీనపడితే ప్రాంతీయత ముందుకు వస్తుంది. తెలుగు రాష్ట్రాలు మరింత బలపడాలంటే.. ఒక రాష్ట్రం కులాల పరిమితులను దాటాలి. మరొక రాష్ట్రం ప్రాంతీయత పరిమితులను దాటాలి. మనమంతా కలిసి భారతీయత వైపు అడుగులు వేయాలి. ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలు. వారు 2024లో ఒక రాజకీయ సంస్కృతిని, అహంకారాన్ని, అధికారమే అంతా అన్న భావజాలాన్ని తిరస్కరించారు. ఆ తీర్పు రాష్ట్రానికి మళ్లీ ఆశ ఇచ్చింది. సమాజానికి మళ్లీ ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఒకతరం భవిష్యత్తుకు మళ్లీనమ్మకాన్ని కల్పించింది. ఈ విజయం కేవలం టీడీపీ, బీజేపీ, జనసేనదో కాదు. ఇది ప్రజల విజయం. అహంకారం, విధ్వంసంపై ప్రజాస్వామ్యం సాధించిన విజయం. దేశానికి



ప్రధాని మోదీ దూరదృష్టి, రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే జనసేన సంకల్పం.. మూడు శక్తులూ కలిసినప్పుడే రాష్ట్ర పౌర నిర్మాణానికి బలమైన పునాది ఏర్పడింది.

**రాష్ట్ర భవిష్యత్తు కోసం..**

కూటమిలో జనసేన 21 సీట్లతో సర్దిపెట్టుకునే సందర్భంలో చాలామంది వివిధ రకాలుగా విమర్శించారు. కానీ మేం 21 సీట్లతో రాజీపడలేదు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 21 సీట్లకు జనసేనను పరిమితం చేశాం. ఆ త్యాగానికి ప్రజలు ఇచ్చిన సమాధానమే 100 స్ట్రైక్ రేట్. రెండేళ్ల క్రితం మేం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా ఆచరణలో కనిపిస్తున్నాయి. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, పండిట్ దీన్‌దయాళ్ ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతం. అంబేద్కర్ రథసారథిగా రాజ్యాంగం ద్వారా స్థానిక స్వపరిపాలనకు వేసిన బలమైన పునాదులు.. ఈ మూడు ఆలోచనల సంగమమే మోదీ పాలనతత్వం. గ్రామాన్ని దేశానికి కేంద్ర బిందువుగా చూడాలనుకుని, ఆ దిశగా అత్యంత నిబద్ధతతో కృషి చేస్తున్న పంచాయతీరాజ్ మంత్రిగా మాట్లాడుతున్నాను. ఒక రైతు ఆశ.. మహిళ ఆత్మవిశ్వాసం.. యువకుడి ఉపాధి.. కుటుంబ ఆరోగ్యం ఇవన్నీ మొదటిగా పంచాయతీ ద్వారానే ప్రభావితమవుతాయి. అధికారాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడమే నిజమైన ప్రజాస్వామ్యం. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం పార్లమెంటు భవనం నుంచి కాదు 2.6 లక్షల పంచాయతీల నుంచి ప్రారంభం అవుతుంది. పంచాయతీరాజ్ వ్యవస్థ కేవలం స్థానిక పరిపాలన వ్యవస్థ కాదు. నాయకత్వాన్ని తయారుచేసే ప్రజా పాఠశాల. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ప్రయాణం స్థానిక సంస్థల నుంచే.. నగర పంచాయతీ కౌన్సిలర్‌గా రాజకీయ ప్రయాణం మొదలుపెట్టారు.

**ప్రధానికి అభినందనలు**

"ఎన్నికైన దేశ ప్రధానిగా నెహ్రూ సుదీర్ఘ కాలం పనిచేశారు. ఇప్పుడు ఆ రికార్డు అధిగమించిన ప్రధాని మోదీకి కూటమి తరపున అభినందనలు. ఈ సభ 9వ తేదీన జరగాల్సి ఉంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో బ్లాస్ట్ జరగడంతో తొమ్మిది మంది చనిపోయారు. సీఎం ఫోన్ చేసి మాట్లాడారు. దుర్ఘటన జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో విజయోత్సవ సభ బాగుండదని వాయిదా వేశారు. ఈ నిర్ణయానికి ఆయనకు ధన్యవాదాలు చెబుతున్నాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# పుట్టపర్తిలో ఏఎంసీఏ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన




ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రక్షణశాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు వివిధ వ్యూహాత్మక 'ఏరోస్పేస్–డిఫెన్స్' ప్రాజెక్టులకు మే 15న శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 5వ తరం అత్యాధునిక మధ్యతరహా యుద్ధ విమాన (ఏఎంసీఏ), ఇతర భవిష్యత్ స్వదేశీ రక్షణ వేదికల రూపకల్పనను వేగిరపరచేందుకు ఉద్దేశించిన 'కోర్ ఇంటిగ్రేషన్ అండ్ ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్'ను పుట్టపర్తిలో శంకుస్థాపన చేశారు. అలాగే ఆధునిక జలాంతర్గామి ఆయుధాలు, నావికా యుద్ధ వ్యవస్థల అవసరాలు తీర్చేందుకు నిర్దేశించిన 'నేవల్ సిస్టమ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ'కి అనకాపల్లి జిల్లాలోని టి.సిరసాపల్లి గ్రామంలో భూమిపూజ చేశారు.

మరోవైపు శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరలో 'డిఫెన్స్ ఎనర్జెటిక్స్ ఫెసిలిటీ', 'అమ్యూనిషన్ అండ్ ఎలక్ట్రిక్ ఫ్యూజెస్' ప్లాంటుకు భూమిపూజ చేశారు. అలాగే, కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటుకు 8 కంపెనీల సామూహిక సంస్థ (కన్సార్టియం) ముందుకొచ్చింది. వీటన్నిటితోపాటు రాష్ట్రంలో రక్షణ తయారీ పరిశ్రమల ఏర్పాటు దిశగా వివిధ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

ఈ సందర్భంగా రక్షణశాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ– "ఇదొక చారిత్రక ఘట్టం" అని అభివర్ణించారు. ప్రస్తుత అంతర్జాతీయ అనిశ్చితి నడుమ జాతీయ ప్రయోజనాల పరిరక్షణ లక్ష్యంగా రక్షణ తయారీ రంగంలో స్వయంసమృద్ధి సాధించడం అత్యంత కీలక కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. జాతీయ భద్రతకు సంబంధించి నిరంతర దిగుమతి పరాధీనత నుంచి బయటపడి, స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యం కావాలన్నారు.

ఈ అంశాన్ని విశదీకరిస్తూ– "ప్రస్తుత ప్రాజెక్టులు రక్షణ దళాల్లోని అన్ని విభాగాల అవసరాలనూ తీర్చగలవు. ఈ వ్యూహాత్మక వైవిధ్యీకరణ యాదృచ్ఛికం కాదు... ఈ దిశగా మా లక్ష్యం సుస్పష్టం. రక్షణ రంగంలో స్వావలంబనపై దృఢ సంకల్పం



తో మేం ముందడుగు వేస్తున్నాం. తద్వారా భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా త్రివిధ దళాలను సంసిద్ధం చేయడంపై దృష్టి సారించాం. ఈ జాతీయ స్వయంసమృద్ధి సంకల్ప సాకారంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి ప్రస్థానంలోనూ ఈ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయి" అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.

నేడు శంకుస్థాపన, భూమిపూజ చేసిన ప్రాజెక్టులు శక్తిమంతమైన "ప్రగతి కూడళ్లు"గా (గ్రోత్ పోల్స్)గా రూపొంది, భారీ ఎత్తున ఉపాధిని సృష్టిస్తాయని మంత్రి పేర్కొన్నారు. " ఈ కార్యక్రమాల్లో దేశంలోని ఇంజనీరింగ్ కళాశాలలు, ఐటీఐలు సహా స్థానిక విద్యా సంస్థలు కూడా అంతర్భాగం అవుతాయి. తద్వారా పటిష్ఠ సరఫరా వ్యవస్థ ఏర్పడి, చిన్న తరహా పరిశ్రమలు కూడా వృద్ధి చెందుతాయి. అత్యాధునిక సాంకేతిక రంగంలో పనిచేయడంతోపాటు అనుభవ సముపార్జనద్వారా స్థానిక యువత తమ జీవితంలో మరింత ఎదగడానికి వేదిక లభిస్తుంది. ఇదొక సమగ్ర రక్షణ తయారీ వ్యవస్థ వృద్ధికి దోహదం చేస్తూ, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలోనూ ప్రధాన పాత్ర పోషించగలదు" అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

ప్రస్తుత 'ఏఎంసీఏ' కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 15,000 కోట్లు కేటాయించింది. ఇందులో డీఆర్‌డీఓ అనుబంధ సంస్థ 'ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ' పరిధిలో రూ. 2,000 కోట్లతో ఏర్పాటయ్యే 'కోర్ ఇంటిగ్రేషన్ అండ్ ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్' ఓ కీలక భాగంగా ఉంటుంది. "గగనతలంలోకి ఐదో తరం యుద్ధ విమానాలను ప్రవేశపెట్టగల ప్రపంచంలోని అరుదైన ప్రదేశాల జాబితాలో పుట్టపర్తి కూడా స్థానం సంపాదిస్తుంది. శత్రువును రెప్పపాటులో మట్టుపెట్టే సామర్థ్యంగల కలిగిన అత్యాధునిక యుద్ధ విమానానికి ఇదొక జన్మభూమిగా మారుతుంది" అని ఆయన అభివర్ణించారు.



## ఏఎంసీఏ ప్రాజెక్టు

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) పరిధిలో- రూ. 480 కోట్లతో చేపట్టే 'నేవల్ సిస్టమ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ' స్వయంచలిత జలాంతర్గత వాహనాలు, జలాంతర ప్రతిదాడి వ్యవస్థలు, భావితరం టార్పిడోల ఉత్పాదనపై దృష్టి సారిస్తుంది. వీటికి సంబంధించి ఇప్పటిదాకా దేశం దిగుమతి చేసుకుంటున్న అనేక కీలక విడిభాగాలు, ఉప-వ్యవస్థలను ఈ కేంద్రం తయారు చేస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే భారత నావికాదళ సామర్థ్యం గణనీయంగా ఇనుమడిస్తుంది. దీంతోపాటు దేశ నీలి ఆర్థిక వ్యవస్థ, సముద్ర రంగ భద్రతలో కీలక మలుపుగా మారుతుందని రక్షణ మంత్రి వివరించారు.



భారత్ ఫోర్జ్ లిమిటెడ్ అనుబంధ సంస్థ 'ఆగ్నేయాస్త్ర ఎనర్జెటిక్స్ లిమిటెడ్' పరిధిలో 'డిఫెన్స్ ఎనర్జెటిక్స్ ఫెసిలిటీ' రూ. 1,500 కోట్లతో ఏర్పాటవుతోంది. భవిష్యత్ యుద్ధాలకు భారత దళాల సంసిద్ధతను బలోపేతం చేయగల ఆయుధాలను ఈ కేంద్రం ఉత్పత్తి చేస్తుందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

'హెచ్ఎఫ్‌సీఎల్ లిమిటెడ్' ఆధ్వర్యాన దాదాపు రూ. 1,200 కోట్లతో 'అమ్యూనిషన్ అండ్ ఎలక్ట్రిక్ ఫ్యూజ్ ప్లాంట్' ఏర్పాటవుతోంది. ఎలాంటి మందుగుండు సామగ్రిలోనైనా 'ఫ్యూజ్' అత్యంత ప్రధాన భాగం కాబట్టి, మందుగుండు తయారీలో దేశ స్వావలంబన ప్రస్థానంలో నూతనాధ్యాయానికి ఈ ప్రాజెక్టు నాంది పలుకుతుందని రక్షణమంత్రి పేర్కొన్నారు. "ఈ ప్లాంటులో తయారయ్యే అత్యాధునిక ఫ్యూజ్‌లు మన రక్షణ దళాల సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేస్తాయి" అన్నారు.

కర్నూలులో డ్రోన్ సిటీ ఏర్పాటును ప్రస్తావిస్తూ- ఈ దిశగా యువ పారిశ్రామికవేత్తల సమష్టి దృక్కోణాన్ని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. పరిమాణం రీత్యా ఇవి చిన్నవే అయినా, 'మేక్ ఇన్ ఇండియా' దార్శనికతను సుస్పష్ట వాస్తవికతగా మార్చడంలో ఇవి కీలక భాగమని ఆయన అన్నారు. "ఆధునిక యుద్ధంలో డ్రోన్ సాంకేతికత ఓ కీలక మలుపుగా మారింది. దీంతోపాటు ఇతరత్రా రంగాల్లోనూ దీని ఆవశ్యకత నానాటికీ



విస్తరిస్తోంది. కర్నూలు డ్రోన్ సిటీలో ఉత్పత్తయ్యే డ్రోన్లు భారత నాణ్యత ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయిలో చాటగలవని విశ్వసిస్తున్నాను. సూరత్

## ఏఎంసీఏ ప్రాజెక్టు

ను 'డైమండ్ సిటీ'గా, బెంగళూరును 'సిలికాన్ వ్యాలీ'గా వ్యవహరిస్తున్న తీరులోనే కర్నూలు ప్రాంతం త్వరలో భారత 'డ్రోన్ హబ్'గా గుర్తింపు పొందడటం తథ్యం" అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గతపదేళ్లుగా ప్రభుత్వ-ప్రైవేటు రంగాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు కృషి చేసిందని రక్షణ మంత్రి గుర్తుచేశారు.




దేశం నేడు 'ఏకోన్ముఖ ప్రభుత్వ' విధానం మాత్రమేగాక ఏకోన్ముఖ దేశ-ప్రజా' విధానం'తోనూ ముందడుగు వేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఆ మేరకు "వ్యక్తిగత ఆవిష్కర్త లేదా ఓ భారీ సంస్థ లేదా అంకుర సంస్థ లేదా 'ఎంఎస్ఎంఈ' వంటిదేదైనా జాతీయ భద్రతకు తోడ్పడటాన్ని తమ కర్తవ్యంగా పరిగణిస్తున్నాయి. ఈ క్రమంలోనే రక్షణ తయారీ రంగాన్ని ప్రజా ఉద్యమంగా రూపుదిద్దడంలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానం విజయవంతమైంది" అని ఆయన వివరించారు.

ప్రభుత్వ అవిరళ కృషి ఫలితంగా రక్షణ రంగంలో నేటి వరకూ సాధించిన ప్రగతిని వివరిస్తూ- దేశంలో 2014 నాటికి రక్షణ ఉత్పాదకత కేవలం రూ. 46,000 కోట్లు మాత్రమేనని, ప్రస్తుతం రూ. 1.54 లక్షల కోట్లకు చేరువైందని తెలిపారు. ఈ క్రమంలో ఒకటిరెండు నెలల్లోనే రూ. 1.75 లక్షల కోట్ల అత్యంత గరిష్ఠ స్థాయిని నమోదు చేయడం ద్వారా కొత్త రికార్డు సృష్టించనుందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. దేశం నుంచి రక్షణ ఎగుమతులు దశాబ్దం కిందట రూ. 600 కోట్లు కాగా, నేడు రూ. 40,000 కోట్లకు పెరిగి, కొత్త రికార్డుకు చేరువయ్యాయని వివరించారు. దేశంలో నేడు తప్పుదోవ పట్టించే సమాచార విస్తృతిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రక్షణశాఖ మంత్రి హెచ్చరించారు. "మన శత్రువులు ఇప్పుడు సాయుధ దాడికి ప్రయత్నించే



అవసరం లేదు. కేవలం వదంతులు, తప్పుదోవ పట్టించే సమాచార వ్యాప్తితోనూ జాతీయ భద్రత కు హాని చేయగలరు. దేశంలో చమురు నిల్వలు నిండుకున్నాయని లేదా దేశానికి పెను విపత్తు ముంచుకొస్తోందని వారు వదంతులు సృష్టించవచ్చు. ప్రజలను గందరగోళానికి గురిచేసి, అరాచకత్వం సృష్టించే దురుద్దేశంతో ఇలాంటి చర్యల కు పాల్పడతారు. తప్పుదోవ పట్టించే సమాచారం స్వల్పమైనదే అయినా, తీవ్ర హానికారకం కాగలదు. కాబట్టి, మనం అత్యంత జాగరూకతతో మెలగాలి. ప్రజా రవాణా వినియోగం వైపు మళ్లాలని లేదా ఇంధనం పొదుపు చేయాలని ప్రధానమంత్రి చేసిన విజ్ఞప్తిని ఒక సలహాగా మాత్రమే మనం స్వీకరించాలి" అని సూచించారు.

చివరగా– దేశ పురోగమనం సమష్టి కృషితోనే సాధ్యమని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. "మనమంతా భుజం కలిపి స్వీయ రక్షణ మాత్రమేగాక విశ్వ సౌభ్రాత్ర స్ఫూర్తితో యావత్ ప్రపంచానికి చేయూతనివ్వగల దేశంగా భారత్‌ను రూపుదిద్దుదాం" అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగం ముగించారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ– దేశీయాకరణ, స్వావలంబనపై నిరంతర శ్రద్ధతో భారత రక్షణ సామర్థ్య బలోపేతానికి, సైనిక బలగాల ఆధునికీకరణకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. సంస్కరణలు, పెట్టుబడులు, ఆవిష్కరణలపై నిరంతరం దృష్టి సారించడం ద్వారా రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో

## ఏఎంసీఏ ప్రాజెక్టు

దేశ సన్నద్ధత, అంతర్జాతీయ ప్రాధాన్యం ఎంతగానో పెరిగాయని ఆయన పేర్కొన్నారు. రక్షణ రంగంలో ఇనుమడిస్తున్న భారత్ శక్తిసామర్థ్యాలకు, సాంకేతిక ప్రగతికి, స్వావలంబనకు 'ఆపరేషన్ సిందూర్' ప్రతిష్ఠాత్మక విజయం నిదర్శనమని ఆయన అభివర్ణించారు. నేడు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు దేశ రక్షణ సన్నద్ధతను బలోపేతం చేయడమేగాక ప్రాంతీయ ప్రగతికి దోహదం చేస్తాయని చెప్పారు.

ఈ సందర్భంగా "డిజైన్ ఇన్ ఆంధ్రప్రదేశ్, మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్, లీడ్ ఫ్రమ్ ఆంధ్రప్రదేశ్" అంటూ పరిశ్రమలకు, పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ దిశగా తమ ప్రభుత్వం అన్నివిధాలా సహాయసహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. "నవ్యావిష్కరణలు, మౌలిక సదుపాయాలు, పారిశ్రామికీకరణ అనే త్రివిధ శక్తిసామర్థ్యాలతో నవ్యాంధ్రప్రదేశ్ రూపుదిద్దుకుంటోంది. వికసిత భారత్ దిశగా దేశ ప్రస్థానానికి ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన నిలిచి సారథ్యం వహిస్తుంది" అని ఆయన ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్, రక్షణ రంగ ఉత్పత్తి విభాగం కార్యదర్శి శ్రీ సంజీవ్ కుమార్, ఆ శాఖలోని ఇతర ఉన్నతాధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.



# స్టెల్త్ అయిదో తరం యుద్ధ విమానం ప్రత్యేకత

## ఒక అద్భుతమైన సాంకేతిక సామర్థ్యం

**పుట్టపర్తిలో ఏఎంసిఏ ప్రాజెక్టు ద్వారా చేపట్టనున్న యుద్ధ విమాన ప్రాజెక్టు భారత్‌కు ఎంతో కీలకమైనది. ఈ ప్రాజెక్టు ద్వారా భారత్ స్టెల్త్ అయిదోతరం యుద్ధ విమానాలను రూపొందిస్తుంది. స్టెల్త్ నేడు ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన యుద్ధ విమానం. ఇది అమెరికా, చైనా, రష్యా వద్ద మాత్రమే ఉంది. వీటిని పలు దేశాలు కొనుగోలు చేసి ఉపయోగిస్తున్నాయి.**



స్టెల్త్ అంటే శత్రువు రాడార్‌కు కనిపించకుండా ఉండే విశేష సామర్థ్యం. అంతేకాదు ఇవి బహుముఖ యోధులు. శత్రువుల ప్రాంతంలోకి అనుమతి లేకుండా ప్రవేశించి వైమానిక దాడులు చేయడం, ఎలక్ట్రానిక్ యుద్ధం నిర్వహించడం, అవసరమైతే గాల్లో శత్రు విమానాలను కూల్చడం ఇవన్నీ ఒకే విమానం చేయగలదు. ఈ విమానాలు పదునైన కోణాల ఆకృతి, రాడార్ తరంగాలను గ్రహించే ప్రత్యేక పూత, లోపలే దాచిన ఆయుధాలు, ఇంజన్ వేడిని తగ్గించే వ్యవస్థ వంటి నాలుగు పద్ధతుల వల్ల శత్రుదేశపు రాడార్‌కు ఇవి కనిపించవు. ప్రపంచంలో ఇప్పుడు అమెరికా (ఎఫ్–22, ఎఫ్–35), రష్యా (సుఖోయ్ ఎస్‌యూ–57), చైనా (జే–20) మాత్రమే ఈ విమానాలు తయారుచేస్తున్నాయి. అమెరికా ఎఫ్ –35 ఒక్కో విమానం ధర దాదాపు 80 నుండి 110 మిలియన్ డాలర్లు. భారత్ గతంలో రష్యా నుండి సుఖోయ్–30 ఎంకేఐ, ఫ్రాన్స్ నుండి రఫేల్ విమానాలు కొనుగోలు చేసింది. కానీ ఇవి 4వ తరం విమానాలు మాత్రవే. 5వ తరం స్టెల్త్ విమానాలు ఏ దేశం అమ్మడానికి ముందుకు రాలేదు. మన రక్షణ రంగం బలోపేతం చేసేందుకు భారత్ స్వయంగా ఏఎంసిఏ (అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్) అభివృద్ధి చేపట్టింది. ఈ కార్యక్రమం డిఆర్‌డిఓ, హెచ్ఏఎల్ నేతృత్వంలో జరుగుతోంది. ఇప్పుడు పుట్టపర్తిలో రూ..15,803 కోట్లతో తయారీ కేంద్రానికి శంకుస్థాపన జరిగింది. 2034 నాటికి ఏఎంసీఏ భారత వాయుసేనలో చేరుతుందని అంచనా. 25 టన్నుల బరువుతో తయారుకానున్న ఈ యుద్ధ విమానంలో కృత్రిమమేధతో నడిపే ఎలక్ట్రానిక్ పైలట్, ఆయుధ వ్యవస్థలు ఉంటాయి. ఈ విమానాల తయారీ వల్ల భారత్‌కు మూడు పెద్దలాభాలు కలుగుతాయి. మొదట, చైనా జే – 20 ముందు వ్యూహాత్మక సమానత్వం చేకూరుతుంది. రెండవది, విదేశీ దిగుమతులపై ఆధారపడటంతగ్గి వేలకోట్లు ఆదా అవుతాయి. మూడవది, ఏరోస్పేస్ రంగంలో వేలాది ఉద్యోగాలు వస్తాయి. భారత్ రక్షణ సాంకేతికతలో స్వయంసమృద్ధి సాధిస్తుంది.




### స్టెల్త్ టెక్నాలజీ విశిష్టత

1. ఆకృతి : స్టెల్త్ విమానం బాడీ డిజైన్ చేసే తీరే భిన్నంగా ఉంటుంది. సాధారణ విమానం గుండ్రటి ముక్కు, వేలాడే ఇంజన్ పాడ్లు, నిటారైన తోకతో ఉంటుంది. ఇవన్నీ రాడార్ తరంగాలను నేరుగా వెనక్కి పంపే అద్దాల్లా పని చేస్తాయి. స్టెల్త్ విమానం మాత్రం పదునైన వజ్రపు ఆకృతితో, అన్ని ఉపరితలాలూ రాడార్ సిగ్నల్‌ను పక్కగా చెదిరేలా వంచబడి ఉంటాయి. ఏఎంసిఏ లోని సర్పెంటైన్ (వంకర) ఎయిర్ ఇన్‌టేక్ ఇం



దుకు అద్భుతమైన ఉదాహరణ. ఇంజన్ ఫ్యాన్ బ్లేడ్లు రాడార్‌కు నేరుగా కనిపించకుండా వంకర సొరంగంలో దాచబడతాయి.

## ఆర్ఏఎం (రాడార్ అబ్సార్వెంట్ మెటీరియల్స్)

కార్బన్, ఫెర్రైట్ రేణువులతో తయారైన ప్రత్యేక పెయింట్, కాంపోజిట్ మెటీరియల్ విమానం పైన పూస్తారు. ఈ పదార్థాలు రాడార్ విద్యుద యస్కాంత శక్తిని వెనక్కి పంపించకుండా తనలో నే వేడిగా మార్చి శోషి స్తాయి. 70 నుండి 80 శాతం రాడార్ శక్తి ఇలా నిర్మూలించబడుతుంది. ఎఫ్-117 నైట్‌హాక్ విమానం ఇదే పద్ధతి ద్వారా 1991 గల్ఫ్ యుద్ధంలో శత్రు రాడార్లకు చిక్కకుండా దాదాపు అదృశ్యంగా ఉంది.

## అంతర్గత ఆయుధ బేలు

సాధారణ విమానం రెక్కల కింద క్షిపణులు, బాంబులు అమరుస్తారు. ఇవి అతిపెద్ద రాడార్ రిఫ్లెక్టర్లు. ఒక్కో క్షిపణి విమానం రాడార్ క్రాస్ సెక్షన్‌ను పది రెట్లు పెంచగలదు. స్టెల్త్ విమానం అన్ని ఆయుధాలూ శరీరంలోపల దాచుకుంటుంది. దాడి చేసే క్షణంలో మాత్రమే బేల్ తలుపు కొన్ని సెకన్లు తెరుచుకుని క్షిపణి వదుల ుతుంది. ఆ సమయంలో మాత్రమే రాడార్‌కు కొంచెం కనిపిస్తుంది.

## ఉష్ణ నిర్వహణ

రాడార్ మాత్రమే కాదు. ఆధునిక క్షిపణులు ఇంజన్ వేడిని ఇన్‌ఫ్రారెడ్ సెన్సర్ల ద్వారా గుర్తిస్తాయి. స్టెల్త్ విమానాలు ఇంజన్ నాజిల్ నుండి వెలువ డే 1600 డిగ్రీల సెంటీగ్రేడ్ వేడి గాలిని చల్లటి వాతావరణ గాలితో కలిపి మిక్సింగ్ డక్ట్ ద్వారా 400 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే తక్కువకు తగ్గిస్తాయి. నాజిల్ ఆకృతి కూడా వేడిని ఒక దిశలో కాకుండా విస్తరింప జేసేలా చదునుగా ఉంటుంది.

## ఎలక్ట్రానిక్ నిశ్శబ్దం

సాధారణ రాడార్ బలమైన పల్స్ పంపుతుంది. శత్రువు దాన్ని పట్టుకుని "అక్కడ విమానం ఉంది" అని తెలుసుకుంటాడు. స్టెల్త్ విమానంలో లో ప్రాబబిలిటీ ఎఫ్ ఇంటర్‌సెప్ట్ రాడార్ ఉంటుంది. ఇది సిగ్నల్‌ను చాలా బలహీనంగా, వేర్వేరు ఫ్రీక్వెన్సీలలో చెల్లాచెదురుగా పంపుతుంది. శత్రువు దాన్ని నేపథ్య శబ్దం నుండి వేరు చేయలేడు. యుద్ధం మొదలయ్యే వరకు విమానం పూర్తి రేడియో నిశ్శబ్దం పాటిస్తుంది.

ఈ అయిదు పద్ధతులు ఒకేసారి పని చేస్తాయి. ఒక్కో పద్ధతి మాత్రమే ఉ ంటే ప్రభావం తక్కువ. అన్నీ కలిసినప్పుడే నిజమైన స్టెల్త్ సాధ్యమవుతుంది. ఎఎంసీఏ ఈ అన్ని అంశాలనూ స్వదేశీయంగా అభివృద్ధి చేయడమే భారత్‌కు అతి పెద్ద సాంకేతిక సవాలు.





# విశాఖలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం




ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన ‘దక్షిణ కోస్తా రైల్వే జోన్ జూన్ 1న లాంఛనంగా కార్యకలాపాలు ప్రారంభించింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీ మేరకు, ఈ దేశపు 18వ రైల్వే జోన్‌ను అధికారికంగా ఏర్పాటు చేస్తూ 2026 మే 4న కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. విశాఖపట్నంలోని ముడసలోవలో 52 ఎకరాల సువిశాల స్థలంలో రూ. 183 కోట్లతో దీని ప్రధాన కార్యాలయం నిర్మితమవుతోంది. తక్షణ అవసరాల కోసం సిరిపురంలోని ‘దిడెక’ భవనంలో తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కొత్తజోన్ పరిధిలో విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, కొత్తగా ఏర్పడిన విశాఖపట్నం అనే నాలుగు ప్రధానడివిజన్లు పనిచేస్తాయి. శ్రీ సత్యసాయి జిల్లా మినహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా, అలాగే తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు సరిహద్దు ప్రాంతాలకు జోన్ సేవలు విస్తరిస్తాయి.

## నెట్‌వర్క్ - ఆర్థిక ప్రయోజనాలు

ఈ నూతన రైల్వే జోన్ పరిధిలో 3,532 రూట్ కిలోమీటర్ల రైల్వే నెట్‌వర్క్, 385 స్టేషన్లు ఉన్నాయి. డబుల్, ట్రిపుల్ లైన్లతో కలుపుకుంటే మొత్తం ట్రాక్ పొడవు 6,454 కిలోమీటర్లు. జోన్ పరిధిలోని డివిజన్లలో సుమారు 62 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, ప్రధాన కార్యాలయంలో 128 మంది అధికారులు, 1,100 మంది సిబ్బంది సేవలందిస్తారు. ప్రతి ఏటా సుమారు 100 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా, ప్రయాణికుల సేవల ద్వారా ఏకంగా రూ.15,500 కోట్ల భారీ ఆదాయం సమకూరుతుందని అంచనా. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం వంటి కీలక ఓడరేవులను ఈ జోన్ అనుసంధానించడం వల్ల సరుకు రవాణా సులభతరమై పారిశ్రామికాభివృద్ధి అనూహ్యంగా పుంజుకుంటుంది. తద్వారా స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

## ముగిసిన 133 ఏళ్ల వాల్తేరు శకం

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో భారతీయ రైల్వేలో 133 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక ‘వాల్తేరు’ డివిజన్ శకం ముగిసింది. మే 31 అర్ధరాత్రితో రైల్వే మ్యాప్ నుంచి వాల్తేరు పేరు కనుమరుగై, దాని స్థానంలో విశాఖపట్నం డివిజన్ ఆవిర్భవించింది. పాత వాల్తేరును విభజించి విశాఖపట్నం, రాయగడ (ఈస్ట్ కోస్ట్ రైల్వే) డివిజన్లుగా మార్చారు. విశాఖ డివిజన్‌కు తొలి డీఆర్ఎంగా లలిత్ బోహ్రా బాధ్యతలు చేపట్టారు. 1893లో ప్రారంభమైన వాల్తేరు, కేకే లైన్ ద్వారా బైలడిల్లా ఇనుప ఖనిజం రవాణాలో సృష్టించిన రికార్డులు చరిత్రాత్మకం. అయితే, బొర్రా గుహలు, అరకు లోయ వంటి ప్రకృతి రమణీయ మార్గంలో పర్యాటకులకు విస్టాడోమ్ కోచ్‌ల ద్వారా అద్భుత అనుభూతులు పంచిన వాల్తేరు మార్గంలో ఎక్కువభాగం ఇప్పుడు విభజన కారణంగా రాయగడ డివిజన్‌కు వెళ్లిపోతోంది.

## వేగవంతమైన నిర్ణయాలు, భవిష్యత్ ప్రాజెక్టులు

కొత్త జోన్ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే పరిపాలన, నిర్ణయాల ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. కేంద్ర ప్రభుత్వం ఏపీకి రూ. 10,134 కోట్ల రైల్వే బడ్జెట్‌ను కేటాయించగా, సుమారు రూ. 1,06,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు రాష్ట్రంలో శరవేగంగా సాగుతున్నాయి. ‘అమృత్ భారత్’ పథకం కింద విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, నెల్లూరు సహా 74 స్టేషన్లను కార్పొరేట్ లుక్‌తో, అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నారు. జోన్ పరిధిలో 100% విద్యుదీకరణ, డబ్లింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. ఇప్పటికే భద్రతకోసం 832 ఫ్లైఓవర్లు/అండర్ పాస్‌లు నిర్మించగా, మరో 299 పనులు పురోగతిలో ఉన్నాయి. మొత్తంగా ఈ జోన్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఒక ప్రధాన చోదక శక్తిగా మారనుంది.

## విజయవాడ జోన్‌లోకి మధిర

తెలంగాణ ఖమ్మం జిల్లాలోని మధిర రైల్వే స్టేషన్ జూన్ 1 నుంచి అధికారికంగా దక్షిణ మధ్య రైల్వే పరిధి నుంచి విడిపోయి దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి చేరింది. కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ అమలులో భాగంగా ఈ మార్పు చోటుచేసుకుంది. సికింద్రాబాద్ – విజయవాడ డివిజన్ల సరిహద్దులోని మధిర మండలం బయ్యారం గ్రామం వద్ద 525వ కిలోమీటర్ వద్ద “దక్షి

# రైల్వే జోన్ ప్రధాని మోదీ ఇచ్చిన కానుక

## ◈ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



ఆంధ్రప్రదేశ్ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష అయిన దక్షిణ తీర రైల్వే జోన్ (సౌత్ కోస్ట్ రైల్వే) విశాఖపట్నం కేంద్రంగా కార్యరూపం దాల్చడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన అత్యంత విలువైన కానుకల్లో విశాఖ రైల్వే జోన్ ఒకటి. రైల్వే జోన్ ప్రారంభించినందుకు భాజపా జాతీయ నాయత్వానికి కృతజ్ఞతలు. రాష్ట్ర విభజన అనంతరం ప్రజల్లో నెలకొన్న ప్రధాన డిమాండ్లలో రైల్వే జోన్ ఒకట. ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత ప్రధాని మోదీ ప్రభుత్వానిదే. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడిన ఈ జోన్ లో విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు ఉండడంద్వారా పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుంది. దేశంలోనే కీలక పోర్టు నగరంగా ఉన్న విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు కావడం వల్ల పోర్ట్ కనెక్టివిటీ, పారిశ్రామిక సరుకు రవాణా, ఎగుమతి-దిగుమతి కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుంది. విశాఖ ఉక్కు పరిశ్రమ, గంగవరం పోర్టు, పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కూడా ఇది బలమైన మద్దతుగా నిలుస్తుంది. ఇప్పటి వరకు ఇతర రైల్వే జోన్ల పరిధిలో ఉండడం వల్ల అనేక నిర్ణయాలు ఆలస్యమయ్యేవి. ఇప్పుడు స్థానిక అవసరాలకు అనుగుణంగా కొత్త రైళ్లు, రైల్వే ప్రాజెక్టులు, స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగే అవకాశం ఉంది. రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం, అనుబంధ విభాగాలు, నిర్వహణ కేంద్రాల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. సాంకేతిక, పరిపాలనా, కాంట్రాక్ట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి వంటి ప్రధాన రైల్వే స్టేషన్లలో ఆధునిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం లభించనుంది. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయి. డిజిటల్ సేవలు, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రయాణికుల సౌకర్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉంది. దక్షిణ తీర రైల్వే జోన్ పరిధిలో కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్ పనులు, సరుకు రవాణా కారిడార్లు, హైస్పీడ్ కనెక్టివిటీ ప్రాజెక్టులు చేపట్టేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ జోన్ ఉత్తరాంధ్రతో పాటు మొత్తం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలక ఇంజిన్‌గా మారనుంది. విశాఖ రైల్వేజోన్ కోసం భారతీయ జనతా పార్టీ ఎన్నో ఏళ్లుగా ప్రయత్నాలు చేసింది. నేను యువమోర్చా నాయకుడిగా ఉన్న సమయం నుంచి పలుమార్లు బీజేపీ రాష్ట్ర నాయకుల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లా. రాష్ట్ర విభజన అనివార్యమైన సందర్భంలో ఆంధ్ర రాష్ట్రానికి న్యాయంగా రావలసిన నిధులు, హక్కులు, పోలవరం ప్రాజెక్టు, రైల్వేజోన్ తదితర వంద అవసరాల కోసం భారతీయ జనతా పార్టీ అప్పటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. ఆ తర్వాత వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వ దృష్టికి పలుమార్లు రైల్వే జోన్ విషయం తీసుకెళ్లి చర్చకు పెట్టాం. విశాఖ ఎంపీగా హరిబాబు పలుమార్లు కేంద్రానికి విన్నవించారు. ఉమ్మడి రాష్ట్రంలో బండారు దత్తాత్రేయ అప్పటి కేంద్ర మంత్రి సురేష్ ప్రభును కలిశారు. జోన్ ప్రకటించాక త్వరగా చర్యలు తీసుకునేలా రాజ్యసభ మాజీ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు పలుమార్లు ప్రయత్నాలు చేశారు. విశాఖ రైల్వే జోన్ సాధనలో బీజేపీ చేసినంతటి కృషి ఎవరూ చేయలేదు.

ణ కోస్తా రైల్వేకు స్వాగతం” బోర్డును రైల్వే అధికారులు ఏర్పాటు చేయడం ద్వారా కొత్త జోన్ సరిహద్దులను స్పష్టంగా గుర్తించారు.
ఆంధ్రప్రదేశ్‌లోని కొండపల్లి నుంచి తెలంగాణ రాష్ట్రంలోని మధిర సమీపంలో ఉన్న బయ్యారం గ్రామం వరకు సుమారు 46 కిలోమీటర్ల మేర ఉన్న రైల్వే మార్గం, ఆ పరిధిలోని స్టేషన్లు ఇకపై దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఆధ్వర్యంలో కొనసాగనున్నాయి. ఈ మార్పుతో 60 సంవత్సరాల పాటు సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ఉన్న మధిర రైల్వే స్టేషన్ ఇకనుండి పరిపాలనా పరంగా విజయవాడ డివిజన్‌తో అనుసంధానమైంది. రైల్వే నిపుణుల అభిప్రాయం ప్రకారం, భౌగోళికంగా విజయవాడకు సమీపంగా ఉండే మధిరకు ఈ మార్పు వల్ల పరిపాలనా నిర్ణయాలు వేగవంతం కావడంతో పాటు అభివృద్ధి పనులు త్వరితగతిన జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

# విజయవాడలో 'డప్పుల భారత్' జైత్రయాత్ర

## ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రదర్శన



- అంబేడ్కర్ ఆశించిన అసమానతల్లేని సమాజ స్థాపనే బీజేపీ లక్ష్యం
- దళిత సంస్కృతి వైభవాన్ని చాటుతూ విజయవాడ బందర్ రోడ్డులో రెండు కిలోమీటర్ల మేర డప్పు కళాకారుల చారిత్రాత్మక ప్రదర్శన
- బాబాసాహెబ్ 135వ జయంతి ముగింపు వేడుకల్లో కదం తొక్కిన 2,000 మంది కళాకారులు, బీజేపీ శ్రేణులు
- 40 ఏళ్లు దాటిన డప్పు కళాకారు లందరికీ పెన్షన్లు, గుర్తింపులు ఇవ్వాలి - బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- డప్పు కేవలం వినోదం కాదు.. గ్రామీణ భావోద్వేగాలను ఏకం చేసే మహా సామాజిక శక్తి - మంత్రి వై. సత్యకుమార్ యాదవ్
- రాష్ట్రంలోని 17 వేల గ్రామాల్లో చాటింపు పోస్టులను, దేవాలయాల్లో డప్పు శిక్షకుల ఉద్యోగాలను భర్తీ చేయాలి - పనతల సురేష్

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆశించిన అసమానతల్లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ సరికొత్త సామాజిక చైతన్య అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. బాబాసాహెబ్ 135వ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భాన్ని పురస్కరించుకుని, భాజపా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో చారిత్రాత్మకమైన "డప్పుల భారత్" ప్రదర్శన అత్యంత వైభవంగా నిర్వహించింది. "దళితుల ఆత్మగౌరవ గుండెచప్పుడు" అనే ప్రధాన నినాదంతో సాగిన ఈ భారీప్రదర్శన, దళిత సంస్కృతి, సాంప్రదాయ కళల వైభవాన్ని నలుదిక్కులా చాటిచెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి తరలివచ్చిన సుమారు 2,000 మంది డప్పు కళాకారులు ఏకకాలంలో డప్పు వాయిస్తూ సృష్టించిన కోలాహలం విజయవాడ వీధుల్లో అసాధారణమైన చారిత్రాత్మక దృశ్యాన్ని ఆవిష్కరించింది.

### కన్నులపండువగా సాగిన ప్రదర్శన

నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం






నుండి ప్రారంభమైన ఈ మహా ప్రదర్శన, ఎంజీ రోడ్డు మీదుగా స్వరాజ్య మైదానంలోని అంబేద్కర్ స్మృతివనం వరకు సాగింది. రంగురంగుల ఫ్లెక్సీలు, తోరణాలతో అలంకరించిన బందర్ రోడ్డు అంతటా డప్పు మోతలు, అంబేద్కర్ స్మరణ నినాదాలు మారుమోగాయి. ఒక ప్రత్యేక ట్రాలీపై ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ భారీ విగ్రహం ఈ ఊరేగింపులో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ అపురూప దృశ్యాన్ని తిలకించడానికి రోడ్డుకు ఇరువైపులా వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. కేవలం పురుష కళాకారులే కాకుండా, మహిళా కళాకారులు సైతం ఈ ప్రదర్శనలో విశేషంగా ఆకట్టుకున్నారు. వారు ప్రదర్శించిన సాహసోపేతమైన పిరమిడ్ విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. ఎంతోమంది మహిళలు సాంప్రదాయబద్ధంగా తలపై కుచ్చులపాగాలు ధరించి నడుస్తూ డా॥బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. బాణసంచా వెలుగులు, డప్పు వాయిద్యాల మేళతాళాల మధ్య సాగిన ఈ ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, వైద్య ఆరోగ్య శాఖమంత్రి వై. సత్యకుమార్ యాదవ్,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ తదితర ముఖ్య నేతలు అగ్రభాగాన నిలిచి నడిచారు. కళాకారుల ఉత్సాహాన్ని చూసి భాజపా నేతలు సైతం వారితో కదంకలిపి, డప్పు దరువులకు అనుగుణంగా నృత్యం చేయడం విశేషం. అనంతరం అంబేద్కర్ విగ్రహం సాక్షిగా బాబాసాహెబ్‌కు పుష్పాంజలి ఘటించడంతో ఈ చారిత్రాత్మక వేడుక ముగిసింది.

## డప్పుల ప్రదర్శన



### అసమానతల్లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ ఆశయం: పీవీఎన్ మాధవ్

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ, ఈ ప్రదర్శన కేవలం ఒక ఉత్సవ ముగింపు మాత్రమే కాదని, దళితుల హక్కులు, గుర్తింపు కోసం ప్రారంభమైన ఒక నూతన అధ్యాయానికి నాంది అని స్పష్టం చేశారు. “అంబేద్కర్ ఏ కులానికీ వ్యతిరేకం కాదు, కానీ కొందరు స్వార్థపరులు తమ రాజకీయ లబ్ధికోసం ఆయనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. బాబాసాహెబ్ తన జీవితంలో ఎన్నడూ ఏ కులాన్ని విమర్శించలేదు. సమాజంలో అసమానతలు తొలగిపోవాలని, అందరికీ సమాన అవకాశాలు దక్కాలని ఆయన అహర్నిశలూ శ్రమించారు” అని కొనియాడారు. చదువు మాత్రమే మనుషుల బతుకులను మారుస్తుందని అంబేద్కర్ బలంగా విశ్వసించారని, ఆయన కొలంబియా, ఆక్స్‌ఫర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల నుండి రెండు పిహెచ్‌డిలు పొందడమే కాకుండా, జీవితకాలంలో లక్షకు పైగా పుస్తకాలు

చదివిన మహోన్నత మేధావి అని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ సైతం అంబేద్కర్ మేధస్సు ముందు తనతో పాటు నాటి రాజాజీ, మిగతా నాయకుల మేధాసంపత్తి అంతా కలిపినా సరితూగదని ఒప్పుకున్న విషయాన్ని మాధవ్ ప్రస్తావించారు.

### కళాకారుల సంక్షేమం కోసం కీలక డిమాండ్లు

నాగరికత చరిత్రలో తొలి సంగీత వాయిద్యమైన డప్పునకు, దానిని నమ్ముకున్న కళాకారులకు సమాజంలో సరైన గుర్తింపు, గౌరవం దక్కాలనే ఆశయంతోనే ఈ కార్యక్రమాన్ని తలపెట్టామని శ్రీమాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా డప్పు కళాకారుల సంక్షేమం కోసం ఆయన ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచారు: 40 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి డప్పు కళాకారునికి తక్షణమే ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసి, గౌరవప్రదమైన నెలవారీ పెన్షన్ అందించాలి. కళాకారులందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, వారి పిల్లలకు ఉచిత నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు, ఇళ్ల పట్టాలు కేటాయించాలి. గ్రామాల్లో దండోరా వేసే కళాకారులకు ఇప్పటివరకు సరైన గుర్తింపు లేదని, ఈ లోటును తీర్చడానికి ప్రతి గ్రామ పంచాయతీలో ఒక డప్పు కళాకారుడికి శాశ్వత ప్రభుత్వ పోస్టు కేటాయించాలి. హిందూ దేవాలయాల ఉత్సవాల్లో సన్నాయి, డోలు వాయిద్యాలతోపాటు డప్పును కూడా తప్పనిసరి వాయిద్యంగా చేర్చుతూ ప్రభుత్వం తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలి. తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారికి మేల్కొలుపు సేవలుచెప్పే సాంప్రదాయం దళిత, బలహీన వర్గాలదేనని ఆయన గుర్తుచేశారు. మందకృష్ణ మాదిగ, గడ్డం సమ్మయ్య వంటి మహనీయులకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 'పద్మశ్రీ' అవార్డులు ఇచ్చి గౌరవించడం, దళిత కళాకారులందరికీ దక్కిన గౌరవంగా తాము భావిస్తున్నామని, డప్పు కళాకారులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు భాజపా ప్రతి ఊరూ తిరుగుతూ వారికి అండగా నిలుస్తుందని మాధవ్ హామీ ఇచ్చారు.



## డప్పుల ప్రదర్శన



### డప్పు కేవలం వినోదం కాదు.. ఒక సామాజిక శక్తి: మంత్రి సత్యకుమార్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ వై. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, డప్పు వాయించడం అనేది కేవలం ఒక వినోదమో, లేక సంగీతమో కాదని, అది గ్రామీణ ప్రజల హృదయాలను, భావోద్వేగాలను ఒకే తాటిపై నిలిపే అద్భుతమైన సామాజిక శక్తి అని అభివర్ణించారు. శుభకార్యాలైనా, ఊరేగింపులైనా, సామాజిక ఉద్యమాలైనా డప్పు కళాకారులు ముందు వరుసలో నిలిస్తేనే ఆ కార్యక్రమాలకు పూర్ణత్వం వస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి లబ్ధిదారునికి చేరాలంటే డప్పు కళాకారుల పాత్ర ఎంతో కీలకమని, వారి ద్వారానే ఈ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. గత దశాబ్దాలుగా అంబేద్కర్‌కు దక్కాల్సిన అసలైన గౌరవాన్ని గత పాలకులందరూ అందించలేదని, కానీ ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చాక బాబాసాహెబ్ జన్మించిన, చదువుకున్న, నివసించిన, మరణించిన ఐదు ముఖ్యమైన ప్రాంతాలను "పంచ తీర్థాలు"గా అద్భుతంగా

అభివృద్ధి చేసి అంబేద్కర్‌కు నిజమైన నివాళి అర్పించారని మంత్రి కొనియాడారు. ఇదే సమయంలో 2019-24 మధ్య కాలంలో పాలించిన గత ప్రభుత్వం "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం" నుండి అంబేద్కర్ పేరును తొలగించడం దళితులకు చేసిన క్షమించరాని అన్యాయమని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దళిత, బలహీన వర్గాల సంక్షేమానికి పూర్తి కట్టుబడి ఉందని, డప్పు కళాకారుల న్యాయమైన డిమాండ్లను తాను స్వయంగా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు.

### 17 వేల గ్రామాల్లో ఉద్యోగాల భర్తీ చేపట్టాలి: పనతల సురేష్

ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ, ప్రతి వ్యక్తికీ చేరవేయడమే ఈ ముగింపు ఉత్సవాల ప్రధాన లక్ష్యమని వివరించారు. గత ఏప్రిల్ 14వ తేదీన విజయనగరం జిల్లాలో ప్రారంభమైన ఈ చైతన్య యాత్ర రాష్ట్రవ్యాప్తంగా హిందూపురం వరకు అన్ని జిల్లాల్లో సుమారు 35 రోజుల పాటు విజయవంతంగా సాగిందని, విజయవాడలో జరిగిన ఈ "డప్పుల భారత్" ప్రదర్శన వాటన్నింటికీ ఒక మకుటాయమానమైన ముగింపు అని హర్షం



వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 17 వేల గ్రామాల్లో ఖాళీగా ఉన్న దాటింపు పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అలాగే దేవాలయాలు, లలిత కళా

## డప్పుల ప్రదర్శన

అకాడమీలు, కళాశాలల్లో దప్పు కళాకారులకు ప్రత్యేక శిక్షకుల ఉద్యోగాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు.

### తరలివచ్చిన ప్రముఖులు, నేతలు

దళిత ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో తెలుగు, సంస్కృతి బోర్డు అధ్యక్షుడు ఆర్.డి. విల్సన్, మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, కృష్ణా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సర్వసిద్ధి రాజు, భాజపా ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, భాజపా ఉపాధ్యక్షురాలు నిర్మల కిషోర్, గారపాటి సీతారామాంజనేయ చౌదరి, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి తదితర ముఖ్య నేతలు, వివిధ జిల్లాల ప్రతినిధులు, వేలాది మంది కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. విజయవాడ నగరంలో జరిగిన ఈ ప్రదర్శన దళిత సంస్కృతికి కొత్త ఉత్తేజాన్ని ఇవ్వడమే కాకుండా, రాబోయే రోజుల్లో వారి హక్కుల సాధనకు ఒక బలమైన పునాదిగా నిలిచింది.





# జాతీయ స్ఫూర్తి కేంద్రాలుగా అల్లూరి పవిత్ర స్థలాలు




- **రాజేంద్రపాలెం, మంప, కేడీ పేటల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు**
- **పాండ్రంగిలో విప్లవకారుల పార్కు, భరతమాత ఆలయ నిర్మాణం**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్**

మన్యం వీరుడు, అజేయ స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు వీరమరణం పొందిన పవిత్ర స్థలాలను జాతీయ స్థాయి స్ఫూర్తి కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు విస్తృత ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పీవీఎన్ మాధవ్ ప్రకటించారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని, ఆయన బలిదానం చేసిన రాజేంద్రపాలెంలో ఏర్పాటుచేసిన సభలో మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆ దైవాంశ సంభూతుడి పవిత్ర ప్రదేశాలు దశాబ్దాలపాటు ఎదుర్కొన్న ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు.

## చరిత్రలో రక్తపు సిరా.. పాలకుల నిర్లక్ష్యం

“1924 మే 7వ తేదీన మంపలో అల్లూరి సీతారామరాజును బ్రిటిష్ బలగాలు బంధించాయి. అనంతరం ఆయనను మంచానికి కట్టేసి రాజేంద్రపాలెంలోని ఓ చింతచెట్టు వద్దకు తీసుకువచ్చారు. ఆ సమయంలో అక్కడ మేజర్ గుడాల్ నాయకత్వంలోని అస్సాం రైఫిల్స్ దళాలు మోహరించి ఉన్నాయి. అల్లూరిని విశాఖపట్నం జైలుకు తరలించాలని అప్పటి కలెక్టర్ రూథర్‌ఫర్డ్ ఆదేశించి నప్పటికీ, మార్గమధ్యంలో రాజు మద్దతుదారులు తమపై దాడి చేస్తారనే భయంతో బ్రిటిష్ సైనికులు అత్యంత కిరాతకంగా ప్రవర్తించారు. ఆ మహావీరుడిని ఇక్కడి చింతచెట్టుకు కట్టేసి ఏడు రౌండ్లు కాల్చి దారుణంగా హత్య చేశారు. అనంతరం హిందూ సంప్రదాయాలకు విరుద్ధంగా, ఎవరికీ తెలియకుండా అర్ధరాత్రి వేళ కేడీ పేట (కృష్ణదేవిపేట) సమీపం





లోని తాండవ నది ఒడ్డున దహన సంస్కారాలు నిర్వహించారు," అని మాధవ్ నాటి విషాదకర ఘట్టాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ పవిత్ర స్థలాలను పంజాబ్‌లోని జలియన్ వాలాబాగ్, యూపీలోని చంద్రశేఖర్ ఆజాద్ పార్కుల తరహాలో గొప్ప జాతీయ స్ఫూర్తి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలన్నారు. దశాబ్దాల తరబడి ఈ స్మారక స్థలాలు పాలకుల పక్షపాతానికి గురయ్యాయని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. 1964లో అల్లూరి వారసుల్లో ఒకరైన రామచంద్రరాజు తొమ్మిది ఎకరాల భూమిని కొనుగోలు చేసి 1967లో ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించారని, కానీ సరైన నిర్వహణ లేక అది శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. అల్లూరిని బంధించిన చారిత్రాత్మక చింతచెట్టును నరికేయడం, ఆ పవిత్రప్రాంతాన్ని కొందరు స్థానికులు మద్యం సేవించే ప్రదేశాలుగా మార్చేయడం జాతికే అవమానకరమన్నారు. 2010లో ఒక ప్రముఖ దినపత్రిక కథనం ద్వారా అల్లూరి విగ్రహం ముక్కు విరిగిపోయి ఉన్న దుస్థితి వెలుగులోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు.



### బీజేవైఎం చొరవ.. నిధుల సమీకరణ

ఈ క్షేత్రాల దుస్థితిని గమనించిన భారతీయ జనతా యువమోర్చా వాటి గత వైభవాన్ని తిరిగి తీసుకువస్తామని దృఢ సంకల్పం పూనిందన్నారు. 2012 మే 7న అప్పటి బీజేపీ నేత (ప్రస్తుత కేంద్ర మంత్రి) కిషన్ రెడ్డి స్థానిక కమ్యూనిస్ట్ నేతల సహాయ నిరాకరణను సైతం లెక్కచేయకుండా ఇక్కడ సభ నిర్వహించారని మాధవ్ తెలిపారు. అభివృద్ధి పనుల నిధుల సమీకరణలో భాగంగా, రాజ్యసభ సభ్యులు సుబ్బరామిరెడ్డి రూ. 10 లక్షలు విరాళంగా అందించారన్నారు. 2014 ఎన్నికల అనంతరం అప్పటి ఏపీ రాజ్యసభ ఎంపీ సురేష్ ప్రభును రూ. 5 కోట్లు కేటాయించాలని కోరగా, ఆయన తొలి విడతగా రూ. కోటి విడుదల చేశారని స్పష్టం చేశారు. ఆ నిధులతో ఈ ప్రాంతాన్ని చదును చేసి, ప్రహరీ గోడ నిర్మించామని, మరో రూ. 50 లక్షలతో మంపలో కొలను, బ్రిడ్జి, వేదిక నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. కాగా, అప్పటి తొమ్మిది ఎకరాల భూమిలో ఆక్రమణలు

పోను ఇప్పుడు ఐదు ఎకరాలు మాత్రమే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రధాని మోడీ భీమవరంలో 35 అడుగుల అల్లూరి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని ఆయన ప్రశంసించారు.



### వెలుగులోకి అజ్ఞాత వీరుల చరిత్ర

రంప విప్ల వంలో పాల్గొని బ్రిటిష్ ఉరికంబాలకు బలైన అజ్ఞాత వీరుల చరిత్రను వెలుగులోకి తీసుకు రావాలని మాధవ్ పిలుపునిచ్చారు. ఈ విప్ల వంలో 24 మందిని అండమాన్ లోని సెల్యు లార్ జైలుకు తరలించి యావజ్జీవ కారాగార శిక్ష విధించారని, మరో 236 మంది జైలు శిక్షలు అనుభవించారని ఆర్టీఐ ద్వారా తాము సమాచారం సేకరించామని తెలిపారు. అండ మాన్ నుంచి తిరిగి వచ్చిన గాం మల్లుదొర 1952లో తొలి ఎన్నికల్లో పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారని, ఆయన సోదరుడు గాం గంటం దొర ఎన్కౌంటర్లో అమరులయ్యారని గుర్తుచేస్తూ.. వీరందరి విగ్రహాలను సైతం ఇక్కడ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

### పాండ్రంగి, రాజేంద్రపాలెం అభివృద్ధికి బృహత్తర ప్రణాళికలు

రాబోయే అల్లూరి జయంతి (జూలై 4) నాటికి ఆయన జన్మస్థలమైన పాండ్రంగిలో 'భారత మాత' ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు మాధవ్ వెల్లడించారు. అలాగే పాండ్రంగిలో 23 మంది జాతీయ విప్లవకారుల (భగత్ సింగ్, ఆజాద్, బిస్మిల్ తదితరులు) విగ్రహాలతో ఒక బృహత్తర విప్లవ వీరుల పార్కును నిర్మిస్తామని, దాని మధ్యలో అల్లూరి విగ్రహం ఉంటుందని తెలిపారు.

రాజేంద్రపాలెం క్షేత్రంలో జలియన్ వాలాబాగ్ తరహా సెట్టింగ్, పచ్చదనం, సమా వేశ మందిరం నిర్మాణానికి సుమారు రూ. 2 కోట్లు అవసరమవుతాయని, ఈ నిధుల కోసం కేంద్రమంత్రి శ్రీ శ్రీనివాస వర్మ తదితరుల ను అభ్యర్థించామని, సిఎం రమేష్ లాంటి వారి సహాయం తీసుకుంటామని తెలిపారు. అల్లూరి జయంతి, వర్ధంతులను అధికారి కంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా, అధికారులు కేవలం కేడీ పేట వరకు వచ్చి నామమాత్రంగా నివాళులు అర్పించి వెళ్లిపోతున్నారని, విధిగా రాజేంద్ర పాలెం, మంప ప్రాంతాలకు కూడా రావాలని మాధవ్ డిమాండ్ చేశారు. భోగాపురం విమా నాశ్రయానికి అల్లూరి పేరు పెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు భారతమాత ఆలయం వద్ద పండుగలు (పరస) చేసుకోవడం ద్వారా ఈ ప్రాంతాలను సజీవంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు సురేంద్ర మోహన్, స్వప్న కుమారి, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల అధ్యక్షులు పరశురామ రాజు, ద్వారపరెడ్డి పరమే శ్వరరావు, బీజేపీ ఎం నేతలు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యుత్ మిగులు దేశంగా భారత్



◉ **మోదీ పాలనలో విద్యుత్ రంగంలో గణనీయమైన పురోగతి**

◉ **కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనలో దేశాన్ని విద్యుత్ కొరత నుంచి విద్యుత్ మిగులు దేశంగా మార్చిందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ, నూతన పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి అన్నారు. తిరుపతిలోని గ్రాండ్‌రిడ్జ్ హోటల్‌లో జూన్ 9న నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. 2014కు ముందు దేశంలో విద్యుత్ కొరత తీవ్రంగా ఉండేదని, గరిష్ట విద్యుత్ డిమాండ్ 123 గిగావాట్లు ఉన్న సమయంలో అనేక ప్రాంతాలు విద్యుత్ కోతలను ఎదుర్కొన్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం దేశ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 538 గిగావాట్లకు చేరుకుందని, ఈ ఏడాది మే 23న నమోదైన 280 గిగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించగలిగామని తెలిపారు. మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 33 శాతం పునరుత్పాదక ఇంధన వనరుల నుంచే వస్తోందని వెల్లడించారు. ప్రపంచంతో పోటీపడే పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ ప్రపంచ స్థాయిలో ముందంజలో ఉందని ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. ప్రస్తుతం 290 గిగావాట్ల స్థాపిత సామర్థ్యంతో...భారత్ అమెరికాను అధిగమించిందని, సౌరశక్తి ఉత్పత్తిలో ప్రపంచంలో మూడో స్థానంలో, పవనశక్తి ఉత్పత్తిలో నాలుగో స్థానంలో నిలిచిందని తెలిపారు. గత 12 సంవత్సరాల్లో దేశ ఆర్థిక వ్యవస్థ బలపేతం కావడంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా జరిగిందని ఆయన అన్నారు. గత 11 సంవత్సరాల్లో 60 వేల కిలోమీటర్లకు పైగా కొత్త రహదారులు, హైస్పీడ్ కారిడార్లు నిర్మించామని తెలిపారు. సెమీకండక్టర్ల కార్యక్రమం ద్వారా రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, ఎలక్ట్రానిక్స్ తయారీ 28 రెట్లు పెరిగిందని చెప్పారు. మొబైల్ ఫోన్ ఎగుమతులు 163 రెట్లు పెరిగి దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నాయని వివరించారు.

### పేదరిక నిర్మూలన

దేశంలో పేదరిక నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఫలితాలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు అధ్యయనాల ప్రకారం 2013–14లో 29.17 శాతంగా ఉన్న బహుముఖి పేదరికం ప్రస్తుతం 11.28 శాతానికి తగ్గిందని తెలిపారు. దీంతో 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికంనుంచి బయటపడ్డారని చెప్పారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యసాధనలో ప్రతిరాష్ట్ర అభివృద్ధి కీలకమని కేంద్ర మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజె క్టు, విశాఖ స్టీల్ ప్లాంట్, దక్షిణ తీర రైల్వే జోన్ వంటి ప్రాజెక్టులకు కేంద్ర సహాయం అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను ఆయన అభినందించారు.

**విశాఖ మృతులకు నివాళి:** అంతకుముందు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఉద్యోగులకు ప్రహ్లాద్ జోషి సంతాపం తెలిపారు. బాధిత కుటుం బాలకు, గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రచురిం చిన మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పుస్తకాలను ప్రహ్లాద్ జోషి ఆవి ష్కరించారు.

# గీత కార్మికుల సంక్షేమమే భాజపా లక్ష్యం

## పర్యావరణ పరిరక్షణ, గీత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా భాజపా రౌండ్ టేబుల్ సమావేశం



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని, పర్యావరణ పరిరక్షణతో పాటు దానికి అత్యంత సన్నిహిత సంబంధం ఉన్న గీత వృత్తుల వారి సమస్యలపై సుదీర్ఘమైన, లోతైన చర్చలు జరి పేందుకు ఒక విశేషమైన రౌండ్ టేబుల్ సమావే శం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సమా వేశం కేవలం ఒక రాజకీయ కార్యక్రమంగా కాకుం డా, తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక జీవనాన్ని, చేతివృత్తుల వారి అస్తిత్వాన్ని కాపాడే ఒక బృహత్తర సామాజిక, పర్యావరణ ఉద్యమ వేదికగా రూపుది ద్దుకుంది. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ విశేషమైన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ప్రముఖులు, వివిధ గీత కులాల ప్రతినిధులు, మేధావులు, సామాజిక కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమాజంలో అట్ట డుగున ఉన్న వర్గాలను పైకి తీసుకురావడం, వారి వృత్తులను గౌరవించడం, అలాగే ప్రకృతిని రక్షించు కోవడం అనే బహుముఖ లక్ష్యాలతో ఈ కార్యక్ర మం రూపొందింది.

**భాజపా రాష్ట్ర కల్చరల్ నేషనలిజం**

భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ అత్యంత స్ఫూర్తిదాయంగా ప్రసంగించారు. ఆయ న తన ప్రసంగాన్ని "గీత కులాల ఐక్యత వర్ధిల్లా లి", "తాటి చెట్టు నాటుదాం పర్యా వరణాన్ని పరిరక్షిద్దాం", "భారత్ మాతాకీ జై" అనే మూడు బలమైన నినాదాలతో ప్రారంభించారు. ఈ మూడు నినాదాలు వేరు వేరు కావని, అవన్నీ ఒకటేనని, పర్యావరణ దినోత్సవం నాడు గీత కార్మికుల సంక్షేమంకోసం ఒక గొప్ప సంకల్పం తీసుకునేందుకే ఈ "సంకల్ప సభ"ను ఏర్పాటు చేశామని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎన్నికల సమయం లో వాగ్దానాలు చేసి మాయమయ్యే సంస్కృతిని వీడి, మన నాగరికతకు, జీవన వికా సానికి మూలకారణమైన వారిని గుర్తించి వారికి తగిన గౌరవం ఇవ్వాలన్నదే తమ ప్రధాన ఆకాంక్ష అని



ఆయన అన్నారు. తాటి చెట్టును జీవన నాగరికతకు అత్యంత ముఖ్యమైన వృక్షంగా ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో రావి చెట్టును వృక్షాలకు రాజుగా పేర్కొంటూనే, మరో 23 వృక్షాలను తన అనుయాయులుగా వర్ణించాడని, అందులో తాటి చెట్టు కూడా ఒకటని ఆయన విశదీకరించారు.

### తాటికి గొప్ప ప్రాముఖ్యత

దక్షిణ భారతదేశంలో తాటి చెట్టుకున్నంత గొప్ప ప్రాముఖ్యత మరే ఇతర చెట్టుకూ లేదని, ఆదిమానవుడికి అత్యవసరమైన కూడు, గుడ్డ, నీడను అన్నీ ఈ తాటిచెట్టే అందించిందని ఆయన గుర్తుచేశారు. ప్రపంచంలోనే విజ్ఞాన సంపదను పదిలపరచడానికి ఉపయోగించిన మొట్టమొదటి సాధనం తాళపత్రాలేనని, నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లోని అపారమైన జ్ఞానాన్ని భక్తియార్ ఖిల్జీ కాల్చివేసినప్పుడు, ఆ తాళపత్రాలు ఆరు నెలల పాటు కాలిపోయాయని, మిగిలిన వాటిని విదేశీయులు తీసుకువెళ్లారని ఆయన గుర్తుచేశారు. నెల క్రితం ప్రధాని నరేంద్రమోడీ స్వీడన్ పర్యటనలో ఉన్నప్పుడు మన చోళుల కాలం నాటి రాగి శాసనాలను తిరిగి తీసుకువచ్చారని ఆయన సభికులకు తెలియజేశారు. ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపాలంటే వియత్నాం లాంటి చిన్న దేశాలను ఆదర్శంగా




తీసుకుని, మనకున్న వేయి కిలోమీటర్ల సముద్ర తీరం, నదీ నదాలు, పాడి పంటలు, ఉద్యానవనాలపై ప్రత్యేకదృష్టి సారించాలని ఆయన సూచించారు. ఆధునిక కాలంలో వృత్తులను నాశనం చేయకుండా, వాటిని ఆధునికీకరించి (మోడర్నైజేషన్‌చేసి), విలువ ఆధారిత ఉత్పత్తులను (వాల్యూ ఎడిషన్ ప్రొడక్ట్స్) తీసుకురావాలని ఆయన గట్టిగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పది లక్షల తాటి మొక్కలను నాటాలని సంకల్పించామని, అలాగే జాతీయ, రాష్ట్ర స్థాయిలో "పామ్ బోర్డు" (తాటి బోర్డు) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన ప్రకటించారు. తెలంగాణలో పసుపు బోర్డు ఎలా సాధించారో, ఆంధ్రాలో కూడా పామ్ బోర్డు సాధించాలన్నారు.



### నీరా ఉద్యమం

మహాత్మాగాంధీ స్వాతంత్ర్య సంగ్రామంలో దక్షిణాఫ్రికా నుండి వచ్చిన తర్వాత చేపట్టిన మొట్టమొదటి ఉద్యమం ఉప్పుసత్యాగ్రహం కాదని, అది "నీరా ఉద్యమం" అని ఆయన గుర్తుచేశారు. 1922లోనే గుజరాత్, మహారాష్ట్ర లలో ప్రతి రైల్వే స్టేషన్‌లో నీరా కేంద్రాలను ఏర్పాటు చేసి పల్లెల్లో ప్రతి చేతికి పని కల్పించాలని గాంధీజీ తపించారని చెప్పారు. మన దేశం నిలబడింది పెద్ద పరిశ్రమల వల్ల కాదని, గ్రామాల్లోని చేతివృత్తుల వల్లేనని, ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చిన 'ఆత్మనిర్భర్ భారత్' విధానం కూడా స్వదేశీ వృత్తులను ప్రోత్సహించడమేనని ఆయన వివరించారు.

### ఐదు ప్రధాన లక్షణాలు

తాటి చెట్టుకున్న ఐదు ప్రధాన లక్షణాలను ఆయన "5 P's" గా అద్భుతంగా విశ్లేషించారు. మొదటిది ప్రజలు : పజల జీవితాలతో ఈ చెట్టు బంధం ముడిపడి ఉంది. రెండోది పాడి పంటలు : తాటిచెట్టు పొలంలో ఉంటేనే పాడి పంటలు సమృద్ధిగా పండుతాయి. అది ఏ




పంటకూ నీడ పడనీయకుండా రక్షణ ఇస్తుంది. మూడోది పర్యా వరణం, రక్షణ : సముద్ర తీరంలో సునామీల నుండి రక్షించడమే కాకుండా, ప్రాణాంతకమైన పిడుగులను నేరుగా తన లోకి ఆకర్షించుకుని భూమిలోకి పంపే అద్భుత మె న శక్తి కేవలం తాటి చెట్టుకు మాత్రమే ఉందని ఆయన వివరించారు. నాలుగోది పరిశ్రమ : నేడు తాటి గుజ్జు నుండి అనేక రకాలైన ఔషధాలు, కాస్మెటిక్స్ తయారవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఐదోది సంస్కృతి : మన హిందూ సంప్రదాయంలో పితృ దేవతలకు ప్రతిరూపాలైన కాకులు నివసించేది తాటి చెట్లపైనేనని, ఇవి లేకపోతే యజ్ఞ యాగాదులు ఆగిపోతాయని ఆయన ఎంతో భావోద్వేగంగా చెప్పారు. చివరగా, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆధునిక సాంకేతికత ఎంత అవసరమో, మన చేతివృత్తులను రక్షించుకోవడం కూడా అంతే అవసరమని ఆయన ఉద్బోధించారు. ఈ మహా సంకల్ప సభను విజయవంతంగా ఏర్పాటు చేసిన నాయకులను, పాల్గొన్న గౌడ, శెట్టిబలిజ, యాత, శ్రీశయన, ఈడిగ కులాల పెద్దలను అభినందించారు.

### గీత కులానిది విశిష్టమైన ప్రాముఖ్యత పాకా సత్యనారాయణ.. ఎంపీ

పార్లమెంటు సభ్యులు శ్రీ పాకా సత్యనారాయణ గీత కులాలకు సంబంధించిన అన్ని వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి సమస్యలపై చర్చించేందుకు ఇంతటి అద్భుతమైన సమావేశాన్ని ఏర్పాటు చేసిన భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ గీత కులం యొక్క ప్రాచీన చరిత్రను, దాని ప్రాముఖ్యతను సభికుల కళ్ళకు కట్టినట్లు వివరించారు. భారతదేశంలో ఉన్న వివిధ కులాలకు వేర్వేరు రకాల చరిత్రలు, పురాణాలు, ఇతిహాసాల ఆధారాలు ఉన్నాయని, అయితే గీత కులానికి ఒక అరుదైన, విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని ఆయన గుర్తుచేశారు. పురాతన కాలంలో మన దేశంలో ప్రవచించబడిన అత్యంత పవిత్రమైన వేదాలను, అపారమైన జ్ఞానాన్ని తాళపత్ర గ్రంథాలపై లిఖించే గొప్ప అవకాశాన్ని, బాధ్యతను మొట్టమొదటగా స్వీకరించింది గీత కులస్తులేనని ఆయన సగర్వంగా తెలియజేశారు. వేద కాలం నాటి నుండే తాటివృక్షాల ఆధారంగా జీవనం సాగిస్తూ, తాటి ఆకుల ద్వారా విద్యావ్యాప్తికి అవసరమైన రాతసామగ్రిని (స్టేషనరీని) అందించిన మహోన్నతమైన, గొప్ప చరిత్ర గీత కులాలకు ఉందని ఆయన విశ్లేషించారు. వర్ణ వ్యవస్థ ఆధారంగా ఏర్పడిన కులవృత్తులలో కల్లును సేకరించడం, బెల్లాన్ని తయారుచేయడం గీత కులాల ప్రధాన వృత్తిగా ఉండేదని ఆయన వివరించారు.

భౌగోళిక పరిస్థితులను బట్టి, చేసే పనులను బట్టి వివిధ ప్రాంతాల్లో గీత కులాలను పలు రకాల పేర్లతో పిలిచేవారని ఆయన చెప్పారు. బెల్లాన్ని సేకరించే వారిని గవళలుగా, ఉత్తరాంధ్రలో గీత గీసే వారిని శ్రీశయన అని, విజయనగరం విశాఖ పట్నం ప్రాంతాల్లో యాత అని, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లో శెట్టిబలిజ అని, కృష్ణా జిల్లా లగాయతు ప్రకాశం, కర్నూలు వరకు గౌడ అని, రాయలసీమ ప్రాంతాల్లో ఈడిగ అని.. ఇలా వివిధ శాఖోపశాఖలుగా, ఐదు వేర్వేరు పేర్లతో గీత కులాలను పిలుస్తున్నారని ఆయన ప్రస్తావించారు. అయితే వాస్తవానికి 'గౌడ' అనేది ఒక కులం పేరు కాదని, అదొక గౌరవప్రదమైన టైటిల్ (బిరుదు) మాత్రమేనని ఆయన స్పష్టంచేశారు. అలాగే శెట్టిబలిజ, ఈడిగ అనేవి కూడా కులాలు కావని, ఇలా వచ్చిన పేర్ల వల్ల కులస్తుల ఆత్మాభిమానం దెబ్బతినే పరిస్థితులు ఉండేవని, అందుకే 1902లో దుమ్మేటి వెంకటరెడ్డి గారు ప్రత్యేక






నామకరణం చేశారని ఆయన గుర్తుచేశారు. ఒకే వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వీరందరినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, ఒకే కులంగా గుర్తించాలనే ఉద్దేశ్యంతో 1996లో ఏలూరులో సర్దార్ గౌతు లచ్చన్న గారి నాయకత్వంలో రెండురోజుల పాటు సుదీర్ఘమైన సమావే శాలు జరిగాయని ఆయన వివరించారు. కమ్మవారికి చౌదరి, రెడ్డివారికి రెడ్డి, క్షత్రియులకు రాజు, కాపులకు నాయుడు, వైశ్యులకు షావుకారు లేదా కోమటి అనే టైటిల్స్ ఎలా ఉన్నాయో, గీత వృత్తి చేసే వారందరికీ ఒక హుందా అయిన పేరు ఉండాలనే ఉద్దేశ్యంతో బీసీ కమిషన్‌కు సిఫార్సు చేసి 'గౌడ' అనే నామకరణం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన చారిత్రక సత్యాలను వెల్లడించారు.

### గీత వృత్తిదారుల పరిస్థితి దయనీయం

ఇంతటి గొప్పచరిత్ర, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి ఆదాయాన్ని సమకూర్చిన నేపథ్యం ఉన్నప్పటికీ, నేడు గీత వృత్తిదారుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆయన ఆవేదన చెందారు. కులవృత్తుల ద్వారా రాష్ట్ర ఖజానాకు అత్యధిక ఆదాయం వస్తున్న తరుణంలో, ప్రభుత్వాలు దీనిని కార్పొరేట్ సెక్టార్ చేతుల్లో పెట్టి కులవృత్తులను నాశనం చేశాయని ఆయన విమర్శించారు. బీరు, బ్రాందీ లాంటి విదేశీ మద్యం రూపంలో నేడు కార్పొరేట్ శక్తులు వేల కోట్లు గడిస్తుంటే, ఈ వృత్తిని నమ్ముకున్న గీత కార్మికులకు మాత్రం కేవలం గంజినీళ్లు మాత్రమే మిగిలాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కేటాయిస్తున్న వాటా కోసం ఎన్నో పోరాటాలు చేశామని, ఇటీవల 10 శాతం మద్యం షాపులు కేటాయించినప్పటికీ అది ఏమాత్రం సరిపోదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాలులేని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లుదక్కని ఈ కార్మికుల వృత్తిని పేటెంట్ రైట్‌గా డిక్లేర్ చేసి, బిపిఎల్ కేటగిరీ కింద ఉన్న గౌడ కులస్తుల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ఖజానాలోని ఆదాయం నుండి అత్యధిక వాటాను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

"మేము ఎవరినీ యాచించడం లేదు, మా కుల వృత్తి వాటాయే మేము అడుగుతున్నాము" అని ఆయన గట్టిగా నినదించారు. గీత కులాల మధ్య ఉన్న అంతర్గత చీలికల వల్లే నేడు రాజకీయాల్లో ప్రాముఖ్యత తగ్గిపోయిందని, సర్దార్ గౌతు లచ్చన్న గారి అడుగుజాడల్లో అందరూ ఏకతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సముద్రతీరంలో ప్రకృతి ఏర్పరిచిన ఐదంచెల సహజ రక్షణ వ్యవస్థలో మడ అడవులు, సర్వీ ఫారెస్ట్ తర్వాత తాటి చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, సునామీలు, ఉప్పెనలు వచ్చినప్పుడు తాటి చెట్లే రక్షణ కవచాలుగా నిలుస్తాయని పర్యావరణ రక్షణ గురించి కూడా ఆయన తెలియజేశారు.

ఈ సమావేశంలో ముందుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రొంగల గోపీ శ్రీనివాస్ ప్రారంభోపన్యాసం చేస్తూ సభికులకు సాదర స్వాగతం పలికారు. ఆయన తన ప్రసంగంలో ఈ రౌండ్ టేబుల్ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని, దాని వెనుక ఉన్న సుదీర్ఘమైన ఆలోచనా విధానాన్ని చాలా స్పష్టంగా వివరించారు. పర్యావరణ దినోత్సవానికి, గీత కార్మికులు అనుసరిస్తున్న జీవన విధానానికి విడదీయరాని అవినాభావ సంబంధం ఉందని ఆయన నొక్కి చెప్పారు. సాంస్కృతిక జీవనం ఆధారంగా సాగుతున్న గీత కులాల సమస్యలపై, వారి న్యాయమైన డిమాండ్లపై చర్చించేందుకు ఎప్పటినుంచో ఒక ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయాలని తాము భావించామని, ఆ సుదీర్ఘ ఆలోచనకు ఈనాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవం అత్యంత సరైన సందర్భమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ ప్రయోజనాలకోసం, రాజకీయ లబ్ధికోసం ఏర్పాటు చేసిన సాధారణ సమావేశం కాదని ఆయన వక్కాణించారు. ప్రకృతి ఆధారంగా, సంస్కృతి ఆధారంగా జీవనం సాగిస్తున్న వివిధ వర్గాల మధ్య బలమైన అనుసంధానాన్ని ఏర్పాటు చేయడమే ఈ రౌండ్ టేబుల్ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ఆయన సభికులకు తెలియజేశారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణను కూడా ఆయన సవివరంగా తెలియజేశారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలోనూ ఉన్న బంజరు భూముల్లో, అలాగే చెరువు గట్ల మీద పెద్ద ఎత్తున తాటి చెట్లను నాటి, వాటిని సంరక్షించే కార్యక్రమాన్ని ఒక గొప్ప ఉద్యమంగా తీసుకోవాలని బీజేపీ నిర్ణయించినట్లు ఆయన సగర్వంగా ప్రకటించారు. గీత వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరుచుకునే దిశగా, తాటి చెట్టు ఆధారంగా లభించే వివిధ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, దానిని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. అలాగే, రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన "నీరా బోర్డు" ను ఏర్పాటు చేసి, దాని ద్వారా గీత కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకు వెళ్లాలని, దీనిని కేవలం ఒక ప్రభుత్వ నిర్ణయంగా కాకుండా, ఒక నిరంతర ప్రజా ఉద్యమ ఆలోచనతో ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.

# దీన్ దయాళ్ సిద్ధాంతాలే పార్టీకి మార్గదర్శకాలు



- **ముందు దేశం - తర్వాతే రాజకీయం'**
- **వికసిత్ భారత్ నిర్మాణమే ధ్యేయం బూత్ స్థాయి నుంచే బలోపేతం**
- **భాజపా ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాల్లో కార్యకర్తలకు పీవీఎన్ మాధవ్ దిశానిర్దేశం**

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో “పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్-2026” పేరిట విస్తృతమైన శిక్షణ తరగతులు నిర్వహించింది. మూడేళ్లకు ఒకసారి జరిగే ఈ ప్రశిక్షణ కార్యక్రమం గత నెలలో విశాఖజిల్లా సబ్బవరంలో ప్రారంభమైంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జిల్లాకు రెండురోజుల పాటు నెలరోజుల ఘనంగా జరిగాయి. ప్రతి కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా, ముఖ్యవక్తగా హాజరై కార్యకర్తలకు సమగ్రమైన దిశానిర్దేశం చేశారు.

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన “ఏకాత్మ మానవతావాదం” “అంత్యోదయ” సిద్ధాంతాలే భారతీయ జనతా పార్టీ ఆలోచనా విధానానికి మూలస్తంభాలని, పార్టీ పాలనకు మార్గదర్శకాలని శ్రీమాధవ్ ప్రతి కార్యక్రమంలో స్పష్టం చేశారు. సమాజంలోని చివరి వరుసలో ఉన్న వ్యక్తికి కూడా అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం, పార్టీ నిరంతరం కృషి చేస్తున్నాయని ఆయన వివరించారు. భారతీయ జనతా పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, దేశభక్తి, సేవాభావం, సాంస్కృతిక జాతీయత, సమగ్ర మానవతా సిద్ధాంతాల ఆధారంగా ఏర్పడిన జాతీయ ఉద్యమమని ఆయన ప్రతిపాదించారు.

## కార్యకర్తల బలోపేతమే పార్టీ వ్యూహం

ఈ శిక్షణ కార్యక్రమాల్లో కార్యకర్తల పాత్ర, బాధ్యతలపై మాధవ్ ప్రత్యేక దృష్టి సారించారు. సిద్ధాంత నిబద్ధత కలిగిన కార్యకర్తలే పార్టీకి నిజమైన బలమని, “బలమైన కార్యకర్త - బలమైన పార్టీ - బలమైన దేశం” అనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ, దేశ ప్రయోజనాలే ప్రాధాన్యంగా భావించి పనిచేయాలని కోరారు. బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే బాధ్యత ప్రతి కార్యకర్తదేనని స్పష్టం చేశారు. క్రమశిక్షణ, సిద్ధాంత నిబద్ధత, ప్రజాసేవా దృక్పథం - ఈ మూడూ ప్రతి కార్యకర్తకు ప్రధాన ఆయుధాలని పేర్కొన్నారు.

అంకితభావంతో పార్టీకోసం పని చేసి ప్రజలందరినీ కలుపుకుని వెళ్తే సామాన్య కార్యకర్త కూడా అగ్రస్థానానికి ఎదగవచ్చని, ఒక బూత్ స్థాయి కార్యకర్త సైతం జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగే రాజకీయ స్వేచ్ఛ ఒక్క బీజేపీలోనే ఉంటుందని నొక్కి చెప్పారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే నిజమైన రాయబారులు కార్యకర్తలేనని శ్రీమాధవ్ అభివర్ణించారు.

## శిక్షణ విషయాలు - దేశ పరిస్థితులు

ఈ ప్రశిక్షణ వర్గాల్లో పార్టీ భావజాలం, సంస్థాగత నిర్మాణం, సోషల్ మీడియా వినియోగం, ప్రజా సమస్యలపై పోరాట విధానం, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, ఎన్నికల నిర్వహణ వంటి 11 అంశాలపై రెండు రోజుల పాటు



సమగ్ర శిక్షణ ఇచ్చారు. కార్యకర్తల వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు, సామాజిక అవగాహన అంశాలపై ప్రత్యేక కాలాంశాలు నిర్వహించారు. శిక్షణ తర్వాత పరీక్ష రాసి ధ్రువ పత్రాలు తీసుకోవాలని మాధవ్ సూచించారు. అంతర్జాతీయంగా యుద్ధ మేఘాలు అలుముకుంటున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉందని, 680 బిలియన్ డాలర్లకు పైగా విదేశీ మారకద్రవ్యం నిల్వలు ఉన్నాయని వివరించారు. ఈ పరిస్థితుల్లో అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని, స్వదేశీ వస్తువులను వినియోగించాలని, ఆత్మనిర్భర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని కార్యకర్తలకు సూచించారు.

### జాతీయత, సేవాభావమే ధ్యేయం

భాజపా అధికారాన్ని పరమావధిగా భావించి ఆవిర్భవించలేదని, దేశ ప్రయోజనాలే తమ అంతిమ లక్ష్యమని శ్రీమాధవ్ స్పష్టం చేశారు. "ముందు దేశం – తర్వాతే మనం", "దేశం ముందు – రాజకీయాలు తర్వాత" అనే ఉన్నత భావనతో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ రాజకీయ ప్రాతిపదికగా "పంచ నిష్ఠలు" – జాతీయత, ప్రజాస్వామ్యం, సానుకూల లౌకికవాదం, విలువల ఆధారిత రాజకీయాలు, సమగ్ర అభివృద్ధి – ఉన్నాయని వివరించా రు. ప్రధాని మోదీ నాయకత్వంలో "వికసిత్ భారత్" నిర్మాణం కోసం పార్టీ నిరంతరం కృషిచేస్తోందని పేర్కొన్నారు.

### దేశభక్తే పునాది ‘

జాతీయ సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీబి.ఎల్. సంతోష్‌జీ, భాజపా జాతీయ సంఘటనా సహ కార్యదర్శి సతీష్‌జీ మాట్లాడుతూ – జాతీయవాద ఆలోచనలు, సేవాతత్వం, సిద్ధాంత బలం, దేశాభివృద్ధికి అంకితభావం అనే నాలుగు సూత్రాలతో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని సూచించారు. భారతీయ జనతా పార్టీకి దేశ భక్తే ప్రధాన పునాది, 'నేషన్‌ఫస్ట్' (దేశమే ప్రథమం) అనే భావన మనందరి ఊపిరి కావాలి. ప్రతి కార్యకర్త తన దైనందిన జీవితంలోనూ, రాజకీయ ప్రయాణంలోనూ ఈ జాతీయవాద ఆలోచనలను అడుగడుగునా ప్రతిబింబించాలి. దేశ సమగ్రత, ఐక్యత, మన సనాతనసంస్కృతీ సాంప్రదాయాల పట్ల సమాజంలో అపారమైన గౌరవాన్ని పెంపొందించాలి. ప్రజల్లో దేశభక్తిని రగిలించి, విచ్ఛిన్నకర శక్తులను సైద్ధాంతికంగా తిప్పికొట్టి సమాజాన్ని ఏకతాటిపై నిలిపే బాధ్యతను తీసుకోవాలి. సేవాతత్వంపై మాట్లాడుతూ రాజకీయాలు అంటే కేవలం అధికారంకోసం కాదు, అది ప్రజాసేవకు ఒక అత్యుత్తమ మాధ్యమం మాత్రమే అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. కష్టకాలంలో ప్రజల పక్షాన నిలబడి, ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా నిస్వార్థంగా సేవ చేసేవాడే నిజమైన భాజపా కార్యకర్త. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తూ అమలు చేస్తున్న 'అంత్యోదయ' (కడగొట్టు వ్యక్తికి కూడా సంక్షేమం) స్ఫూర్తిని క్షేత్రస్థాయిలో నిజం చేయాలి. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల పట్ల సేవాభావాన్ని కనబరుస్తూ, వారి సామాజిక అభ్యున్నతికి కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలి. సిద్ధాంత బలంపై మాట్లాడుతూ ఒక రాజకీయ పార్టీ మనుగడకు, విస్తరణకు సిద్ధాంతమే ప్రాణం, మన పార్టీ మూల సిద్ధాంతాలపై కార్యకర్తలకు సంపూర్ణ అవగాహన ఉండాలి. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయా ళ్ ఉపాధ్యాయ వంటి మహనీయులు చూపిన సైద్ధాంతిక మార్గంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదు. రాజకీయ ప్రయాణంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా, వాటిని దీటుగా ఎదుర్కొనే బలమైన మనస్తత్వాన్ని ఈ ప్రశిక్షణా శిబిరాల ద్వారా పెంపొందించుకోవాలి. ఈ అచంచలమైన సిద్ధాంత బలం ద్వారానే గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పార్టీ పునాదులను ఎవరూ కదల్చలేని కంచుకోటలా మార్చవచ్చు. దేశాభివృద్ధికి అంకితభావం అంశంపై ప్రసంగిస్తూ భారతదేశాన్ని ప్రపంచ పటంలో విశ్వగురువుగా నిలబెట్టే మహత్కార్యంలో ప్రతి పార్టీ కార్యకర్త ఒక క్రమశిక్షణ గల సైనికుడిలా పనిచేయాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి, యువత సాధి కారత తదితర పథకాలను ప్రజలకు వివరించి వారిని ప్రగతిలో భాగస్వాములను చేయాలి. నవ భారత నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమి స్తున్న ప్రధానమంత్రి అడుగుజాడల్లో నడుస్తూ, దేశ సర్వతోముఖాభివృద్ధికి మన వంతు పూర్తి సహకారం అందించాలి. ఈ నాలుగు సూత్రాలను త్రికరణ శుద్ధిగా పాటిస్తూ, పార్టీ భావజాలాన్ని విస్తరిస్తూ 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' నినాదాన్ని ప్రతి బూత్ స్థాయిలో సాకారం చేయాలని సూచించారు.



గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ

తరువాయి 43లో.......

# రాష్ట్రంలో ప్రశిక్షణ మహా అభియాన్ పూర్తి

## మండల, జిల్లా స్థాయిల్లో 2 నెలలుగా నాయకులు, కార్యకర్తలకు శిక్షణ



- **నెలరోజులుగా జరుగుతున్న భాజపా ప్రశిక్షణ మహా అభియాన్ పూర్తి**
- **అన్ని జిల్లాల్లో రెండేసి రోజుల పాటు శిక్షణ**
- **11 కీలక అంశాలపై సమగ్ర శిక్షణ**
- **పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాల వివరణ**
- **70 మంది వక్తల ప్రసంగాలు**

భారతీయ జనతా పార్టీ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో భాజపా చరిత్ర – వికాసం, సైద్ధాంతిక పునాది, వివిధ క్షేత్రాలు, సంస్థాగత విస్తరణ రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, కార్యపద్ధతి, పోలింగ్ బూత్ నిర్వహణ –మన్‌కీ బాత్ – సర్, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యకర్తల పాత్ర, దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు, సోషల్ మీడియా, కార్యకర్తల వికాసం, పరిరక్షణ, బాధ్యతలు, ప్రాక్టికల్ సెషన్ అంశాలపై శిక్షణ జరిగింది. పలువురు నాయకులు ఈ అంశాలపై ఇలా ప్రసంగించారు....

### "దేశం ముందున్న సవాళ్లు" అనే అంశంపై ప్రసంగం :

దేశ భద్రతకు పొంచిఉన్న బాహ్య సవాళ్లైన ఉగ్రవాదం, చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, అంతర్గత సవాళ్లైన నక్సలిజం, అర్బన్ నక్సల్స్ తదితర ముప్పుల గురించి సమావేశంలో నాయకులు చర్చించారు. సమస్యలను ఎదుర్కోవడానికి సరిహద్దుల్లో పటిష్టమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, మార్చి 2026 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేయాలన్న ప్రభుత్వ కఠిన వైఖరిని వక్తలు వివరించారు. అక్రమ చొరబాట్లు, బలవంతపు మతమార్పిడుల వల్ల దేశంలో ఏర్పడుతున్న జనాభా అసమతుల్యతను అరికట్టడానికి 'డిటెక్ట్–డిలీట్–డిపోర్ట్' విధానం, పౌరస్మృతి ఆవశ్యకతను సమావేశంలో నొక్కి చెప్పారు. ఆర్థిక సామ్రాజ్యవాదాన్ని తిప్పికొట్టి, 'వికసిత్ భారత్–2047' సాధన కోసం 'వోకల్ ఫర్ లోకల్', 'ఆత్మనిర్భర్ భారత్' వంటి స్వదేశీ విధానాలను మరింత ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. పాశ్చాత్య భావజాలంతో భారతీయ సంస్కృతిపై జరుగుతున్న దాడులను అడ్డుకునేందుకు 'ఏక్ భారత్–శ్రేష్ట భారత్' లాంటి పథకాల ద్వారా మన అఖండ వారసత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. దేశంలో అల్లర్లు సృష్టించి అభివృద్ధిని అడ్డుకునే ఫేక్‌న్యూస్ (తప్పుడు సమాచారం) వ్యాప్తిని అరికట్టడానికి, సైబర్ భద్రతను బలోపేతం చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన విధానాన్ని సమావేశంలో వివరించారు. పర్యావరణ సంక్షోభ నివారణకు నెట్–జీరో 2070 లక్ష్యంగా, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని పిలుపునిచ్చారు. సమాజంలోని లింగ వివక్ష, బాల్య వివాహాలు, వరకట్నం లాంటి దురాచారాలను పారదోలి, జాతీయ విద్యా



విధానం, 'బేటీ బచావో బేటీ పడావో' ద్వారా మార్పు తీసుకురావాలని తీర్మానించారు. ప్రాంతీయ, గ్రామీణ-పట్టణ అసమానతలను తొలగించి 'సబ్ కా వికాస్', 'అంత్యోదయ' స్ఫూర్తితో పీఎం ఆవాస్, ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలను అట్టడుగు స్థాయికి చేర్చాల్సిన ప్రాముఖ్యతను గుర్తుచేశారు. చివరగా, కుల, మత, ఓటుబ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలకు అతీతంగా, 'దేశం ప్రథమం' అనే జాతీయవాద భావజాలంతో 'ఒకే దేశం ఒకే ఎన్నిక' లాంటి పారదర్శక విధానాల అవసరాన్ని సమావేశంలో సవివరంగా తెలియజేశారు.



**కార్యకర్తల వికాసం, పరిరక్షణ - బాధ్యతలు" అనే అంశంపై ప్రసంగాలు :**

పార్టీలో కార్యకర్తలను కేవలం సంస్థ పనిముట్లుగా కాకుండా, దేశ నిర్మాణంలో ప్రధాన భాగస్వాములుగా, సంస్థ భవితవ్యానికి వెన్నెముకగా పరిగణిస్తారు. సవాళ్లను ఎదుర్కొనేలా కార్యకర్తల నైపుణ్యాలను పెంపొందించడానికి సమావేశాలు, శిక్షణ కార్యశాలలు, ఉపన్యాసాలు సీనియర్లతో కలిసి పనిచేసే వాతావరణం కల్పించాలి. శ్రీ దత్తోపంత్ గారి లాంతరు ఉదాహరణ ప్రకారం, ఒకబాధ్యతాయుతమైన కార్యకర్త ఎలాంటి మచ్చ లేకుండా లాంతరు అద్దం వలె స్వచ్ఛంగా, పారదర్శకంగా ఉండాలి. కార్యకర్తకు కష్టపడే తత్వం, వినయం, ముందుచూపు, సమయపాలన, సాంకేతికతను వాడే అలవాటు, గెలుపోటములను సమానం గా స్వీకరించే ఉన్నత లక్షణాలు ఉండాలి. ఓటమిని తాను తీసుకుని గెలుపును తోటివారికి అంకితం చేయడం, సమాజంపట్ల సున్నితత్వంతో మెలగడం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యమే అసలైన నాయకత్వ లక్షణాలు. కార్యకర్తల సంరక్షణ అనేది నిరంతర ప్రక్రియ అని, వారి కుటుంబ, సామాజిక, ఆర్థిక నేపథ్యాలను పూర్తిగా అర్థం చేసుకుని వారితో ఆత్మీయంగా వ్యవహరించాలని స్పష్టంచేశారు. సంస్థలో ఒక కుటుంబ వాతావరణాన్ని నిర్మించి, సీనియర్లు కార్యకర్తలతో చొరవగా మాట్లాడుతూ వారి సామర్థ్యాలకు తగినపనులు, బాధ్యతలు అప్పగించాలి. ప్రతి కార్యకర్త తన బాధ్యతను తాను సమీక్షించుకుంటూ, 'దేశం ప్రథమం' అనే సిద్ధాంతంతో వ్యక్తిగత స్వార్థాన్ని విడనాడి సంస్థ సిద్ధాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. చేసిన తప్పుల నుండి పాఠాలు నేర్చుకుంటూ, సమాజాన్ని ఏకంచేసేలా సానుకూల దృక్పథంతో ఉంటూ, శారీరక మానసిక ఆరోగ్యాలకోసం నిరంతరం కృషిచేయాలి. బాధ్యతలు, పదవుల కంటే సంస్థ పట్ల అంకితభావం గల కార్యకర్తకే ఎప్పుడూ ఎక్కువ విలువ ఉంటుందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి మాటల ద్వారా సమావేశంలో గుర్తుచేశారు.



**"కార్య విస్తార్ (పని విస్తరణ)" అనే అంశంపై ప్రసంగాలు :**

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి ఏకాత్మ మానవ దర్శనం ప్రకారం, సంస్థ విస్తరణ అనేది కేవలం అధికారం లేదా పదవుల కోసం కాకుండా సమాజంలో జాతీయ చైతన్యాన్ని, సామాజిక మార్పును తీసుకురావడానికి జరగాలని స్పష్టం చేశారు. చైతన్యశీలి అయిన వ్యక్తిమాత్రమే శ్రమించి లక్ష్యాన్ని చేరుకుంటాడని, నిరంతరం ముందుకు సాగాలనే "చరైవేతి, చరైవేతి" మంత్రాన్ని అనుసరించాలని ఉద్బోధించారు. విస్తరణ అంటే కేవలం సంఖ్యను పెంచడం మాత్రమే కాదని, ఆలోచనా విధానం, స్వభావం, క్రమశిక్షణను కూడా సమాజంలో ప్రభావవంతంగా వ్యాప్తి చేయాలని తెలిపారు. బిజెపి కార్యవిస్తరణను భౌగోళిక సామాజిక కోణాలుగా విభజించారు; భౌగోళికంగా సంస్థ ఉనికి లేని లేదా బలహీనంగా ఉన్న బూత్,




మురికివాడలు, గిరిజన ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. సామాజిక విస్తరణలో భాగంగా యువత, మహిళలు, రైతులు, కార్మికులు, మేధావులు, చిన్న వ్యాపారులు, కొత్త ఓటర్లు వంటి వివిధ వర్గాలను గుర్తించి, వారిని జాతీయ భావజాలంతో సంస్థతో అనుసంధానించాలి. భౌగోళికంగా, సామాజికంగా ఎక్కడైతే పార్టీకి విస్తరణ జరగలేదో ఆ ప్రాంతాలను గుర్తించి, వాటికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించి, క్రమం తప్పకుండా సమావేశాల ద్వారా ప్రణాళికలు రూపొందించాలి. ఈ కార్య విస్తరణను జిల్లా, మండల, మోర్చా, సెల్స్ స్థాయిల్లో నిర్దిష్ట ప్రణాళికలతో విభజించి అమలు చేయాలని వివరించారు. ఏడు మోర్చాల ద్వారా (యువ, మహిళా, కిసాన్, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ) లక్షిత వర్గాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, స్థానిక సంప్రదాయాలతో భావోద్వేగ అనుబంధాన్ని పెంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. సోషల్ ఇన్ఫ్లుయెన్సర్లు, పాడ్కాస్టర్లు, పదవీ విరమణ పొందిన అధికారులు, స్వచ్ఛంద సంస్థలు వంటి ఆధునిక, క్రియాశీలక సమూహాలను ప్రాధాన్యత వర్గాలుగా గుర్తించి భాగస్వాములను చేయాలి. స్థిరమైన ప్రయత్నాలు, బాధ్యతల్లో స్పష్టత, నిరంతర సమీక్ష ద్వారా మాత్రమే ఈ కార్య విస్తరణ శాశ్వత ఫలితాలను ఇస్తుందని, జిల్లా స్థాయిలో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ముగించారు.

**సమావేశంలో "కార్యపద్ధతి: అర్థం చేసుకోవడం, అలవరచుకోవడం, అమలు చేయడం" అనే అంశంపై చర్చ :**

ఒక స్పష్టమైన లక్ష్యంతో ప్రారంభమయ్యే సంస్థ, దానిని సాధించడానికి క్రమశిక్షణతో కూడిన సమర్థవంతమైన కార్యపద్ధతిని అనుసరించాలి. బిజెపి లాంటి విస్తృతమైన సంస్థ కార్యకర్తల ఎదుగుదల, సమన్వయం, కుటుంబ భావనతో కూడిన కార్యాచరణ విధానంతో నడుస్తుంది. కార్యాచరణలో కార్యకర్తలు, బైఠక్‌లు, కార్యవర్గ కమిటీలు, కార్యశాలలు, పర్యటనలు, కార్యాలయం, కార్యక్రమాలు, ఉద్యమాలు లాంటి 8 ముఖ్యమైన విభాగాలున్నాయి. సంస్థాగత పటిష్టత కోసం ఎజెండాతో ముందస్తుగా, నిర్ణీత సమయంలో క్రమం తప్పకుండా వివిధ స్థాయిల్లో సమావేశాలు (కోర్ కమిటీ, టోలి బైఠక్) జరపాలి. కార్యకర్తల్లో అవగాహన, నైపుణ్యాలు పెంచడానికి భావజాలం, చరిత్ర, ప్రభుత్వ విజయాలపై కార్యశాలలు, శిక్షణా శిబిరాలను నిర్వహించాలి. కార్యాలయాన్ని భావజాల, విలువల కేంద్రంగా పరిగణించి, శ్యామాప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటాలతో పాటు సంస్థాగత రికార్డులను పక్కాగా నిర్వహించాలి. పార్టీ స్థాపన దినోత్సవం, జయంతి కార్యక్రమాలు, మన్ కీ బాత్, టిఫిన్ బైఠక్, సేవా పక్షోత్సవాలు వంటి శాశ్వత, ప్రత్యేక కార్యక్రమాలను బూత్ స్థాయి నుండి నిర్వహించాలి. "దేశం ప్రథమం, పార్టీ ద్వితీయం, వ్యక్తిగతం అంతిమం" అనే సైద్ధాంతిక నిబద్ధతతో, ఆజ్ఞలు కాకుండా ఆత్మీయతతో ఒకేకుటుంబంలా సమిష్టినిర్ణయాలు తీసుకోవాలి. ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాలు, సేవాసంస్థలతో సమన్వయం ఏర్పరచుకుని, సమాజంలోని అన్ని వర్గాలతో సంభాషణల ద్వారా సత్సంబంధాలు పెంచుకోవాలి. మహిళా కార్యకర్తలకు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం, స్ఫూర్తిదాయక వాతావరణం కల్పిస్తూ, నాయకత్వ అభివృద్ధికి ప్రోత్సహించాలి.



**వివిధ క్షేత్రాలు" అనే అంశంపై జరిగిన సమావేశంలో :**

ఆరెస్సెస్ సిద్ధాంతాల స్ఫూర్తితో సమాజంలోని వివిధరంగాల్లో పనిచేస్తున్న అనేక సంస్థల సమూహాన్ని "విచార్ పరివార్" లేదా "సంఘ్ స్కూల్ ఆఫ్ థాట్" అని పిలుస్తారని సమావేశంలో వివరించారు. 1925లో డాక్టర్ హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ ప్రధాన లక్ష్యం సమాజాన్ని ఒకతాటి పైకి తెచ్చి, దేశభక్తి, సంస్కారాలతో కూడిన వ్యక్తులను తీర్చిదిద్ది దేశాన్ని పునర్నిర్మించడమేనని గుర్తుచేశారు. జాతీయ పునర్నిర్మాణంలో భాగంగా విద్య, కార్మిక, వ్యవసాయ, సేవ, న్యాయ తదితర సామాజిక రంగాలకు ఈ సంస్థల ఆలోచనా విధానాన్ని, సేవలను విస్తరించారని తెలిపారు. మహిళలను దేశనిర్మాణంలో భాగస్వాములను చేస్తూ, 'రాష్ట్ర సేవికా సమితి' మాతృత్వం, కర్తవ్యం, నాయకత్వం అనే మూడు కోణాలను సమాజంలో మేల్కొల్పిందని సభలో చెప్పారు. 'భారతీయ మజదూర్ సంఘ్' ద్వారా కార్మికులకు దేశ ప్రయోజనాలపట్ల బాధ్యతను గుర్తుచేస్తూ, "దేశం కోసం పని, పనికి తగిన వేతనం" అనే జాతీయవాద నినాదాన్ని తీసుకువచ్చారని స్పష్టం చేశారు. విశ్వ హిందూ పరిషత్ ద్వారా సాధువులు, మత పెద్దలను ఒకే వేదికపైకి తెచ్చి మత సామరస్యాన్ని పెంచామని, అలాగే ఏబీవీపీ ద్వారా "విద్యార్థులు నేటి పౌరులు" అనే భావనను చాటామని వివరించారు. పాశ్చాత్య సంస్కృతిని అడ్డుకోవడానికి 'కుటుంబ ప్రబోధన్', పర్యావరణ పరిరక్షణకు స్వయంసేవకుల కృషి, జాతీయ గౌరవాన్ని పెంచేందుకు 'చరిత్ర సంకలన సమితి' అద్భుతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ పరివార క్షేత్రాలను సామాజిక, జాతీయ భద్రతా, విద్యా, మేధో, సేవా ఆర్థిక విభాగాలుగా వర్గీకరించి, వికసిత్ భారత్ లక్ష్యంగా స్వతంత్రంగా పనిచేస్తూనే పరస్పరం సహకరించుకుంటున్నాయని చెప్పారు. పర్యావరణం, సామాజిక సమరసత, పౌర కర్తవ్యాలు, జాతీయ భద్రత, స్వదేశీ అభియాన్ వంటి ముఖ్యమైన సామాజిక అంశాలపై అన్ని సంస్థలూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వివిధ సంస్థల మధ్య పటిష్టమైన సమన్వయం ఉండాలని, భేదాభిప్రాయాలు ఉన్నా బహిరంగ విమర్శలు చేసుకోకూడదని, సాధించిన విజయాలకు అహంకరించకుండా కలుపుకుపోయే స్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు.



**"ఆన్లైన్లో నేర్చుకునే వేదిక (డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ఫామ్)" అనే అంశంపై ప్రసంగం :**

కార్యకర్తలు పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, పనిచేసే విధానం, ప్రభుత్వ విజయాలను సులభంగా అర్థం చేసుకునేలా ఈ ఆన్లైన్ వేదికను రూపొందించారు. ఈ లెర్నింగ్ వేదిక 'సరళ్ యాప్' తో అనుసంధానం చేయడంవల్ల, ఎలాం టి ఇబ్బంది లేకుండా కార్యకర్తలు నేరుగా లాగిన్ అయి నేర్చుకోవచ్చు. పార్టీని కింది స్థాయి నుండి బలోపేతం చేయడానికి, కార్యకర్తల నైపుణ్యాలను పెంచడానికి, ఈ యాప్లో 'బిజెపి పరిచయం', 'మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు', 'నమో యాప్', 'బిజెపి కార్యక్రమాలు' అనే 4 ముఖ్యమైన కోర్సులు ఉన్నాయి. ఈ కోర్సులు చిన్న చిన్న ఆసక్తికరమైన వీడియోల రూపంలో ఉండటమే కాకుండా, చదువుకోవడానికి వీలుగా లైబ్రరీలో పీడీఎఫ్ మెటీరియల్ కూడా అందుబాటు లో ఉంటుంది. ఒక కోర్సు పూర్తయిన తర్వాత మాత్రమే మరొకకోర్సు ఆటోమేటిక్గా ఓపెన్ అవుతుంది. నేర్చుకున్న విషయాన్ని అంచనా వేయడానికి ప్రతి వీడియో తర్వాత ఒక చిన్న క్విజ్ (పరీక్ష)





ఉంటుంది, వెంటనే ఫలితం, విశ్లేషణ కూడా వస్తుంది. కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి, వాళ్ల వీడియోలుచూసి, క్విజ్ రాసేకొద్దీ పాయింట్లు, ప్రత్యేకమైన బ్యాడ్జు వస్తాయి. యాప్ హోమ్ స్క్రీన్లో కోర్సుల వివరాలు, నేర్చుకున్న పురోగతి, ప్రొఫైల్లో సాధించిన విజయాలు (పాయింట్లు, బ్యాడ్జ్లు, పూర్తయిన కోర్సులు) స్పష్టంగా కనిపిస్తాయి. ప్రస్తుతం ఈ యాప్, మెటీరియల్ హిందీ, ఇంగ్లీషు భాషల్లో అందుబాటులో ఉంది, త్వరలో తెలుగులో కూడా వస్తుంది. కోర్సులన్నీ విజయవంతంగా పూర్తి చేసిన వారికి డిజిటల్ మెరిట్ సర్టిఫికెట్ ఇస్తారు, దీన్ని సోషల్ మీడియాలో షేర్ చేసుకుని కార్యకర్తలు తమ గుర్తింపును పెంచుకోవచ్చు.

### "పార్టీ కార్యక్రమాలు (పోలింగ్ బూత్ నిర్వహ ణ, మన్ కీ బాత్)" అనే అంశంపై చర్చ :

పార్టీ సంస్థాగత నిర్మాణానికి బూత్ కమిటీయే పునాది అని, ఇది పార్టీకి, ఓటరుకు మధ్య ప్రత్యక్ష, విశ్వసనీయమైన సంబంధాన్ని ఏర్పరుస్తుందని సమావేశంలో వివరించారు. బూత్స్థాయిలో చేయవలసిన పనులను సామాజిక, సంస్థాగత, ఎన్నికల కార్యక్రమాలుగా విభజించి, ప్రణాళికబద్ధంగా క్షేత్రస్థాయిలో అమలుచేయాలని సూచించారు. సామాజిక కార్యక్రమాల్లో భాగంగా స్వయం సహాయక బృందాలు, మత పెద్దలు, ప్రభావవంతమైన వ్యక్తులు, ప్రభుత్వపథకాల లబ్ధిదారులను కలిసి పార్టీలో భాగస్వాములను చేయాలని తెలిపారు. సంస్థాగత పనుల్లో భాగంగా బూత్ టోలీ (అధ్యక్షుడు, కార్యదర్శి, బీఎల్ఏ) సమావేశాలు నిర్వహించి, పన్నా ప్రముఖ్లను నియమించి, గత ఎన్నికల గణాంకాల ఆధారంగా బూత్లకు ఏ, బీ, సీ,డీ గ్రేడ్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా కొత్త ఓటర్లను చైతన్యపరచడం, వృద్ధులు, దివ్యాంగులకు ఓటింగ్లో సాయంచేయడం, ప్రతి బూత్ పరిధిలో ఐదు చోట్ల గోడ రాతలు రాయించడం లాంటి పనులు చేయాలని చెప్పారు. కార్యకర్తల సమన్వయం కోసం స్మార్ట్ఫోన్, బైక్ ఉన్న వారి జాబితాలను సిద్ధం చేయాలని, స్థానిక విలేకరులతో సత్సంబంధాలు నెరపి కార్యక్రమాల నివేదికలు అందించాలని దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయిలో ఏప్రిల్ 6న పార్టీ స్థాపన దినోత్సవం మొదలుకుని సెప్టెంబర్ 25న పండిట్ దీన్ దయాళ్ జయంతి వరకు 6 ముఖ్యమైన శాశ్వత కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని గుర్తుచేశారు. ప్రతి నెల చివరి ఆదివారం వచ్చే 'మన్ కీ బాత్'ను కేవలం వినడమే కాకుండా.. టీ దుకాణాలు, పార్కులు లాంటి బహిరంగ ప్రదేశాల్లో "చాయ్ కే సాథ్" అనే వినూత్న పద్ధతిలో సామూహికంగా వీక్షించాలని వివరించారు. మన్ కీ బాత్ 30 నిమిషాలు విన్న తర్వాత, మరో 30 నిమిషాల పాటు బూత్ అధ్యక్షుని ఆధ్వర్యంలో స్థానిక అంశాలపై చర్చించి, ప్రధాని ప్రస్తావించిన వ్యక్తులను ప్రత్యేకంగా సత్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారి హాజరును, ఫోటోలను మరియు సారాంశాన్ని తప్పనిసరిగా 'సరళ్ యాప్'లో అప్లోడ్ చేసి డాక్యుమెంటేషన్ చేయాలని సమావేశంలో ముగించారు.

### "బిజెపి చరిత్ర" అనే అంశంపై జరిగిన సమావేశంలో ప్రసంగాలు :

రాజకీయాల్లో సానుకూల ప్రత్యామ్నాయాన్ని అందించడానికి 1951 అక్టోబర్ 21న డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అధ్యక్షతన 'దీపం' ఎన్నికల గుర్తుతో భారతీయ జనసంఘ్ స్థాపిం



చబడింది. 1952లో జరిగిన తొలి ఎన్నికల్లో 3 పార్లమెంటు స్థానాలు గెలిచి జాతీయపార్టీ హోదా పొందడంతో పాటు, డాక్టర్ ముఖర్జీ దేశంలోనే తొలిఅనధికారిక ప్రతిపక్షనేతగా నిలిచారు. కాశ్మీర్ ఉద్యమం (డా. ముఖర్జీ ప్రాణత్యాగం), గోవా విముక్తి, చైనా ఆక్రమణ వ్యతిరేక పోరాటం, 1975-77 ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జరిగిన అనేక జాతీయ ఉద్యమాల్లో పార్టీ కీలకపాత్ర పోషించింది. భూ-సాంస్కృతిక జాతీయవాదం, స్వదేశీ సంకల్పం లక్ష్యాలుగా పనిచేస్తూ.. 'ఏకాత్మ మానవతావాదాన్ని' తమ ప్రధాన సైద్ధాంతిక విధానంగా జనసంఘ్ అంగీకరించింది. ఎమర్జెన్సీ తర్వాత జనతా పార్టీలో విలీనమైన జనసంఘ్ నాయకులు, ఆపై ద్వంద్వ సభ్యత్వ వివాదంతో విడిపోయి 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్‌పేయి అధ్యక్షతన 'కమలం' గుర్తుతో 'భారతీయ జనతా పార్టీ'గా ఆవిర్భవించారు. 1989 పాలంపూర్ తీర్మానం ద్వారా రామ జన్మభూమి ఉద్యమానికి మద్దతు పలికిన బిజెపి, రామ రథయాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు మరింత చేరువైంది. అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో 1996, 1998, 1999లలో కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేయగా.. ఆ తర్వాత 2014, 2019, 2024 ఎన్నికల్లో నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీఏ వరుసగా పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. ప్రస్తుతం 14 కోట్ల



మంది సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన బిజెపి, 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' నినాదంతో ముందుకు సాగుతోంది. ఆర్టికల్ 370 రద్దు, శ్రీరామ మందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు, బానిసత్వ గుర్తుల తొలగింపు, సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడం లాంటి అనేక చారిత్రాత్మక విజయాలను పార్టీ సాధించింది. అంత్యోదయ స్ఫూర్తితో 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకురావడమే కాకుండా, యూపీఐ, డిజిటల్ విప్లవం, జి-20 సమ్మిట్ ద్వారా భారతదేశాన్ని ప్రపంచ వేదికపై వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టిందని సమావేశంలో వివరించారు.



### “సైద్ధాంతిక భూమిక” అనే అంశంపై జరిగిన సమావేశంలో

బిజెపి సిద్ధాంతం 'ఏకాత్మ మానవతావాదం', దీనిని 1965లో విజయవాడలో భారతీయ జనసంఘ్ ఆమోదించగా, 1985లో బిజెపి తన మౌలిక సిద్ధాంతంగా పునరుద్ఘాటించింది. పాశ్చాత్య భౌతికవాదం, సామ్యవాదాల పరిమితులను అధిగమిస్తూ, “మనిషి కేవలం శరీరం కాదు, శరీరం, మనస్సు, బుద్ధి, ఆత్మల కలయిక” అని ఈ ఏకాత్మ మానవతావాదం ప్రబోధిస్తుంది. అభివృద్ధి అంటే కేవలం ఉత్పత్తి మాత్రమే కాదని, వ్యక్తి (వ్యష్టి), సమాజం (సమిష్టి), సృష్టి (విశ్వం), ప్రకృతి (జీవనాధారం) ల మధ్య సమతుల్యమైన సమగ్ర అభివృద్ధేనని స్పష్టం చేశారు. బిజెపి ప్రతిపాదించే జాతీయవాదాన్ని “సాంస్కృతిక జాతీయవాదం” అంటారు. ఇది పాశ్చాత్య దేశాల 'నేషన్-స్టేట్' భావన కంటే పురాతనమైనది. భారతీయ ప్రాచీన నాగరికతా చైతన్యంపై ఆధారపడినది. “భిన్నత్వంలో ఏకత్వం”, “వసుధైక కుటుంబం” అనే సూత్రాలతో, ఎవరినీ వ్యతిరేకించకుండా అందరి విశ్వాసాలకు సమాన గౌరవం ఇవ్వడమే ఈ సాంస్కృతిక జాతీయవాద లక్ష్యమని వివరించారు. సంస్థాగత అస్తిత్వానికి ప్రాతిపదికగా బిజెపి “పంచ నిష్ఠలను” అనుసరిస్తుంది:

1. జాతీయవాదం/జాతీయ ఐక్యత (ఉదా: ఆర్టికల్ 370 రద్దు), 2. ప్రజాస్వామ్యం (బూత్ స్థాయి నుండి పార్టీ నిర్ణయాల వరకు). మిగతా



మూడు నిష్ఠలు: 3. సామాజిక–ఆర్థిక సమస్యల పై గాంధేయ దృక్పథం (స్వదేశీ ప్రోత్సాహం), 4. సర్వమత సమభావం (బుజ్జగింపు రాజకీయాల కు స్వస్తి), 5. విలువలతో కూడిన రాజకీయం (సామాజిక మార్పు కోసం అధికారం). పార్టీ ప్రధాన నినాదం "భారత్ మాతా కీ జై" కేవలం ఒకస్లోగన్ మాత్రమేకాదని, దేశాన్ని సజీవ మూర్తి గా, ఇక్కడి కోట్లాది ప్రజల విజయమే దేశ విజ యంగా చూసే ఒక లోతైన దార్శనిక భావన అని గుర్తుచేశారు. పండిట్ దీన్ దయాళ్ ఉపా ధ్యాయ ప్రకారం అభివృద్ధికి అసలైన కొలమానం "అంత్యోదయ" (చివరి వ్యక్తికి సేవ చేయడమే నారాయణుడికి సేవ), ఈ స్ఫూర్తితోనే బిజెపి 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' విధానంతో పనిచేస్తుందని తెలిపారు. అంత్యోదయ స్ఫూర్తి తో పేదలకు ఇళ్లు, మరుగుదొడ్లు, ఆయుష్మాన్ భారత్ లాంటి సదుపాయాలతో వారిని సాధికా రులను చేసినప్పుడే.. 2047 నాటికి భారతదేశం పూర్తి 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన దేశం) గా మారుతుందని ముగించారు.

### "మీడియా నిర్వహణ" అనే అంశంపై మార్గదర్శకాలు :

జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ప్రత్యేక మీడి యా కమిటీలను ఏర్పాటు చేసి, అనుభవజ్ఞులైన వారిని, బహుభాషా ప్రావీణ్యం ఉన్నవారిని అధి కార ప్రతినిధులుగా నియమించాలి. కార్యాల యాల్లో ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహించడానికి వీలుగా పార్టీ లోగో, బ్యాక్ డ్రాప్, హై–స్పీడ్ వైఫై లాంటి మౌలిక సదుపాయాలతో ఒక ప్రత్యే క స్థలాన్ని కేటాయించుకోవాలి. అగ్ర నాయకత్వం నిర్దేశించే జాతీయ స్థాయి కథనాన్ని, రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు స్థానిక పరిస్థితులు, ప్రాంతీయ భాషలకు అనుగుణంగా ప్రజల్లోకి బలంగా తీసు కువెళ్లాలి. మీడియాతో సంబంధాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కాకుండా, వార్తాపత్రి కల బ్యూరో చీఫ్ లు, ఎడిటర్లతో నిరంతరం సంప్రదింపులు (ముఖ్యంగా సాయంత్రం వేళల్లో) జరుపుతూ వ్యక్తిగత సంబంధాలు పెంపొందించుకోవాలి. పార్టీకి వ్యతిరేకంగా వచ్చే ప్రతికూల వార్తలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, ఆ అసత్య ప్రచారాన్ని తీవ్రంకాకముందే వాస్తవాలతో, ఆధా రాలతో సమర్థవంతంగా అడ్డుకోవాలి. పార్టీకి "బ్రాండ్ అంబాసిడర్లు"గా వ్యవహరించే అధికార ప్రతినిధులు టీవీ డిబేట్లలో హుందాతనంతో, సంయమనంతో వ్యవహరించాలి. పార్టీ లైన్ దాటి వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేయకూ డదు. పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన పత్రి కా ప్రకటనలను స్పష్టంగా, సకాలంలో హై– క్వాలిటీ ఫోటోలతో సహా విడుదల చేయడంతో పాటు, పార్టీ విధానాలను వివరిస్తూ మేధావుల చేత వ్యాసాలు రాయించాలి.

### త్రిముఖ వ్యూహం

టీవీ, ప్రింట్, డిజిటల్ మీడియాతో పాటు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల ఖాతాలను, ప్రతిపక్షాల ప్రకటనలను నిరంతరం (24/7) నిశితంగా గమనిస్తూ విశ్లేషించాలి. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టడం, పార్టీ విజయాలను విస్తృతంగా ప్రచారం చేయడం, ప్రత్యర్థి వైఫల్యాలను ఎండగట్టడం అనే త్రిముఖ వ్యూహాన్ని పక్కాగా అమలు చేయాలి.

కమ్యూనికేషన్ వేగవంతం చేయడానికి ఎన్నికల సమయంలో అత్యాధునిక ఆడియో–వీడియో సాంకేతిక సదుపాయాలతో ఒక ప్రత్యేక 'మీడియా సెంటర్' లేదా 'వార్ రూమ్'ను ఏర్పాటు చేసి జాతీయ వార్తా సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ★★★



# ప్రశిక్షణ మహా అభియాన్-2026 పై సమీక్షా సమావేశం




భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 'పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్–2026' కార్యక్రమాలపై సమీక్షా సమావేశం జరిగింది. జిల్లాల వారీగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల పురోగతిని ఈ సమావేశంలో నిశితంగా పరిశీలించారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన పటిష్ట చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు ఈ వేదికగా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ అధ్యక్షత వహించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఆయన ప్రసంగిస్తూ.. ఏ రాజకీయ పార్టీకైనా క్షేత్రస్థాయిలో నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలే అసలైన బలమని, సమర్థవంతమైన కార్యకర్తల నిర్మాణం వల్లే పార్టీ మనుగడ, అభివృద్ధి ఆధారపడి ఉంటాయని ఉద్ఘాటించారు. జాతీయ భావజాలాన్ని, పార్టీ విధానాలను ప్రతి కార్యకర్త నరనరాన జీర్ణించుకునేలా చేయడమే ఈ ప్రశిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడానికి ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. కేవలం సిద్ధాంతాలు బోధించడమే కాకుండా, కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై వారికి పూర్తి అవగాహన కల్పించడం ఈశిక్షణ ద్వారానే సాధ్యమవుతుందని పీవీఎన్ మాధవ్ వివరించారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ, ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. మండల, జిల్లా స్థాయిలో జరిగిన ప్రశిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంగా, అర్థవంతగా జరిగాయని, నాయకులు క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలను సరిగా అకళింపు చేసుకుని ఆచరించినప్పుడే మంచి ఫలితాలు ఒనగూరుతాయని చెప్పారు.

అనంతరం పార్టీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌జీ మాట్లాడుతూ..పార్టీ విస్తరణలో కార్యకర్తలది అత్యంత కీలకమైన పాత్ర అని పేర్కొన్నారు. నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల స్థాయిలో పార్టీ కార్యక్రమాలు మరింత చురుగ్గా, ఉత్సాహంగా ముందుకు సాగాలంటే సరైన శిక్షణ పొందిన కార్యకర్తలు ఎంతో అవసరమన్నారు. అంకితభావం, కఠినమైన క్రమశిక్షణ, సిద్ధాంతాల పట్ల నిబద్ధత ఉన్న కార్యకర్తల సమష్టి కృషితోనే పార్టీ తన అంతిమ లక్ష్యాలను చేరుకోగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేస్తూ, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన వివిధ ప్రజా అనుకూల కార్యక్రమాలపై వారు కార్యకర్తలకు, కింది స్థాయి నాయకులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయ సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సమావేశం నిర్ణయించింది. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లక్ష్మీ ప్రసన్న, మట్టా ప్రసాద్, దయాకర్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

★ ★ ★

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడమే ఈ శిక్షణ కార్యక్రమాల అంతిమ లక్ష్యమని నాయకత్వం స్పష్టం చేసింది. భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్, భాజపా జాతీయ సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ సంతోష్‌జీ, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌జీతో పాటు రాష్ట్ర మంత్రి శ్రీ సత్యకుమార్, కేంద్ర మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపీలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, పాకా సత్యనారాయణ, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, సి.ఆదినారాయణ రెడ్డి, డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, డాక్టర్ పివి.పార్థసారధి, నడికుదిటి ఈశ్వరరావు, విష్ణు కుమారరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నా రెడ్డి దయాకరరెడ్డి, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, మట్టా ప్రసాద్, రమేష్‌నాయుడు, ఉపాధ్యక్షులు బిట్రా శివన్నారాయణ, తపనా చౌదరి, ఎస్.విష్ణు వర్ధన్‌రెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, పైడి వేణుగోపాల్, గుడిసే దేవానంద్, పి.సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు, మోర్చాల అధ్యక్షులు ఓబీసీమోర్చా అధ్యక్షులు రొంగల గోపీ శ్రీనివాస్, యువమోర్చా సునిల్‌రెడ్డి, ఎస్సీమోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, అధికార ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. పార్టీ పదాధికారులు, క్రియాశీల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# పరివర్తనాత్మక పాలనలో పన్నెండేళ్లు





**ఎన్. మధుకర్ జీ,**
**బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి**

గౌరవనీయులైన ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం పన్నెండేళ్ల పరివర్తనాత్మక ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటోంది. ఈ కాలంలో మౌలిక సదుపాయాల నిర్మాణం, సంక్షేమ పథకాల అమలు, ఆర్థిక వృద్ధి, సాంకేతిక పరివర్తన, జాతీయ భద్రత వంటి పలు రంగాల లో దేశం అపూర్వమైన పురోగతిని సాధించింది. పేదలకు గౌరవం కల్పించడం మొదలుకొని ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల నిర్మాణం వరకు, యువతకు కొత్త అవకాశాల సృష్టి మొదలుకొని ప్రభుత్వ ఫలాలు చివరి వ్యక్తికి చేరడం వరకు మోదీ ప్రభుత్వం పాలన తీరును సమూలంగా మార్చింది.

ఆంధ్రప్రదేశ్‌కు ఈ పన్నెండేళ్లు ఎంతో కీలకమైనవి. నిరంతర ఆర్థికసహాయం, భారీ పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాల అమలు, పారిశ్రామిక అభివృద్ధి ద్వారా రాష్ట్ర అభివృద్ధి గమనాన్ని తీర్చిదిద్దడంలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించింది. నేడు కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ వేగవంతమైన అభివృద్ధిలో కొత్త శకంలోకి అడుగు పెడుతోంది.

## కేంద్రం అందించిన అపూర్వ ఆర్థిక మద్దతు

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. 2004 నుండి 2014 మధ్య అవిభక్త ఆంధ్రప్రదేశ్ కేంద్ర పన్నుల వాటాగా రూ.1,32,000 కోట్లుపొందింది. అదే 2014 నుండి 2027 మధ్య ఈ మొత్తం రూ.4,05,0 00 కోట్లు పొందింది. ఇది 206 శాతానికి పైగా వృద్ధిని సూచిస్తుంది. అదే విధంగా కేంద్రం నుండి అందిన సహాయ గ్రాంట్లు 2004-14 కాలంలో రూ.78,112 కోట్లు నుండి, 2014-27 నాటికి రూ.3,32,000 పెరిగాయి. ఇది 325 శాతం పెరుగుదల. పెరిగిన నిధుల బదిలీలు, జరుగుతున్న అభివృద్ధి పనులు రాష్ట్ర సామర్థ్యాన్ని బలోపేతం చేశాయి.

## మౌలిక సదుపాయాల కల్పన

ఆర్థిక వృద్ధికి మౌలిక సదుపాయాల అభివృద్ధే పునాదని మోదీ ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తోంది. ఆంధ్రప్రదేశ్లో జాతీయ రహదారుల పొడవు 2014లో 4,193 కి.మీ. నుంచి 8,700 కి.మీ.లకు పైగా పెరిగింది. బెంగళూరు-కడప-విజయవాడ వేగవంతమైన మార్గం, విశాఖపట్నం-రాయపూర్ పారిశ్రామిక సంధాన మార్గం, హైదరాబాద్-విశాఖపట్నం కారిడార్ వంటి ప్రధాన ప్రాజె క్టులు రాష్ట్రవ్యాప్తంగా రవాణా అనుసంధానాన్ని రూపుదిద్దుతున్నాయి. భారత్‌మాల పథకం మొదటిదశలో రూ.71,842 కోట్లకు పైగా విలువైన రహదారి ప్రాజెక్టులకు అనుమతి లభించింది. వైమానిక రంగంలో భోగాపురం, దగ్గర్తి, ఓర్వకల్లు దగ్గర కొత్త విమానాశ్రయాలకు అనుమతి లభించింది. తిరుపతి, విజయవాడ విమానాశ్రయాలు అంతర్జాతీయ హోదాకు ఎదిగాయి.

## దక్షిణ కోస్తా జోన్ సాకారం

విశాఖపట్నం కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్ ఏర్పాటు చేయాలన్న చిరకాల డిమాండ్ నెరవేరడం ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక విజయం. రైలు బడ్జెట్ కేటాయింపులు 2009-14 మధ్య వార్షిక సగటున రూ.886 కోట్ల నుంచి 2026 నాటికి రూ.10, 134 కోట్లకు పైగా పెరిగాయి. ప్రస్తుతం రూ.73,743 కోట్ల రూపాయలకు పైగా విలువైన రైలు ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నూరు శాతం రైలు విద్యుద్దీకరణ సాధించింది. డబ్లింగ్ నిర్మాణం, కొత్త మార్గాల ఏర్పాటు, స్థానకాల పునరాభివృద్ధి పనులు వేగంగా పురోగమిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా, దక్షిణ కోస్తా రైలు విభాగం కార్యకలాపాలు ప్రారంభించి ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రజల దశాబ్దాల నాటి ఆకాంక్షను నెరవేర్చింది. రైలు రవాణాను బలోపేతం చేసి ఆర్థిక కార్యకలాపాలను పెంచుతోంది.

## విస్తృత, పారదర్శక సంక్షేమం

మోదీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల జీవితాలను నేరుగా మెరుగుపరిచాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇరవై ఒక లక్షలకు పైగా ఇళ్లు మంజూరయ్యాయి. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద రూ.2.68 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందుతున్నాయి. ప్రధానమంత్రి రైతు సమ్మాన నిధి ద్వారా 41 లక్షల మందికి పైగా రైతుల


కు ప్రత్యక్ష ఆదాయ సహాయం అందుతోంది. 1,69 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరిచారు. ఆయుష్మాన్ భారత్ పథకం రూ.1,86 లక్షలకు పైగా లబ్ధిదారులకు ఆరోగ్య సంరక్షణ భద్రత కల్పించింది. జల జీవన్ పథకం ద్వారా 71 లక్షల గ్రామీణ గృహాలకు నీటి కుళాయి కనెక్షన్లు వేశారు. రూ.1,36,000 కోట్ల రూపాయలకు పైగా విలువైన ముద్ర రుణాలు లబ్దిదారులకు అందించారు.

## రైతులు, మహిళలు, గ్రామీణ వర్గాల సాధికారత

వ్యవసాయ రంగంలో మోదీ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ రైతులకు బహుముఖ ప్రయోజనాలు చేకూర్చాయి. రైతు సమ్మాన నిధి ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సహాయం, కిసాన్ రుణ పత్రం పథకం ద్వారా సులభతర రుణాలు, పంట బీమా పథకం ద్వారా ఆర్థిక భద్రత ఇవన్నీ రైతుల జీవనాన్ని సుభిక్షంగా మార్చాయి. ఇ-నామ్ వేదిక ద్వారా రైతులు దేశ వ్యాప్తంగా మార్కెట్లకు నేరుగా అనుసంధానమవుతున్నారు. మధ్యవర్తుల పాత్ర తగ్గి మెరుగైన ధరలు లభిస్తున్నాయి. మహిళా సాధికారత మోదీ ప్రభుత్వ విధాన కేంద్రంగా నిలిచింది. పొదుపు సంఘాల బలోపేతం ద్వారా గ్రామీణ మహిళలు ఆర్థికస్వావలంబన సాధిస్తున్నారు. ఉజ్వల యోజన కింద లక్షలాది మంది మహిళలకు ఉచిత వంట వాయువు కనెక్షన్లు లభించడంతో వంట పొగ బాధ నుండి విముక్తిపొందారు. మహిళల పేరిట ఇళ్లను నమోదు చేయడంతో వారి ఆస్తి హక్కులను పటిష్టం అయింది.

## పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక వాతావరణాన్ని మెరుగుపరచడంలో కేంద్ర-రాష్ట్ర సమన్వయం కీలక పాత్ర పోషించింది. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక సంధాన మార్గం భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. అర్ధవాహక పరికరాలు, మందుల తయారీ, రక్షణ ఉత్పత్తి, పునరుత్పాదక శక్తి రంగాలలో ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకుపోతోంది. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు కేంద్ర మద్ద




తు, అమరావతి రాజధాని నగర నిర్మాణానికి ప్రోత్సాహం ఇవి రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యమైన అంశాలు. పోలవరం పూర్తయిన తర్వాత లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కూడా సాధ్యమవుతుంది.

## సాంకేతిక పరివర్తన, విద్య, నైపుణ్యాభివృద్ధి

సాంకేతిక భారత్ పథకం ఆంధ్రప్రదేశ్లో సమాజ మార్పులు తీసుకొచ్చింది. గ్రామాలకు అత్యంత వేగవంత అంతర్జాలం, సేవా కేంద్రాల ద్వారా అన్ని ప్రభుత్వసేవలు అందుబాటులోకి వచ్చాయి. తక్షణ చెల్లింపు వ్యవస్థ, ప్రత్యక్ష నిధుల బదిలీ ద్వారా సంక్షేమ నిధులు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయి. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ ఫలాలు పంపిణీ కావడం ఈ సాంకేతిక పరివర్తన యొక్క అత్యంత ముఖ్యమైన ఫలితం. యువత భవిష్యత్తు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేసింది. ఆంధ్రప్రదేశ్లో భారతీయ సాంకేతిక సంస్థ, జాతీయ సాంకేతిక సంస్థ, కేంద్రీయ ఆరోగ్య శాస్త్ర సంస్థ, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకొచ్చింది. నవీన నైపుణ్యాభివృద్ధి పథకం ద్వారా లక్షలాది మంది యువకులు శిక్షణ పొందారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా యువ వ్యాపారవేత్తలు కొత్త సంస్థలు ప్రారంభించే దిశగా ప్రోత్సాహం పొందుతున్నారు. పునరుత్పాదక శక్తి రంగంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రగాముల్లో ఒకటిగా నిలుస్తోంది.

## సహకారానికి నూతన నమూనా

'రెండు చోదక శక్తుల ప్రభుత్వం' అంటే కేవలం రాజకీయ నినాదం మాత్రమే కాదు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే లక్ష్యంతో, ఒకే దిశలో పనిచేసే ప్రభుత్వ సహకార నమూనా. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన విశేష పరిపాలన అనుభవంతో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువత స్పందన అర్థం చేసుకోగల శక్తితో ఇద్దరూ కేంద్రంలో మోదీ ప్రభుత్వంతో కలిసి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఈ సమన్వయం వల్ల నిలిచి ఉన్న కేంద్ర ప్రాజెక్టులు వేగంగా అమలవుతున్నాయి. రాష్ట్రానికి రావాల్సిన నిధులు సకాలంలో అందుతున్నాయి. కొత్త పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మద్దతుతో ముందుకు సాగుతోంది.

## భవిష్యత్తు దిశ: వికసిత ఆంధ్రప్రదేశ్

2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదగాలన్న స్వప్నానికి ఆంధ్రప్రదేశ్ ముందు అనేక అవకాశాలున్నాయి. అమరావతి రాజధాని నగర నిర్మాణం పూర్తికావడంతో రాష్ట్రం పాలనాపరంగా సుస్థిరత సాధిస్తుంది. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడిగా పనిచేస్తుంది. పారిశ్రామిక కారిడార్లు ఉపాధి అవకాశాలను పెంచుతాయి. విద్య, ఆరోగ్యం, సాంకేతిక రంగాలలో పెట్టుబడులు మానవ వనరుల అభివృద్ధికి దోహదపడతాయి.

## పరివర్తనాత్మక పాలనలో పన్నెండేళ్లు

ఈ 12 ఏళ్లలో లక్షలాది పేద కుటుంబాలు ఇళ్లు పొందాయి. కోట్లాది మందికి ఆహార భద్రత లభించింది. రైతులు ఆర్థిక సహాయం పొందారు. మహిళలు సాధికారత సాధించారు. యువత కలలు నెరవేరాయి. ఆంధ్రప్రదేశ్ విషయంలో ఈ ప్రయాణం ఇంకా పూర్తి కాలేదు. వేగవంతమైన దశలో అడుగుపెడుతోంది. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు-పవన్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో నడిచే ఈ సంకల్పం నెరవేరాలని, రాష్ట్రం అభివృద్ధిలో కొత్త శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షిద్దాం.

**జై ఆంధ్రప్రదేశ్! జై భారత్!**

# నరేంద్ర మోదీ - భారతీయ జనతా పార్టీ అజేయ ప్రస్థానం



**మూల రచయిత: బిల్ డ్రెక్సెల్ (హడ్సన్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ ఫెలో) - వాషింగ్టన్ పోస్ట్ పత్రిక సౌజన్యంతో.**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశ రాజకీయ ముఖచిత్రం గత దశాబ్ద కాలంగా ఊహించని మలుపులు తిరుగుతోంది. మునుపెన్నడూలేని విధంగా ఒకబలమైన రాజకీయ శక్తి దేశాన్ని నడిపిస్తోంది. అదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ. ఈ రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తే, ఎన్నో ఆశ్చర్యకరమైన వాస్తవాలు, విమర్శకులు సైతం అంగీకరించక తప్పని రాజకీయ వ్యూహాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఈ వ్యాసం ద్వారా ఆ రాజకీయ ప్రస్థానాన్ని, దాని వెనుక ఉన్న వ్యూహాలను, వాస్తవాలను లోతుగా విశ్లేషిద్దాం.

పాశ్చాత్య ఉదారవాదుల అపోహలు, వాస్తవాలు

పాశ్చాత్య దేశాలకు చెందిన ఉదారవాదులు, అలాగే భారతదేశంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకులు చాలా కాలంగా ఒక బలమైన సిద్ధాంతాన్ని గుడ్డిగా నమ్ముతూ వచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని వారు కేవలం ఒక నిరంకుశ పాలకుడిగా మాత్రమే భావించారు. భారతదేశం అనేది అనేక మతాలు, కులాలు, భాషలు, సంస్కృతుల కలయిక అని, ఇంతటి అపారమైన వైవిధ్యం, భిన్నత్వం ఉన్న దేశంలో ఒకే నాయకుడి బలమైన పాలన సాధ్యం కాదని వారు గట్టిగా విశ్వసించారు. ఒక నిరంకుశ తరహా పాలన భారతదేశపు ప్రజాస్వామ్య నిర్మాణానికి విరుద్ధమని, అందువల్ల మోదీ అనుసరిస్తున్న ఉదారవాద వ్యతిరేక విధానాలు, సాంస్కృతిక జాతీయవాదం ఏదో ఒకరోజు సహజంగానే కుప్పకూలిపోతాయని వారు తమను తాము ఓదార్చుకున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో జరుగుతున్నది వేరు. భారతదేశంలో ఇటీవల జరిగిన వివిధ ఎన్నికల ఫలితాలు వారి సిద్ధాంతాలకు, అపోహలకు అతిపెద్ద ఎదురుదెబ్బగా భావించవచ్చు. చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన భాజపా, అమెరికాలోని కాలిఫోర్నియా, టెక్సాస్, న్యూయార్క్ రాష్ట్రాల మొత్తం జనాభాను కలిపితే ఎంత అవుతుందో, అంతకంటే ఎక్కువ జనాభా నివసించే ఒక బృహత్తరమైన రాష్ట్రాన్ని కైవసం చేసుకుంది. ఈ రాష్ట్రం కేవలం జనాభాలోనే కాదు, తీవ్రమైన స్వతంత్ర భావాలు కలిగినది. సాంస్కృతికంగా ఎంతో భిన్నమైనది. ఇలాంటి ఒక విలక్షణమైన రాష్ట్రాన్ని కైవసం చేసుకోవడం భారతీయ జనతా పార్టీకి అసాధ్యం అని రాజకీయ పండితులు అందరూ భావించారు. కానీ ఆ పార్టీ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించింది.

## పశ్చిమ బెంగాల్: భిన్నత్వంలో ఏకత్వం సాధించిన తీరు

ఈ తాజా రాజకీయ పరాజయాల నుంచి ప్రతిపక్షాలు సరైన పాఠాలు నేర్చుకోవడానికి ప్రయత్నించడం ఇప్పుడు అత్యంత ఆవశ్యకం. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరిగిన ఓటింగ్ సరళి కేవలం ఒక రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మాత్రమే మార్చలేదు, అది మొత్తం జాతీయ రాజకీయాల గతిని కూడా మార్చివేసింది. దశాబ్దాలుగా, భారతదేశంలోని అత్యంత శక్తివంతమైన ప్రాంతీయ పార్టీలు భారతీయ జనతా పార్టీ జాతీయ విస్తరణకు అతిపెద్ద అడ్డంకిగా ఉంటూ వచ్చాయి. ఈ ప్రాంతీయ పార్టీలు స్థానికంగా ప్రజల్లో బాగా పాతుకుపోయిన బలమైన రాజకీయ యంత్రాంగాలను కలిగి ఉన్నాయి. వారి రాష్ట్రాల భాష, ప్రాంతీయ గుర్తింపు, సంస్కృతిలో వారు అపారమైన ప్రావీణ్యం కలిగి ఉండటం వల్ల, భాజపా యొక్క ప్రధాన ఉత్తరాది, హిందీ మాట్లాడే సంస్కృతి ఆయా రాష్ట్రాల్లోకి చొచ్చుకుపోవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన తృణమూల్ కాంగ్రెస్, బలీయమైన నాయకురాలు మమతా బెనర్జీ నేతృత్వంలో, ఈ ప్రాంతీయ పార్టీలలో అత్యంత ప్రముఖమైనదిగా నిలిచింది. భారతదేశ బహుళత్వం ఏ ఒక్క పార్టీకైనా కలుపుకుపోవడానికి చాలా విస్తృతమైనదని, అందులోనూ సాంస్కృతిక హిందూ జాతీయవాదం యొక్క నిర్దిష్టమైన దృక్పథాన్ని ముందుకు నెట్టే భాజపా లాంటి పార్టీకి ఇది అసాధ్యం అనే ఆలోచనకు ఈ ప్రాంతీయ పార్టీల ఉనికి ఒక రకమైన విశ్వసనీయతను ఇచ్చింది. కానీ, మమతా బెనర్జీ ప్రాబల్యాన్ని దీటుగా ఎదుర్కోవడం ద్వారా, తనను నియంత్రించాలనుకున్న ప్రాంతీయ, భాషా, సాంస్కృతిక అడ్డంకులను తాను ఇప్పుడు సమర్థవంతంగా ఛేదించగలనని భాజపా స్పష్టంగా నిరూపించింది.

## అపూర్వమైన గణాంకాలు, ప్రపంచ ఆమోదం

ఈ విజయాలకు ముందే, భారతీయ జనతా పార్టీ యొక్క అపూర్వమైన ఎదుగుదల వెనుక ఉ

న్న గణాంకాలు ప్రపంచ దేశాలను సైతం ఆశ్చర్యపరిచాయి. ఆ గణాంకాలను పరిశీలిస్తే, ప్రపంచంలోనే భాజపా నేడు అత్యధికంగా పద్నాలుగు కోట్లకంటే ఎక్కువమంది సభ్యులను కలిగి ఉంది. ఇది తన ఏకైక ప్రత్యర్థిగా భావించే చైనా దేశపు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ సంఖ్యను సైతం 40 శాతం మేర అధిగమించి అతిపెద్ద పార్టీగా భాజపా చరిత్ర సృష్టించింది. ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో ఏ ఇతర రాజకీయ నాయకుడికి రానన్ని ఓట్లు, వందల మిలియన్ల మెజారిటీతో నరేంద్ర మోదీకి దక్కాయి. మోదీ తన పదవీకాలం సుదీర్ఘంగా కొనసాగుతున్నప్పటికీ, అంతర్జాతీయ సర్వే సంస్థ అయిన 'మార్నింగ్ కన్సల్ట్' నిర్వహించే ప్రపంచ నాయకుల ఆమోద యోగ్యత (గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్) జాబితాలో ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకుల కంటే కూడా చాలా సంవత్సరాలుగా అత్యుత్తమ పనితీరు కనబరుస్తూ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. నిజమైన ప్రజా స్వామ్యంలో ప్రజల మద్దతును, అధికారాన్ని సూచించే కొలమానాల ప్రకారంచూస్తే, 'హిందూ మితవాద' (హిందూ రైట్) ఉద్యమం అనేది ఇప్పటికే సమకాలీన ప్రపంచంలో అత్యంత విజయవంతమైన రాజకీయ ఉద్యమంగా రూపుదిద్దుకుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

## ప్రతిపక్షాల విమర్శలు, రేగుతున్న వివాదాలు

అయితే, ఈ అప్రతిహత విజయాలకు వ్యతిరేకంగా విమర్శకులు, ప్రతిపక్షాలు కొన్ని బలమైన వాదనలు వినిపిస్తున్నారు. కేవలం ఎన్నికల విజయాలు, ఓట్లసంఖ్య మాత్రమే ప్రజాస్వామ్య బలాన్ని కొలవడానికి ఏకైకమార్గం కాదని వారు తీవ్రంగా వాదిస్తారు. భారతీయ జనతా పార్టీ, దాని వెనుక ఉన్న విస్తృత హిందూ జాతీయవాద ఉద్యమం భారతదేశం యొక్క ఉదారవాద స్వతంత్ర సంస్థలను, పత్రికా స్వేచ్ఛను, బహుళత్వ సామాజిక నిర్మాణాన్ని క్రమంగా నాశనం చేశాయని వారు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు.

అంతేకాకుండా, భాజపా పాలనలో మైనారిటీ వర్గాలపై హింస, వివక్ష పెరుగుతోందని వారు విమర్శిస్తున్నారు. ఎన్నికల సమయంలో వాడే బ్యాలెట్‌లు, ఓటింగ్ యంత్రాలు అన్నీ పారదర్శకంగా లేవని కూడా వారు ఆరోపిస్తున్నారు. స్వతంత్ర సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని భాజపా తమకు అనుకూలం గా మార్చుకుందని, అలాగే పార్టీకి భారీ ఆర్థిక ప్రయోజనాలను చేకూర్చే విరాళాల పథకాలను వ్యూహాత్మకంగా రూపొందించడం ద్వారా పోటీ లో విజయాన్ని పూర్తిగా సొంతం చేసుకుందని విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు, పశ్చిమ బెంగాల్ ఎన్నికల సమయంలో, భారత ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా నుండి సుమారు తొంభై లక్షల (9 మిలియన్ల) పేర్లను అంటే రాష్ట్రమొత్తం ఓటర్లలో సుమారు పన్నెండు శాతాన్ని అనూహ్యంగా తొలగించినతర్వాత పెద్ద వివాదం తలెత్తింది. నకిలీ, అనర్హమైన లేదా మరణిం చిన ఓటర్లను చట్టబద్ధంగానే తొలగించడాన్ని భాజపా మద్దతుదారులు గట్టిగా సమర్థించారు. కానీ ప్రతిపక్షాలకు ప్రధానంగా ఓటువేసే ముస్లిం మైనారిటీ వర్గాలను ఓటింగ్‌కు దూరం చేయడానికి ఉద్దేశపూర్వకంగా ప్రయోగించిన ఒక రాజకీయ ఆయుధమని విమర్శకులు దీనిని తీవ్రంగా ఖండించారు. అయినప్పటికీ, కేవలం ఇలాంటి ఎన్నికల వ్యూహరచన (ఎలక్టోరల్ ఇంజనీరింగ్) మాత్రమే భాజపా సాధిస్తున్న మహా విజయాలకు ఏకైక కారణం అని మనం పూర్తిగా చెప్పలేము. ఆ పార్టీ పశ్చిమ బెంగాల్ స్థానాల్లో మూడింట రెండొంతుల కంటే ఎక్కువ స్థానాలను కైవసం చేసుకుని రాజకీయ సంచలనం సృష్టించింది. కేవలం యాభైసంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలోనే భాజపా ఒక అట్టడుగుస్థాయి నుండి ఈ రోజు ఏకంగా ఇరవై ఒక్క (21) రాష్ట్రాలకు నాయ కత్వం వహించే అద్భుతమైన స్థాయికి ఎదిగింది. అదే సమయంలో, భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఒకప్పటి మహా వృక్షం లాంటి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాత్రం నేడు కేవలం నాలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమిత మై అత్యంత దయనీయ స్థితికి చేరుకుంది.

## విధానాలు, పునాదులలో వ్యత్యాసాలు

ఈ రెండు జాతీయ ప్రధాన పార్టీల మధ్య ఉన్న వ్యత్యాసం చాలా భిన్నమైనది. స్పష్టమైనది. భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయ ఆధిపత్యాన్ని వారసత్వంగా పొందింది. స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించి ఆధిపత్యం సంపాదించింది. ఇంగ్లీష్ మాట్లాడే ఉన్నత వర్గాల మద్దతుతో సంస్థలను నిర్మించింది. కేంద్ర నాయకత్వంపై మాత్రమే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. భారతీయ జనతా పార్టీ తన ఆధిపత్యాన్ని ఎంతో కష్టపడి స్వయంగా నిర్మించుకుంది. దశాబ్దాల పాటు క్షేత్రస్థాయిలో కష్టపడి పునాది స్థాయి నుండి ఎదిగింది. కులాలు, భాషలు, ప్రాంతాలు, మత సంప్రదాయాలను కలిపే కూటమిని నిర్మించింది. బలమైన సైద్ధాంతిక కార్యకర్తల అనుసంధానంతో పనిచేస్తుంది. భారతీయ జనతా పార్టీ ఇంతటి అసాధారణ ఎదుగుదలకు ప్రధాన పునాది దాని మాతృసంస్థ అయిన 'సంఘ్ పరివార్', దాన్ని "సంస్థా కుటుంబం" అని పిలవవచ్చు. 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' (ఆర్.ఎస్.ఎస్) కు చెందిన ఒక అతిపెద్ద వ్యవస్థ. ఆర్.ఎస్.ఎస్ అనేది వివాదాస్పదమైనా, అత్యంత బలమైన హిందూ జాతీయవాద స్వచ్ఛంద సంస్థ. దీని వయసు ఇప్పుడు దాదాపు ఒక శతాబ్దం (వంద సంవత్సరాలు). ఈ సంస్థకు లక్షల కొద్దీ నిస్వార్థ కార్యకర్తలున్నారు. అలాగే హిందూ సమాజం యొక్క దృక్పథాన్ని పునరుద్ధరించడానికి అంకితమైన డజన్ల కొద్దీ అనుబంధ సంస్థలున్నాయి. ఈ సంస్థల అభివృద్ధి దశాబ్దాలుగా జరిగింది. భాజపాతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ, తాను స్థాపించిన ఇతర సంస్థల బృహత్తర నెట్‌వర్క్ ద్వారా తన హిందూ జాతీయవాద సందేశాన్ని దేశవ్యాప్తంగా మూలమూలలా వ్యాప్తి చేస్తుంది. ఈ అద్భుతమైన నెట్‌వర్క్‌లో భారతదేశపు అతిపెద్ద కార్మిక సంఘం, అతిపెద్ద ప్రైవేట్ పాఠశాలల నెట్‌వర్క్, దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం, హిందూ మత నాయకత్వపు అత్యంత ప్రభావవంతమైన కౌన్సిల్ లాంటి ఎన్నో వ్యవస్థలు అంతర్భాగంగా ఉన్నాయి.

# క్రీడలలో యువత సృష్టిస్తున్న కొత్త చరిత్ర

## ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ మన్‌కీ బాత్ 134 వ భాగం ప్రసంగం...

ప్రధాని శ్రీ నరేంద్రమోడీ దేశంలోని నలుమూలల నుండి సామాన్య ప్రజలు సమాజ శ్రేయస్సు కోసం నిస్వార్థంగా చేస్తున్న సేవలను, వారు తమ తమ రంగాలలో సాధిస్తున్న అసాధారణ విజయాలను ఈ ప్రసంగంలో సవివరంగా దేశ ప్రజలతో పంచుకున్నారు. ప్రజలందరికీ తన హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ, సామాన్యుల అద్భుతమైన పనుల గురించి విన్నప్పుడు తనకు ఎంతో కొత్త స్ఫూర్తి, ప్రేరణ కలుగుతాయని ఆయన ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. దేశం కేవలం ప్రభుత్వాల వల్ల కాకుండా ప్రజల శక్తితోనే ముందుకు సాగుతోందన్న నమ్మకం ఈ అద్భుత సంఘటనల వల్ల మరింతగా బలపడుతుందని ఆయన ఉద్ఘాటించారు.



ముందుగా జార్ఖండ్ రాష్ట్రం రాంచీ నగరంలో జరిగిన జాతీయస్థాయి శారీరకవ్యాయామ క్రీడల గురించి ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి దాదాపు ఎనిమిది వందల మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో నలుగురు అద్భుతమైన యువకులు ఏకంగా నాలుగు జాతీయ స్థాయి నూతన ప్రమాణాలను నెలకొల్పారు. అందులో విశేషంగా వంద మీటర్ల పరుగు పందెంలో అనిమేష్ కుజూర్, గురిందర్‌వీర్ సింగ్ అనే ఇద్దరు యువకులు కేవలం రెండు రోజుల వ్యవధిలోనే పాత చరిత్రను ఏకంగా మూడుసార్లు అధిగమించారు. ప్రధానమంత్రి స్వయంగా ఆ ఇద్దరు యువకులతో దూరవాణి ద్వారా సంభాషించి వారి అపారమైన కష్టాన్ని దేశ ప్రజలకు వివరించారు. ఛత్తీస్‌గఢ్ ప్రాంతానికి చెందిన అనిమేష్ గతంలో కాలిబంతి ఆడేవారు. కరోనా మహమ్మారి విపత్తు సమయంలో తన ఇంటి ప్రాంగణంలోనే పరుగుసాధన మొదలుపెట్టి ఈరోజు అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. అదేవిధంగా భారత నౌకాదళంలో చిన్న స్థాయి అధికారిగా పనిచేస్తున్న గురిందర్‌వీర్ పదిక్షణాలకన్నా తక్కువ సమయంలో పరుగు పూర్తి చేసి దేశంలోనే అత్యంత వేగవంతమైన క్రీడాకారుడిగా నిలిచారు. చిన్నతనంలో తన తండ్రి పతకాలను శుభ్రం చేస్తూ స్ఫూర్తి పొందిన గురిందర్‌వీర్, “భారతీయుల శారీరక నిర్మాణం వేగవంతమైన పరుగుకు అనుకూలించదు” అనే సామాజిక అపోహను తన కఠోర సాధనతో పటాపంచలు చేశారు. వీరు ఇరువురూ ఆట మైదానంలో ఒకరికొకరు గట్టి పోటీదారులుగా ఉంటూనే, క్రీడా మైదానం బయట విశేషమైన మిత్రులుగా ఒకరికి ఒకరు సహాయం చేసుకున్న తీరును, వారిలోని క్రీడా స్ఫూర్తిని ప్రధానమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

దేశవ్యాప్తంగా రోజురోజుకూ విజృంభిస్తున్న వేసవి తీవ్రత నుండి ప్రజలు తమనుతాము కాపాడుకోవాలని, బయటకు వెళ్లే సమయంలో తగినన్ని నీళ్లు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని ప్రధాని సూచించారు. దాహార్తిని తీర్చుకోవడానికి స్థానిక, సాంప్రదాయక పానీయాల వైపు మొగ్గుచూపాలని ఆయన కోరారు. ఉత్తర భారతదేశంలో లభించే పచ్చి మామిడి పానీయం, పంజాబ్ హర్యానా రాష్ట్రాలకు ప్రత్యేకమైన తీపి పెరుగు పానీయం, రాజస్థాన్ గుజరాత్ రాష్ట్రాలలో ప్రతి భోజనంలో తీసుకునే మజ్జిగ, బీహార్ ఉత్తర ప్రదేశ్‌లలో తక్షణ శక్తినిచ్చే సత్తు పానీయం, దక్షిణ భారతదేశంలో విశేషంగా వినియోగించే పానకం, మజ్జిగ, నీర్ మోర్, గోవా కొంకణ్ ప్రాంతాలకు చెందిన కోకుమ్, సోల్ కఢి వంటి సహజసిద్ధమైన పానీయాలను ఆయన ఉదహరించారు. వీటికి మార్కెట్లో ఏ విధమైన వ్యాపార గుర్తింపు లేకపోయినా ఇవన్నీ ఏకభారత శ్రేష్ఠభారతస్ఫూర్తికి గొప్ప ప్రతీకలని ఆయన తెలిపారు. వేసవికాలం రాగానే ప్రతి ఇంటా విశేషంగా వినిపించే ఏకైక పండు మామిడి గురించి కూడా ప్రధాని సోదాహరణంగా వివరించారు. మహారాష్ట్రలో అల్ఫోన్సో, గుజరాత్‌లో కేసర్, ఉత్తరప్రదేశ్‌లో దశహరి, బీహార్‌లో జర్దాలూ, పండిన తర్వాత కూడా ఆకుపచ్చగానే ఉండే కాశీ ప్రాంతపు లంగ్రా రకాలను ఆయన గుర్తుచేశారు. దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లో పండే బంగనపల్లె, తోతాపురి, బెంగాల్‌కు చెందిన హిమసాగర్, ఒడిశా ప్రాంతపు సువర్ణరేఖ రకాల మాధుర్యాన్ని గురించి ఆయన

మాట్లాడారు. మామిడి కీర్తిని పల్లెటూరి నుండి ఖండాంతరాల కు తీసుకువెళుతూ దేశ వ్యవసా-య ఆర్థిక వ్యవస్థ కు వెన్నెముకగా నిలుస్తున్న రైతులందరికీ ఆయ న కృతజ్ఞతలు తెలిపారు.

వేసవి సెలవుల్లో పిల్లలు చేరదగిన ఒక అద్భుత మైన శిక్షణా కేంద్రం గురించి ప్రధాని ఒక చక్క టి ఉదాహరణ చెప్పారు. కేరళ రాష్ట్రం ఆలువా ప్రాంతానికి చెందిన సాజి వలాశేరిల్ చేస్తున్న నిస్వార్థ సేవను ఆయన ఎంతగానో కొనియాడా రు. గతంలో జరిగిన ఒక పడవ ప్రమాదంలో ఎంతోమంది అమాయక పిల్లలు ప్రాణాలు కోల్పో యిన సంఘటన సాజి మనసును తీవ్రంగా కల చివేసింది. భవిష్యత్తులో పిల్లలందరికీ ఈత వస్తే జలగండం నుండి ప్రాణాలు సులభంగా కాపాడు కోవచ్చనే సదుద్దేశ్యంతో ఆయన నదిలోనే ఒక ఉ చిత ఈత శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఎలాంటి రుసుము లేకుండా ఇప్పటివరకు పది హేను వేలమందికి పైగా శిక్షణ ఇవ్వడమే కాకుం డా, కంటిచూపు లేదా శారీరక వైకల్యం ఉన్న పిల్లలకు కూడా ఆయన ఈత నేర్పించడం ఆయ న దృఢ సంకల్పానికి ఒక గొప్ప నిదర్శనంగా నిలిచింది. మంచి సంకల్పం ఉంటే సేవ చేయ డానికి గొప్ప వనరులు అవసరం లేదని ఆయన నిరూపించారు.

**భారతదేశ ప్రాచీన వారసత్వ సంపద**

మనదేశ సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా అపారమైన గుర్తింపు పొందడంపట్ల ప్రధాని ఎంతో ఆనందం వ్యక్తంచేశారు. ఆయన ఐరోపా ఖండంలోని నెదర్లాండ్స్ దేశాన్ని సందర్శించినప్పుడు చోళు లకాలం నాటి పురాతన రాగి శాసనాలను ఆ దేశ ప్రధానమంత్రి భారతదేశానికి అత్యంత లాంఛనంగా తిరిగి ఇచ్చారు. మొదటి రాజేంద్ర చోళుడు తన తండ్రి వాగ్దానాన్ని నెరవేరుస్తూ నైమంగళం అనే ఒక గ్రామాన్ని బౌద్ధ మఠానికి దానం చేసిన విషయాలను, నాటి చోళ సామ్రా జ్యపు బలమైన సముద్ర ఆధిపత్యాన్నీ ఈ రాగి శాసనాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. అదే కోవలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని మల్హార్ ప్రాంతం లో పాండువంశానికి చెందిన మహర్షి బాలార్జు నుని పాలనా కాలం నాటి మూడు పురాతన రాగి శాసనాలు ఇటీవల బయటపడ్డాయి. ఆరవ శతాబ్దానికిచెందిన ఈ శాసనాలు ప్రాచీన బ్రాహ్మీ పాలి భాషలలో రాయబడి ఆనాటి పరిపాలన, స్థానికసంస్కృతిని నేటి యువతరానికి పరిచయం చేస్తున్నాయని ఆయన తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు.

ఖగోళ శాస్త్రం పట్ల భారతీయ యువతలో విశే షంగా పెరుగుతున్న ఆసక్తిని ప్రధానమంత్రి ఎం తో ఉత్సాహంగా స్వాగతించారు. నక్షత్రాలు, విశా లమైన ఆకాశం గురించి తెలుసుకోవడానికి నేడు దేశంలోని వివిధ నగరాలలో యువత అనేక ప్రత్యేక కూటములు ఏర్పాటు చేసుకున్నారు. బెం గళూరు నగరానికి చెందిన ఒక అంతరిక్ష పరిశీ లనాసంస్థ పల్లెటూళ్లలో అవగాహనా కార్యక్రమా లు నిరంతరం చేపడుతోంది. కేరళ, రాజ్‌కోట్ ప్రాంతాలలో యువత ఆకాశాన్ని చూసే దూరద ర్శినులు సొంతంగా తయారు చేసుకుంటూ రాత్రి పూట నక్షత్రాలను అత్యంత ఆసక్తిగా పరిశీలించ డం ప్రారంభించారు. పుణేలోని పురాతన జ్యోతి ర్విద్యా సంస్థ విద్యార్థులకు ప్రత్యేక గ్రంథాలయా లు, పరిశీలనా వసతులు కల్పిస్తోంది. సెలవు దినాలలో దేశ యువత ఇలాంటి వినూత్న వ్యా పకా లను అలవరచుకుని అంతరిక్ష విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉత్తరప్రదేశ్ లో గంగానదికి చెందిన ఒక అరుదైన మత్స్యజా తి జీవిని రక్షించినతీరును ప్రధాని ఒక దృశ్యమా లిక ద్వారా సోదాహరణంగా వివరించారు. ఒక సన్నటి నీటి కాలువలో ప్రమాదవశాత్తు చిక్కుకు న్న ఆ అమాయక జలచరాన్ని నమామి గంగే పథకం కింద ప్రవేశపెట్టిన ఒక ప్రత్యేక ప్రాణరక్ష క వాహనం ద్వారా సుమారు పదమూడు గంట ల పాటు కష్టపడి శ్రమించి రక్షించారు. ప్రాణవాయువుతో కూడిన ఈ సంచార ఆసుపత్రి నదిలోని అరుదైన జీవవైవిధ్యాన్ని కాపాడటంలో నేడు కీలక పాత్ర పోషించింది. జల సంరక్షణ విషయంలో కూడా సాధారణ పౌరుల అద్భుత మైన చొరవను ఆయన ప్రశంసించారు. ఉత్తర ప్రదేశ్ బస్తీ జిల్లాకు చెందిన ఆకాష్ గుప్తా తన స్నేహితులతో కలిసి తమ గ్రామ సమీపంలోని మనోరమ నదిలో పేరుకుపోయిన కృత్రిమ వ్యర్థా లను, పనికిరాని వస్తువులను ఏమాత్రం ఆరోపణ లు చేయకుండా స్వచ్ఛందంగా తొలగించి ఆ నదికి తిరిగి ప్రాణం పోశారు. అదేవిధంగా గోవా రాష్ట్రంలో పదవీ విరమణ పొందిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాలకృష్ణ గారు తమ ప్రాంతంలో సొంతంగా శ్రమించి నీటి గొట్టాలు వేయించి ఎన్నో పేద కుటుంబాలకు సురక్షిత జలాలను అందించారు.

చివరగా తమిళనాడు రాష్ట్రం నాగర్‌కోయిల్‌కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు గిరిజా అమ్మగారి అపారమైన దేశభక్తిని ప్రధాని ముగిం పులో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆమె తాను నిరంతరం పర్యవేక్షిస్తున్న విద్యాసంస్థలలోని విద్యార్థులను చిన్నతనం నుండే జాతీయభావం వైపు విజయవంతంగా నడిపించారు. అందులో భాగంగా ప్రతి విద్యార్థి రోజుకు కేవలం ఒక రూపాయి చొప్పున సంవత్సరానికి సరిగ్గా మూ డు వందల అరవై ఐదు రూపాయలు దేశ సరి హద్దులలో కాపలా కాసే సైనికుల కోసం ఆదా చేశారు. అలా ఆ పాఠశాలల విద్యార్థులందరూ కలిసి సేకరించిన నలభై లక్షల రూపాయల భారీ విరాళ పత్రాన్ని ఆమె ప్రధానమంత్రికి స్వయంగా కలిసి అందజేశారు. మన చుట్టూ ప్రతిరోజూ ఇలాంటి ఎన్నో స్ఫూర్తిదాయకమైన అద్భుత సం ఘటనలు నిశబ్దంగా జరుగుతూనే ఉంటాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సమాజానికి ఏమా త్రం లాభాపేక్ష లేకుండా మేలు చేస్తున్న వారిని వెంటనే గుర్తించి వారిని ప్రోత్సహించడం, వారిని మనకు అత్యుత్తమ ఆదర్శంగా తీసుకుని మన వంతుగా సత్కార్యాలలో పాలుపంచుకోవడం ప్రతి భారతీయ పౌరుడి కనీస బాధ్యత అని ఆయన ఉద్బోధించారు.

# భారత - నెదర్లాండ్స్ సంబంధాలలో నూతన అధ్యాయం



## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెదర్లాండ్స్ పర్యటన:

భారతదేశ విదేశాంగ విధానంలో ఐరోపా దేశాలతో భాగస్వామ్యం అత్యంత కీలకమైనది. ఈ నేపథ్యం లో, నెదర్లాండ్స్ ప్రధానమంత్రి గౌరవ రాబ్ జెటెన్ అధికారిక ఆహ్వానాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని నరేంద్ర మోదీ 2026 మే 15, 16 తేదీల్లో నెదర్లాండ్స్‌లో జరిపిన పర్యటన ఇరు దేశాల దౌత్య సంబంధాలలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి హోదాలో ఆ దేశాన్ని సందర్శించడం ఇది రెండవసారి కావడం విశేషం. రెండు రోజుల పాటు అత్యంత ఆత్మీయ వాతావరణంలో సాగిన ఈ పర్యటన, కేవలం ద్వైపాక్షిక చర్చలకే పరిమితం కాకుండా భవిష్యత్తు ప్రగతికి బలమైన పునాది వేసింది.

**రాజ కుటుంబంతో భేటీ - ఘన స్వాగతం**

మే 16న ది హేగ్ నగరంలోని రాజప్రాసాదంలో నెదర్లాండ్స్‌రాజు విల్లెం అలెగ్జాండర్, రాణి మాక్షి మా దంపతులు భారత ప్రధానికి అత్యంత ఘన మైన, వైభవంగా ఆతిథ్యంఇచ్చారు. ఈ సంద ర్భంగా జరిగిన ప్రత్యేక ద్వైపాక్షిక సమావేశంలో ఇరు దేశాల మధ్య శతాబ్దాల తరబడి నిరంతరా యంగా కొనసాగుతున్న చారిత్రక, వాణిజ్య సం బంధాలను, ప్రజలమధ్య ఉన్న బలమైన అనుబం ధాన్ని ఇరువురు నేతలు గుర్తుచేసుకున్నారు. అనంతరం రాచదంపతులు ప్రధాని మోదీ గౌర వార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక మధ్యాహ్న విందు



లో పాల్గొన్నారు. అదే రోజు సాయంత్రం ఇరు దేశాల ప్రధానమంత్రుల మధ్య ప్రతినిధుల స్థా యి చర్చలు విస్తృతంగా జరిగాయి.

**సంపూర్ణ వ్యూహాత్మక భాగస్వామ్యం - అంతర్జాతీయ శాంతి**

పరస్పర అవగాహన, సుస్థిర విశ్వాసాల పునాది గా ఉన్న తమ చిరకాల స్నేహాన్ని మరింత ఉన్న త శిఖరాలకు తీసుకెళ్తూ, దానిని "సంపూర్ణ వ్యూ హాత్మక భాగస్వామ్యం"గా మార్చాలని ఇద్దరు అగ్రనేతలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

**భద్రతా మండలిలో మార్పులు :** ఐక్యరాజ్యసమితి సూత్రాలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేస్తూ, ప్రస్తుత భౌగోళిక రాజకీయపరిస్థితులకు అనుగు ణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సత్వరమే మార్పులు రావాలని ఆకాంక్షించారు. పునర్వ్యవస్థీకరించిన భద్రతా మండలిలో భారత దేశానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న డిమాం డ్‌కు నెదర్లాండ్స్ సంపూర్ణమద్దతు ప్రకటించింది.

**ప్రపంచ శాంతి :** ఉక్రెయిన్-రష్యా యుద్ధం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, దౌత్య మార్గాలు చర్చలద్వారా తక్షణమే శాంతిని స్థాపించాలని కోరారు. అలాగే పశ్చిమాసియాలో హింస వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు జరుగుతున్న నష్టాన్ని వివరిస్తూ, అక్కడ శాంతి నెలకొనాలని ఆశాభా వం వ్యక్తం చేశారు.

**ఆర్థిక పురోగతి - వాణిజ్య ఒప్పందాలు**

సుస్థిరత, సరికొత్త ఆవిష్కరణలు, దీర్ఘకాలిక ఆర్థి క వృద్ధి అనే ఉమ్మడి లక్ష్యాలతో సాగుతున్న ఇరు దేశాల వాణిజ్య భాగస్వామ్యాన్ని అగ్రనేతలు కొనియాడారు.

**రోటర్‌డామ్ ఓడరేవు వ్యూహాత్మక పాత్ర:**

నెదర్లాండ్స్‌లోని ప్రసిద్ధ రోటర్‌డామ్ భారీ ఓడరే వు భారతీయ ఎగుమతులకు ఐరోపా ఖండంలో కి ప్రవేశించడానికి ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తుందని ఇరు దేశాలు విశ్వసించాయి. దీనికి ప్రతిగా డచ్ కంపెనీలకు భారతదేశం సువిశాల మైన, లాభసాటి విపణిని అందిస్తుందని ప్రధాని మోదీ వివరించారు.

**పాలనాపరమైన ఒప్పందాలు :**

సుంకాల నియంత్రణ అధికారుల మధ్య వేగవం తమైన సమాచార బట్వాడా కోసం, చట్టబద్ధమైన వాణిజ్యాన్ని సరళతరం చేయడం కోసం ఒక కీలక ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అలా గే వినూత్న ఆలోచనలతో వచ్చే అంకుర సంస్థ ల అభివృద్ధికి పూర్తి ప్రోత్సాహం అందించాలని నిశ్చయించారు.

**రక్షణ రంగం - అంతర్జాల భద్రత**

సైనిక రక్షణ రంగంలో భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఇరు దేశాలు ఒక ముఖ్యమైన ఆసక్తి వ్యక్తీకరణ పత్రంపై సంతకాలుచేశాయి. అత్యాధు నిక రక్షణ పరికరాలు, కీలకమైన విడిభాగాల

తయారీలో ఉమ్మడిగా పనిచేయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవాలని నిర్ణయించారు. పెరుగుతున్న అంతర్జాల నేరాలను అరికట్టడానికి జాతీయ భద్రతా సంస్థల మధ్య వార్షిక ప్రాతిపదికన ఉన్నత స్థాయి సంప్రదింపులు జరపడానికి అంగీకారం కుదిరింది. గత సంవత్సరం ఏప్రిల్ లో జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన కిరాతక ఉగ్రవాద దాడిని డచ్ ప్రధాని తీవ్రంగా ఖండించారు. సరిహద్దుల ఆవల నుంచి ప్రేరేపితమవుతున్న ఉగ్రవాదంపై భారత్‌చేస్తున్న పోరాటానికి నెదర్లాండ్స్ ప్రగాఢ మద్దతు ప్రకటించింది. ఉగ్రవాదానికి అందే ఆర్థిక వనరులను పూర్తిగా అడ్డుకోవాలని ప్రపంచదేశాలకు పిలుపునిచ్చారు.

**అత్యాధునిక సాంకేతికత - విద్యా సంబంధాలు**

సమకాలీన ప్రపంచంలో అత్యంత కీలకమైన అర్ధవాహకాల తయారీ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విషయంలో కలిసికట్టుగా అడుగులు వేయడానికి ఒక చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదిరింది. ఇది భారీ పెట్టుబడులకు, పరిశోధనలకు, ప్రతిభావంతులైన నిపుణుల సేవలను పరస్పరం వాడుకోవడానికి మార్గం సుగమం చేస్తుంది.

భారతదేశంలోని ఐఐటీల వంటి అత్యున్నత సాంకేతిక విద్యాసంస్థలు, నెదర్లాండ్స్ దేశపు ప్రముఖ విశ్వవిద్యాలయాల మధ్య విద్యాసంబంధిత అనుసంధాన కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. మారుతున్న భౌగోళిక వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేయడానికి, జల వనరుల సమస్యల పరిష్కారానికి, ఆహార భద్రతను సాధించడానికి అధునాతన అంతరిక్ష విజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకోవాలని ఇరువురు నేతలు తీర్మానించారు.

**హరిత ఇంధనం - జల నిర్వహణ**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా భారతదేశం ప్రారంభించిన అంతర్జాతీయ జీవ ఇంధన కూటమిలో నెదర్లాండ్స్ అధికారికంగా చేరడాన్ని ప్రధాని మోదీ హృదయపూర్వకంగా స్వాగతించారు. వ్యర్థాల నుండి సంపదను సృష్టించే వర్తుల ఆర్థిక



వ్యవస్థపై ఇరుదేశాలు దృష్టి సారించాయి. హరిత ఉదజని ఉత్పత్తి, వినియోగం, ఎగుమతుల దిశగా ఒక సుదీర్ఘ ఉమ్మడి భవిష్యత్ ప్రణాళికను ఆవిష్కరించారు.

**సముద్ర మార్గాలు, వ్యవసాయం, ప్రజారోగ్యం**

సముద్ర వాణిజ్యాన్ని పర్యావరణహితంగా మార్చడానికి ఒక విశిష్టమైన "హరిత సమాచార సాంకేతిక సముద్ర మార్గం" ఏర్పాటు చేయాలని సంకల్పించారు. దీనివల్ల ఓడరేవుల అభివృద్ధి జరిగి సరుకు రవాణా ఖర్చులు తగ్గడమే కాక, వేగవంతమైన సేవలు అందుతాయి. వైద్య ఆరోగ్య రంగంలో అంటువ్యాధులను ఎదుర్కోవడానికి ద్వైపాక్షిక సహకారాన్ని పెంచాలని తీర్మానించారు.

వ్యవసాయ రంగంలో తక్కువ నీటితో గరిష్ట దిగుబడి సాధించే రక్షిత సాగు విధానాలను భారతీయ రైతులకు పరిచయం చేయనున్నారు. బెంగళూరులో పాడి పరిశ్రమ నిపుణులకు శిక్షణ ఇవ్వడానికి నూతన అత్యున్నత ప్రమాణాల కేంద్రాన్ని స్థాపించడానికి, ఉద్యానవన రంగంలో చీడపీడలు లేని నాణ్యమైన నారు మొక్కలను ఉత్పత్తి చేయడానికి ఇరు దేశాల వ్యవసాయ శాఖల మధ్య చారిత్రక అంగీకారం కుదిరింది.

**ప్రజా సంబంధాలు - సాంస్కృతిక ఆదానప్రదానాలు**

ఇరు దేశాల బంధానికి మూలస్తంభం ప్రజల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధమే అని నేతలు స్పష్టం చేశారు. విద్యార్థులు, మేధావులు, వృత్తి నిపుణులు స్వేచ్ఛగా ప్రయాణించడానికి ప్రయాణ అనుమతుల నిబంధనలను సులభతరం చేస్తూ ఒప్పందం చేసుకున్నారు. అదే సమయంలో అక్రమ వలసలను, మానవ అక్రమ రవాణాను కఠినంగా అణచివేయాలని నిర్ణయించారు.

సాంస్కృతిక రంగంలో, పురాతన భారతీయ చరిత్రకు సాక్ష్యంగా నిలిచే చోళుల కాలం నాటి రాగి శాసనాలను నెదర్లాండ్స్ దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయం సగౌరవంగా భారతదేశానికి తిరిగి ఇవ్వడాన్ని నేతలు కొనియాడారు. అలాగే గుజరాత్‌లోని లోథాల్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జాతీయ సముద్రయాన వస్తు ప్రదర్శనశాల అభివృద్ధికి డచ్ నౌకాయాన నిపుణులు సాంకేతిక సహకారం అందించనున్నారు.

అత్యంత స్నేహపూర్వక వాతావరణంలో సాగిన ఈ రెండు రోజుల పర్యటన అన్ని విధాలా నూరు శాతం విజయవంతమైందని ఇరువురు నేతలు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో నెదర్లాండ్స్ ప్రధానమంత్రి వీలైనంత త్వరగా భారతదేశ పర్యటనకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య ఆర్థిక, రక్షణ, సాంకేతిక రంగాలలో సరికొత్త ప్రగతికి బాటలు పరిచింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

★★★

# అరబ్ ఎమిరేట్స్ లో నరేంద్ర మోదీ చారిత్రక పర్యటన



భారతదేశ గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, సంయుక్త అరబ్ఎమిరేట్స్ దేశంలో చేపట్టిన అధికారిక పర్యటన ఇరుదేశాల మధ్య ఉన్న సుదీర్ఘ మైత్రికి ఒక నూతన మైలురాయిగా నిలిచింది. ఈ చారిత్రాత్మక పర్యటన సందర్భంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ భారత ప్రధానమంత్రికి అత్యంత ఆత్మీయంగా, సాంప్రదాయబద్ధంగా లాంఛనప్రాయ స్వాగతం పలికారు. ఈ ఆహ్వానం ఇరు దేశాల మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని, బలమైన బంధాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

ఈ పర్యటన కేవలం ఒక అధికారిక కార్యక్రమంగా కాకుండా, ఆసియా ఖండంలో రెండు ప్రధాన ఆర్థికశక్తులమధ్య వ్యూహాత్మక బంధాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయించింది. గత కొన్ని శతాబ్దాలుగా సాగుతున్న వ్యాపార, సాంస్కృతిక సంబంధాలను ఆధునిక యుగానికి అనుగుణంగా మార్చుకుంటూ, ఇరు దేశాల ప్రగతికి నూతన బాటలు వేయడం ఈ పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశం. చారిత్రకంగా గల్ఫ్ దేశాలతో భారతదేశానికి ఉన్న బంధం కేవలం భౌగోళికమైనది మాత్రమేకాదు, అది ఆత్మీయ అనుబంధాలతో ముడిపడి ఉన్నదని ఈ పర్యటన ద్వారా మరోసారి రుజువైంది.

## ప్రాంతీయ భద్రత - సంఘీభావం

ఈ ద్వైపాక్షిక సమావేశంలో ఇరు దేశాల నాయకులు ప్రాంతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యత కలిగిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా, లోతుగా చర్చలు జరిపారు. సంయుక్త అరబ్ ఎమిరేట్స్ పై ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడులను భారత దేశం తీవ్రస్థాయిలో ఖండించింది. కష్టకాలంలో ఆ దేశ నాయకత్వానికి, అక్కడి ప్రజలకు భారత దేశం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తన సంపూర్ణ సంఘీభావాన్ని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

దీనితో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ఇంధన, ఆహార భద్రతకు అత్యంత కీలకమైన హర్ముజ్ జలసంధి ద్వారా సురక్షితమైన రవాణా సాగడంపై చర్చించారు. ఈ జలసంధి ద్వారా నిరాటంకమైన నౌకాయానానికి హామీ ఇవ్వవలసిన అవసరం ఉందని భారతదేశం తన స్పష్టమైన వైఖరిని ప్రకటించింది. ఈ సముద్ర మార్గం సురక్షితంగా ఉంటేనే ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసు దెబ్బతినకుండా ఉంటుందని, పశ్చిమ ఆసియాలో శాశ్వత శాంతి, స్థిరత్వం నెలకొంటాయని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడానికి రెండు దేశాలు ఉమ్మడిగా పోరాడాల్సిన ఆవశ్యకతను కూడా ఈ సందర్భంగా వారు ప్రధానంగా ప్రస్తావించారు.

## వ్యూహాత్మక ఆర్థిక భాగస్వామ్యం

ఇరు దేశాలమధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన అన్ని రంగాలను ఈ సందర్భంగా సమీక్షించారు. ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, ఆర్థిక సాంకేతికత , మౌలిక వసతుల కల్పన, విద్య, సంస్కృతి, ప్రజా సంబంధాల వంటి అనేక రంగాలలో సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం కావడం పట్ల ఇరువురు నేతలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో కుదుర్చుకున్న సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం సాధించిన అద్భుతమైన విజయాన్ని ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు.

ఈ ఒప్పందం ద్వారా ఇరుదేశాల మధ్య వాణిజ్యం నూతన శిఖరాలకు చేరిందని, సుంకాల తగ్గింపు వల్ల వ్యాపారులకు ఎంతో మేలు జరిగిందని వారు గుర్తించారు. భవిష్యత్తులో ఈ ఆర్థిక బంధాన్ని మరింత విస్తరింపజేస్తూ, ద్వైపాక్షిక వాణిజ్య పరిమాణాన్ని మరింత పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని నిర్ణయించారు. వాణిజ్య రంగంలో ఎదురయ్యే చిన్నపాటి ఆటంకాలను కూడా వెంటనే పరిష్కరించుకునేలా బలమైన యంత్రాంగాన్ని రూపొందించుకోవాలని తీర్మానించారు.

## ఇంధన భద్రత - భారీ పెట్టుబడులు

భారతదేశ ఇంధన భద్రతలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఒక నమ్మకమైన భాగస్వామిగా కొనసాగుతుండటంపై ఇరుదేశాల నాయకులు ప్రశంసలు కురిపించారు. ముడి చమురు, ద్రవీకృత సహజ వాయువు, ద్రవీకృత ఇంధన వాయువు సరఫరాలో ఆ దేశం అందిస్తున్న సహకారం అమోఘమైనది. ఈనేపథ్యంలో భారతీయ వ్యూహాత్మక చమురు నిల్వల పరిమిత సంస్థ , అబుదాబి జాతీయ చమురు సంస్థ మధ్య కుదిరిన వ్యూహాత్మక సహకార ఒప్పందం ప్రకారం, భారతదేశంలో ఉన్న వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను ముప్పై మిలియన్ల ప్రమాణాలకు పెంచనున్నారు.

**రక్షణ, నౌకాయాన రంగ ఒప్పందాలు**

రెండు దేశాల మధ్య ఉన్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో స్థిరమైన, బలమైన రక్షణ సహకారం ఒకముఖ్యమైన భాగమని ఇరువురు నాయకులు అంగీకరించారు. రక్షణ పారిశ్రామిక భాగస్వామ్యం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఆవిష్కరణలు, ఉమ్మడి సైనిక శిక్షణ, సైనిక విన్యాసాలు, నౌకా వాణిజ్య భద్రత, సైబర్ భద్రతను బలోపేతం చేయాలని నిర్ణయించారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో భద్రతను కాపాడటానికి ఈ రక్షణ సహకారం ఎంతో దోహదపడుతుంది.

నౌకాయాన రంగానికి సంబంధించి, భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నౌకా వాణిజ్య అభివృద్ధి నిధి పథకం కింద, గుజరాత్‌లోని వాడినార్ ప్రాంతంలో నౌకల మరమ్మతుల క్లస్టర్ నిర్మాణానికి అవగాహన ఒప్పందం కుదిరింది. కొచ్చిన్ నౌకా నిర్మాణ కేంద్రం, దుబాయ్‌కి చెందిన నౌకా మరమ్మతు సంస్థలమధ్య, అలాగే శ్రామిక శక్తికి అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను అందించడం కోసం ఒక త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. ఇది భారతదేశాన్ని ప్రపంచ నౌకా నిర్మాణ, మరమ్మతుల కేంద్రంగా మార్చడానికి ఉపయోగపడుతుంది.

**సాంకేతిక విప్లవం - వాణిజ్య సరళీకరణ**



సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేలా భారతదేశానికి చెందిన ప్రగతిశీల గణన అభివృద్ధి కేంద్రం, యూఏఈ సాంకేతిక సంస్థలమధ్య కీలకమైన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం 8 ఎక్సాఫ్లాప్ సామర్థ్యం కలిగిన అత్యంత వేగవంతమైన మహా గణన యంత్రాల క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇది కృత్రిమ మేధస్సు, వాతావరణ పరిశోధనలు, జీవ సాంకేతిక శాస్త్ర రంగాలలో పరిశోధనలను మరింత వేగవంతం చేస్తుంది.

అంతర్జాతీయ వాణిజ్యాన్ని మరింత సులభతరం చేసేందుకు 'మైత్రి' అని పిలవబడే అంతర్జాతీయ వాణిజ్య, నియంత్రణ అనుసంధాన ప్రధాన అనువర్తన సాంకేతికతను ఉపయోగించి దృశ్య మాన వాణిజ్య మార్గాన్ని కార్యాచరణలోకి తీసుకురావడాన్ని ఇరువురునేతలు స్వాగతించారు. ఈ ఆధునిక డిజిటల్ వ్యవస్థ ఇరు దేశాలకు చెందిన సుంకాల విభాగాలను, నౌకాశ్రయ అధికారులను ఒకే వేదికపైకి అనుసంధానిస్తుంది, దీనివల్ల కాగిత రహిత లావాదేవీలు సాధ్యమై సమయం, ఖర్చు భారీగా తగ్గుతాయి.



ఈ చారిత్రక పర్యటన ముగింపులో, తనకు అందించిన అద్భుతమైన ఆతిథ్యానికి గాను అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌కు భారత ప్రధానమంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలోనే భారతదేశంలో పర్యటించాల్సిందిగా వారిని ఆహ్వానించారు. ఈ పర్యటన కేవలం రెండు ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందాల వేదిక మాత్రమే కాదు, ఇరు దేశాల ప్రజల ఆకాంక్షలకు, భవిష్యత్తు ప్రగతికి ఒక బలమైన పునాది. ఇంధన భద్రత నుండి నూతన సాంకేతిక ఆవిష్కరణల వరకు ఇరు దేశాలు వేసిన ప్రతి అడుగు భవిష్యత్తు తరాలకు ఒక సురక్షితమైన, సంపన్నమైన వాతావరణాన్ని అందించే దిశగా మైలురాళ్ళుగా నిలిచిపోతాయి.

★ ★ ★

# వ్యూహాత్మక భాగస్వామ్యం వైపు చారిత్రక అడుగులు

## ఇటలీలో నరేంద్ర మోదీ పర్యటన



భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ, ఇటలీ దేశాధినేత జార్జియా మెలోనీ పంపిన ప్రత్యేక ఆహ్వానాన్ని పురస్కరించుకుని ఆ దేశంలో జరిపిన అధికారిక పర్యటన ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. గతంలో జరిగిన ప్రపంచ అగ్రగామి దేశాల శిఖరాగ్ర సమావేశాలు, జీ–20 కూటమి సదస్సుల నేపథ్యంలో ఇరు దేశాల అధినేతల మధ్య ఏర్పడిన సానుకూల వాతావరణం ఈ తాజా పర్యటనతో మరింత బలపడింది. ఈ చారిత్రాత్మక సందర్భంలో, రెండు దేశాల మధ్య ఉన్న మైత్రీ బంధాన్ని 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' (Special Strategic Partnership) స్థాయికి ఉన్నతీకరించాలని ఇరువురు అగ్ర నేతలు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. అత్యున్నత రాజకీయ ప్రతినిధుల పరస్పర పర్యటనలు పెరగడాన్ని స్వాగతిస్తూనే, ఇకపై ప్రతి ఏడాదీ నాయకుల స్థాయిలో వార్షిక సమావేశాలను, సంస్థల స్థాయిలో నిర్దిష్ట చర్చలను క్రమం తప్పకుండా నిర్వహించడానికి వారు పూర్తి స్థాయిలో అంగీకారం తెలిపారు.

### వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక - ఆర్థిక లక్ష్యాలు

గతంలో ఆమోదించిన 'భారత్–ఇటలీ ఉమ్మడి వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక'కు సంబంధించి వివిధ విభాగాల్లో సాధించిన అద్భుతమైన పురోగతిని నేతలు ఇరువురూ ఎంతగానో అభినందించారు. రెండు వేల ఇరవై తొమ్మిదవ సంవత్సరం వరకు అమలులో ఉండే ఈ ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను ఎప్పటికప్పుడు సమీక్షించటంతో పాటుగా, ఇరు దేశాల ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యానికి సరైన మార్గదర్శకత్వాన్ని అందించే ఉద్దేశంతో విదేశాంగ మంత్రుల నేతృత్వంలో ఒక ప్రత్యేక వ్యవస్థను నూతనంగా ఏర్పాటు చేయడానికి వారు సమ్మతించారు.

గత ఏడాది కాలంగా మూడు ఉన్నత స్థాయి వ్యాపార వాణిజ్య సదస్సులు అత్యంత విజయవంతంగా జరిగిన నేపథ్యంలో, ద్వైపాక్షిక ఆర్థిక, పారిశ్రామిక సహకారంలో రోజురోజుకూ పెరుగుతున్న సానుకూల వాతావరణం పట్ల ఇరువురు నేతలు తీవ్ర సంతృప్తి వ్యక్తం చేశారు. మన దేశం ప్రస్తుతం సాధిస్తున్న వేగవంతమైన, సుస్థిరమైన ఆర్థిక వృద్ధి ద్వారా ప్రపంచానికి లభిస్తున్న అవకాశాలను పురస్కరించుకొని, ఐరోపా సమాఖ్య (EU) తో జరుగుతున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల విజయవంతమైన ముగింపును ప్రాతిపదికగా తీసుకుంటూ రెండు వేల ఇరవై తొమ్మిదవ సంవత్సరం నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఏకంగా ఇరవై బిలియన్ల యూరోల భారీ స్థాయికి చేర్చాలనే ఉమ్మడి లక్ష్యాన్ని వారు పునరుద్ఘాటించారు.

### పారిశ్రామిక భాగస్వామ్యం మరియు పెట్టుబడుల విస్తరణ

కీలకమైన రంగాల్లో రెండు దేశాల మధ్య పెట్టుబడుల పెరుగుదలను అగ్రనేతలు మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఏమాత్రం ఒడిదుడుకులు లేని దృఢమైన వస్తు సరఫరా గొలుసులను (Supply Chains) నిర్మించడానికి పారిశ్రామిక, సాంకేతిక భాగస్వామ్యాలను వీలైనంతగా పెంపొందించుకోవాల్సిందిగా తమ దేశాల పారిశ్రామికవేత్తలను వారు ఎంతగానో ప్రోత్సహించారు. ముఖ్యంగా వస్త్ర తయారీ, పర్యావరణహిత స్వచ్ఛ సాంకేతికతలు, అర్ధవాహకాలు (Semiconductors), మోటారు వాహనాలు, ఇంధన రంగం, పర్యాటకం, ఔషధాలు, వైద్య పరికరాలు, ఆధునిక సమాచార విధానాలు, ముడి పదార్థాలు, ఉక్కు, ఓడరేవులు, మౌలిక సదుపాయాల రంగాల్లో మరింత విస్తృతంగా విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశాలను వారు ఇరు చేతులా స్వాగతించారు.

వాణిజ్య సంబంధాలను, దేశీయ ఉత్పాదక సౌకర్యాలను పెంపొందించేందుకు రెండు ప్రభుత్వాలు అందిస్తున్న విధానపరమైన ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు పారిశ్రామిక లోకానికి దిశానిర్దేశం చేశారు. రెండు దేశాలలోని వాటా విక్రయ కేంద్రాలు, పెట్టుబడి సంస్థలు, బ్యాంకులు, బీమా కంపెనీలు, ఇతర ఆర్థిక సంస్థల మధ్య నిరంతర చర్చలు కొనసాగాలని అంగీకరించారు. అంతరిక్ష రంగంలోకి ప్రవేశం, అంతరిక్ష మౌలిక సదుపాయాల రక్షణ వంటి విషయాలపై భవిష్యత్తులో కలిసి పనిచేసే అవకాశాలను అన్వేషించడానికి వారు సిద్ధపడ్డారు.

### రక్షణ - భద్రతా సహకారం

రక్షణ రంగంలో సహకారాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ప్రస్తుతం కొనసాగుతున్న చురుకైన చర్యల పట్ల ఇరువురు ప్రధానమంత్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మంత్రిత్వ శాఖల స్థాయి సమావేశాలు, సైనిక

విభాగాల మధ్య ప్రత్యక్ష కార్యకలాపాలు, శిక్షణా కార్యక్రమాలు, నావికాదళ నౌకల పరస్పర సందర్శనలు ఇందులో భాగమని తెలిపారు. సైనిక వాయు వాహనాలు, నావికాదళ యుద్ధ నౌకలు, ఆయుధాలు, ఆధునిక యుద్ధ పరికరాలు సహా పలు సాంకేతిక పరిజ్ఞానాలను కలిసి అభివృద్ధి చేయడానికి ఒక ఉమ్మడి ఉద్దేశ ప్రకటనను వారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఉమ్మడి రక్షణ కమిటీ కార్యకలాపాలకు తోడ్పాటునిస్తూ, సంవత్సరానికోసారి సైన్యానికి సంబంధించి ఉన్నత స్థాయి నిర్మాణాత్మక చర్చలను నిర్వహించడంలో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. సముద్ర మార్గాల్లో సరుకు రవాణా రంగంలో భద్రతాపరమైన సహకారం, సమన్వయం, అత్యుత్తమ విధానాలను పంచుకోవడాన్ని పెంపొందించే లక్ష్యంతో నౌకా వాణిజ్య భద్రతపై లోతైన చర్చలను ప్రారంభించడానికి ఇరు దేశాల నేతలూ సిద్ధపడ్డారు.

## ఉగ్రవాద నిర్మూలనపై ఉమ్మడి పోరాటం

సరిహద్దుల ఆవల నుంచి ప్రేరేపితమయ్యే ఉగ్రవాదం సహా అన్ని రూపాల్లో, అన్ని వ్యక్తీకరణల్లో ఉన్న తీవ్రవాదాన్ని ఇరువురు నేతలు అత్యంత తీవ్ర సా-ధ్యయిలో ఖండించారు. పహల్గామ్ ప్రాంతంలో జరిగిన కిరాతక ఉగ్రదాడిని వారు గర్హించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆంక్షల పరిధిలో ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సమూహాలు, వాటికి అనుబంధంగా పనిచేస్తున్న ఇతర సంస్థలపై సాగిస్తున్న పోరాటంలో పరస్పర సహకారం పట్ల తమ నిబద్ధతను ఇరువురు నేతలు మరొక్కసారి ప్రపంచానికి చాటిచెప్పారు.

అంతర్జాతీయ ఆర్థిక నేరాల నియంత్రణ సంస్థ నిర్దేశించిన కఠినమైన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉగ్రవాదుల సురక్షిత స్థావరాలను, వారి మౌలిక సదుపాయాలను పూర్తిగా నిర్మూలించడం కోసం అన్ని దేశాలూ తమ వంతు కృషిని కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మన దేశం, ఇటలీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శాశ్వత కార్యాచరణ బృందం తొలి సమావేశాన్ని వారు ఎంతగానో స్వాగతించారు. నేరస్తుల అప్పగింత ఒప్పందం, పరస్పర న్యాయ సహాయ ఒప్పందం సహా ఇతర కీలక ఒప్పందాలు కూడా త్వరలోనే పూర్తవుతాయని వారు ఆకాంక్షించారు.

## మానవ వనరులు, సంస్కృతి - అంతర్జాతీయ అంశాలు

విజ్ఞాన, సాంకేతిక, ఇంజనీరింగ్, గణిత రంగాల్లో చదువుకుంటున్న విద్యార్థులు, పరిశోధకులు, అత్యంత నైపుణ్యం కలిగిన కార్మికుల రాకపోకలను ఇరుదేశాల మధ్య మరింత మెరుగుపరచడానికి నేతలు అంగీకరించారు. ఇందులో భాగంగా మన దేశం నుంచి ఇటలీకి నర్సుల రాకపోకలను అత్యంత సులభతరం చేయడం పైనా ఒక నిర్దిష్టమైన ఉమ్మడి ప్రకటనను వారు జారీ చేశారు. ఇటలీ దేశపు విశ్వవిద్యాలయాల్లో చేరిన భారతీయ విద్యార్థులకు సరైన మార్గనిర్దేశం చేయడం కోసం వినూత్న కార్యక్రమాలను ప్రారంభించడాన్ని వారు అభినందించారు. సామాజిక భద్రతా ఒప్పందంపై జరుగుతున్న చర్చలను ప్రస్తావిస్తూనే, చట్టవిరుద్ధమైన అక్రమ వలసలు, శ్రమ దోపిడీ, మానవ అక్రమ రవాణాల వ్యతిరేక పోరాటంలో సహకారాన్ని బలోపేతం చేసే దిశగా అడుగులు వేశారు.

ద్వైపాక్షిక సంబంధాలకు సంస్కృతి ఒక బలమైన మూలస్తంభమని వారు స్పష్టం చేశారు. గుజరాత్ రాష్ట్రంలోని లోథాల్ ప్రాంతంలో జాతీయ సముద్రయాన వారసత్వ కేంద్రం అభివృద్ధిలో ఇటలీ భాగస్వామ్యం తీసుకోవడాన్ని వారు హర్షించారు. రెండు వేల ఇరవై ఏడవ సంవత్సరాన్ని 'ఇటలీ-భారత్ సంస్కృతి, పర్యాటక సంవత్సరం'గా ఘనంగా జరుపుకోవాలనే తమ ఉద్దేశాన్ని వారు బహిర్గతం చేశారు. ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం పొందిన రెండు దేశాల చారిత్రక ప్రదేశాల మధ్య జంట నగరాల కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని నేతలు ప్రశంసించారు. ఉన్నత విద్యారంగంలో సహకారాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో మన దేశంలో తమ ప్రాంగణాలను ప్రారంభించాల్సిందిగా ప్రధానిమోదీ ఇటలీ అగ్రశ్రేణి సంస్థలను సాదరంగా ఆహ్వానించారు.

## సంస్కరణల ఆవశ్యకత

ఐక్యరాజ్యసమితిని నేటి మారుతున్న వాస్తవ పరిస్థితులకు అనువుగా మార్చేందుకు గానూ అందులో తక్షణమే అవసరమైన సంస్కరణలు అమలు చేయాల్సిన ఆవశ్యకతను ఇరువురు నాయకులు ప్రధానంగా ప్రస్తావించారు. ఆఫ్రికా ఖండానికి ఇరు దేశాలు ఇస్తున్న భారీ ప్రాధాన్యతను గుర్తిస్తూ, విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల్లో ఆఫ్రికా దేశాలతో కలిసి త్రైపాక్షిక కార్యక్రమాల్లో పనిచేయడానికి వారు సిద్ధపడ్డారు. పశ్చిమాసియా ప్రాంతంలోని భీకర పరిస్థితుల పైన తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, అక్కడ శాశ్వత శాంతి కోసం ఉద్రిక్తతలను తగ్గించాలని కోరారు. ఉక్రెయిన్ దేశంలో కొనసాగుతున్న యుద్ధం వల్ల జరుగుతున్న అపారమైన ప్రాణ నష్టాలను ప్రస్తావిస్తూ దౌత్యం ద్వారా అక్కడ శాంతిని సాధించే ప్రయత్నాలకు మద్దతు పలకాలని నిర్ణయించారు.

భారత్, ఇటలీ దేశాల ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యపు అద్భుత వృద్ధిని గమనించిన ఇరువురు అగ్ర నేతలు అన్ని రంగాల్లో తమ పరస్పర సహకారాన్ని మరింత విస్తరించడం పట్ల తమ సంపూర్ణ నిబద్ధతను పునరుద్ఘాటించారు. తన పర్యటన ఆసాంతం ఇటలీ ప్రభుత్వం, అక్కడి స్థానిక ప్రజలు తనకు అందించిన అత్యంత ఆత్మీయమైన ఆతిథ్యానికి గానూ ఆ దేశ ప్రధానమంత్రికి మన దేశ ప్రధానమంత్రి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇరుపక్షాలకు అనుకూలమైన సమయంలో మన దేశాన్ని సందర్శించాల్సిందిగా ఇటలీ ప్రధానమంత్రిని మోదీ ఎంతో సాదరంగా ఆహ్వానించారు.

ఈ పర్యటన ఇరు దేశాల బంధాన్ని కేవలం వాణిజ్య, ఆర్థిక రంగానికే పరిమితం చేయకుండా, సంస్కృతి, సాంకేతికత, రక్షణ, మానవ వనరుల అభివృద్ధి వంటి బహుముఖ కోణాలలో విస్తరింపజేసింది. రాబోయే కాలంలో ఈ రెండు దేశాల సహకారం అంతర్జాతీయ శాంతికి, ఆసియా-ఐరోపా ఖండాల మధ్య ప్రగతిశీల బంధానికి ఒక దిక్సూచిగా నిలవనుంది.

★★★

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

విశాఖ స్టీల్ ప్లాంట్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. స్టీల్‌ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 8 మంది మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. చికిత్స పొందుతూ మరో ఇద్దరు మరణించారు. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. .ఈ ఘటనపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశాయి. తక్షణ సహాయక చర్యలు చేపట్టాయి. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, యంత్రాంగం ఘనటా స్థలాన్ని సందర్శించి, ఆసుపత్రిలో బాధితులను పరామర్శించి నష్ట నివారణ



## ప్రధాని మోదీ తీవ్ర విచారం

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర



విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' లో పోస్టు పెట్టారు. మృతుల కుటుంబాలకు మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. పీఎం నేషనల్ రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు, క్షతగాత్రులకు రూ. 50వేలు చొప్పున పరిహారం అందించనున్నట్లు తెలిపారు.

## సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడారు. పలువురు కార్మికులు చనిపోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించా

చర్యలను చేపట్టారు. స్టీల్ ప్లాంట్ పేలుడు ఘటనపై ఉన్నతస్థాయి త్రిసభ్య విచారణ కమిటీని ప్రభుత్వం నియమించింది ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం, బాధిత కుటుంబసభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. క్షతగాత్రులకు రూ.10 లక్ష ల చొప్పున పరిహారం అందిస్తారు. వారంతా పదవీ విరమణ వరకు స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్‌లో ఉండవచ్చని తెలిపింది.



లని, అన్ని శాఖలు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### ఘటనాస్థలిని పరిశీలించిన కుమారస్వామి

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదంపై కేంద్ర భారీపరిశ్రమలు, ఉక్కు శాఖమంత్రి హెచ్‌డీ కుమారస్వామి తీవ్రవిచారం వ్యక్తం చేశారు. ఘటనాస్థలిని మరో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ ప్రమాదానికి దారి తీసిన పరిస్థితులను అధికారులు పరిశీలిస్తున్నారని.. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. కార్మికుల భద్రత, శ్రేయస్సే తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు.

### మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలి.. కిషన్ రెడ్డి

విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు.



### వైజాగ్ స్టీల్ ప్లాంట్ దుర్ఘటన అత్యంత దురదృష్టకరం : మంత్రి శ్రీనివాసరాజు

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం అత్యంత దురదృష్టకరమైన సంఘటనగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి ప్రమాదకారణాలను ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిబ్బందిని పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు. వారికి కేంద్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

### బాధితుల పరామర్శించిన మాధవ్

స్టీల్‌ప్లాంట్ ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుంటున్న సిబ్బందిని, మరణించిన వారి కుటుంబాలను భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ పరామర్శించారు. వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. బాధితులకు కేంద్ర ప్రభుత్వం అందగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌ని సందర్శించి సీఎండీ ప్రభాకర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాధవ్ ఉక్కు కర్మాగారంలో ఇటీవల జరిగిన ప్రమాదం గురించి సీఎండీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్రంలో వున్న కూటమి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మాధవ్ హామీ ఇచ్చారు. ఉక్కు కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకురావాలని ఆకాంక్షించారు. లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న స్టీల్ ప్లాంట్‌కి అవసరమైన సహాయాన్ని కేంద్రం తరపున కూటమి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఇప్పటికే పదిహేను వేల కోట్ల రూపాయలు ఉద్దీపన ప్యాకేజీని అందించామని గుర్తుచేశారు. మాధవ్ వెంట పార్టీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, గాజువాక నియోజకవర్గం ఇంచార్జి కరణంరెడ్డి నరసింగరావు, నాయకులు సురేంద్ర మోహన్, వెన్నా శ్రీరామమూర్తి, నాగేశ్వరరావు, కృష్ణంరాజు రవి రాజు, పాలిమేర శ్రీనివాస్, బొత్స సురేష్, కృష్ణారెడ్డి, ఈశ్వరరావు, మనోహర్, రమణ ఉన్నారు.




INDIAN RAILWAYS
SOUTH COAST RAILWAY
SCoR
VISAKHAPATNAM
ఆంధ్రప్రదేశ్
అభివృద్ధి పథంలో
చారిత్రాత్మక మైలురాయి
దశాబ్దాలుగా ఎదురుచూసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్
నేడు విశాఖపట్నం కేంద్రంగా అధికారికంగా
కార్యక్రమాలను ప్రారంభించింది.
SCoR
విశాఖపట్నం
विजयपट्टणम
VISAKHAPATNAM
ఆంధ్రప్రదేశ్‌కు మరో చారిత్రాత్మక
కానుక అందించిన
ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి
హృదయపూర్వక కృతజ్ఞతలు.
ప్రధాన కార్యాలయం: విశాఖపట్నం
డివిజన్లు: విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్
దక్షిణ కోస్తా రైల్వే ప్రత్యేకతలు:
3,532 కి.మీ.లకు పైగా రైల్వే మార్గం
6,455 కి.మీ.లకు పైగా రన్నింగ్ ట్రాక్ నెట్‌వర్క్
ఆంధ్రప్రదేశ్‌లో 3,453 కి.మీ. రూట్ కవరేజ్
దేశంలోనే అత్యంత కీలకమైన తీర ప్రాంత రైల్వే వ్యవస్థలలో ఒకటి
పోర్టులు, పరిశ్రమలు, వ్యవసాయ ఉత్పత్తులకు వేగవంతమైన రవాణా
ఈ కొత్త జోన్ ద్వారా...
రైల్వే సేవలు మరింత మెరుగుపడనున్నాయి
వేలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడనున్నాయి
పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతం లభించనుంది
విశాఖపట్నం దేశంలో ప్రముఖ లాజిస్టిక్స్ & ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా ఎదగనుంది
SOUTH COAST RAILWAY
VISAKHAPATNAM
VIJAYAWADA
GUNTUR
వికసిత ఆంధ్రప్రదేశ్ – వికసిత భారత్
లక్ష్య సాధనలో మరో మహత్తర అడుగు!

Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com